# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 20-04-2024 | సంపుటి: 17 | సంచిక: 40 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## భారత నౌకాదళ చీఫ్‌గా దినేష్ కుమార్ త్రిపాఠి



న్యూఢిల్లీ,ఏప్రిల్19: భారత నౌకాదళానికి కొత్త చీఫ్‌గా వైస్ అడ్మిరల్ దినేష్ కుమార్ త్రిపాఠి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 30న దినేష్ త్రిపాఠి కొత్త బాధ్యతలు స్వీకరించనున్నారు.అదే రోజు ప్రస్తుత నేవీ చీఫ్ ఆర్ హరి కుమార్ పదవీ విరమణ చేయనున్నారు.

మిగతా 2లో..

## కపటనీతికి మారుపేరు కాంగ్రెస్

### అన్నివర్గాలను మోసంచేసిన ఘనత
### ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్,ఏప్రిల్19: కపట నీతికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు.. ముఖ్యంగా యువతకు అరచేతిలో వైకుంఠం చూపించి తెలంగాణలో అధికారంలోకి వచ్చిందన్నారు. తమ 120 రోజుల పాలనలోనే కాంగ్రెస్

మిగతా 2లో..

## దేశానికి కాంగ్రెస్ చేసింది శూన్యం
## - మోడీతోనే అభివృద్ధి సాధ్యం

- బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలన అవినీతిమయం
- డైనమిక్ వినోద్ రావు ను గెలిపిస్తే ఖమ్మం మళ్ళీ వస్తా
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్
- ప్రత్యేక ఆకర్షణగా రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్
- బిజెపి అభ్యర్థి తాండ్ర వినోదరావు నామినేషన్ సందర్భంగా భారీ ర్యాలీ



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి. దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ ఈ దేశానికి చేసింది శూన్యమని, నరేంద్ర మోడీ తోనే అభివృద్ధి సాధ్యమని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. పేదరికం నిర్మూలిస్తామని నెహ్రూ, ఇందిర, రాజీవ్ చెబుతూ వచ్చినా ఏమీ చేయలేకపోయారని, మోడీ గత పదేళ్ళలో 25 కోట్ల మందిని దారిద్ర్య రేఖకు ఎగువకు తెచ్చారని ఆయన అన్నారు. ఖమ్మం పార్లమెంటు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నామినేషన్ వేసిన సందర్భంగా ఖమ్మం పట్టణంలో శుక్రవారం జరిగిన భారీ రోడ్ షో లో పాల్గొని రాజ్ నాథ్ సింగ్ ప్రసంగించారు.

మిగతా 12లో..



## టచ్‌చేస్తే.. కాలి మసైపోతావ్

### నేను హైటెన్షన్ వైర్ వాడిని

- ఇక్కడున్నది రేవంత్ అని తెలుసుకో
- పాలమూరు నుంచి కేసీఆర్ గెలిచినా చేసిందేమీ లేదు
- ప్రాజెక్టులు కట్టకుండా ఎండబెట్టిన ఘనుడు కేసీఆర్
- కాంగ్రెస్‌ను ఓడించేందుకు బిఆర్ఎస్‌తో కలసి బిజెపి కుట్రలు
- ప్రజలను బానిసలు చేసిన గజ్వేల్ దొరలు, గద్వాల గడీల దొరసాని
- వంశీచంద్ నామినేషన్ ర్యాలీలో రేవంత్ విమర్శలు
- ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఖాయం
- జూన్9న రాహుల్ ప్రధాని కావడం తథ్యం
- కేసీఆర్, మోడీ తెలంగాణను దోచుకున్నారు
- మానుకోటలో కాంగ్రెస్ జెండా ఎగరాలి
- రైతులకు రుణమాఫీ, 500 బోనస్ ఇచ్చి తీరుతాం
- తెలంగాణలో పదేళ్ళు కాంగ్రెస్‌దే ప్రభుత్వం
- కేసీఆర్ ఆటలు ఇక సాగనీయం అన్న రేవంత్

మహబూబ్‌నగర్/మహబూబాబాద్,ఏప్రిల్19: కేసీఆర్‌కు కాలం చెల్లిందని.. కారు షెడ్డుకు పోయిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ వార్నింగ్ ఇచ్చారు. మా ఎమ్మెల్యేలను కంచె వేసి కాపాడుకుంటాం. ఇక్కడున్నది రేవంత్ రెడ్డి. ఈ సాయంత్రానికి నీ దొడ్లో ఎంతమంది ఎమ్మెల్యేలు ఉంటారో లెక్క పెట్టుకో అని కేసీఆర్‌కి రేవంత్ సవాల్ విసిరారు. మహబూబ్‌నగర్‌లో ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. మా ఎమ్మెల్యేలను ముట్టుకో.. మాడి మసైపోతావు అంటూ హెచ్చరించారు. పార్లమెంటులో నోరు లేకపోయినా పాలమూరులో ఇల్లు లేకపోయినా 2009 లోక్‌సభ ఎన్నికల్లో కేసీఆర్‌ను పాలమూరు ప్రజలు గెలిపించారని చెప్పారు. కృష్ణానది పక్కనే ప్రవహిస్తున్న పాలమూరులో ఎందుకు ప్రాజెక్టులు కట్టలేదని ప్రశ్నించారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో సహకరించలేదన్నారు. పరిశ్రమలను జిల్లాకు తీసుకురాలేదని కానీ మళ్లీ కేసీఆర్ ఓట్లు అడుగుతున్నారని మండిపడ్డారు. ఎంపీ శ్రీనివాస్ రెడ్డి పార్లమెంట్‌లో పాలమూరు గురించి ఏనాడు మాట్లాడలేదన్నారు. ప్రజలు కారును బొంద తీసి పాతి పెట్టారని ఎద్దేవా చేశారు. కారును తూకం పెట్టి అమ్ముడేనని సెటైర్లు గుప్పించారు. రేవంత్ రెడ్డి హై టెన్షన్ వైర్ అని చెప్పారు.

మిగతా 2లో..

## బిఆర్ఎస్‌కు మరో షాక్

### సిఎం రేవంత్‌తో ప్రకాశ్‌గౌడ్ భేటీ

- నేడు కాంగ్రెస్‌లో చేరుతారని ప్రచారం
- అదేబాటలో వైరా మాజీ ఎమ్మెల్యే
- బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన రాములు నాయక్
- కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీ రవీంద్ర నాయక్



హైదరాబాద్,ఏప్రిల్19: లోక్ సభ ఎన్నికల ముందు గ్రేటర్‌లో బీఆర్ఎస్‌కు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఒక్కొక్కరుగా ఆ పార్టీని వీడి కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్నారు. తాజాగా రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మరోసారి సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. శనివారం రేవంత్ సమక్షంలో

మిగతా 12లో..

## అప్రూవర్‌గా మారిన శరత్ చంద్ర రెడ్డి

### లిక్కర్ కేసులో మరో కీలక పరిణామం



న్యూఢిల్లీ,ఏప్రిల్19: ఢిల్లీ లిక్కర్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. సీబీఐ నమోదు చేసిన కేసులో శరత్ చంద్ర రెడ్డి అప్రూవర్ గా మారారు. ఈ కేసులో పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న శరత్ చంద్రారెడ్డి అప్రూవర్ గా మారినట్లు సీబీఐ వర్గాలు తాజాగా వెల్లడించాయి. ఆ మేరకు ఈ రోజు ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ముందు 164 సెక్షన్ కింద శరత్ చంద్రారెడ్డి వాంగ్మూలం నమోదు చేసినట్లు సీబీఐ వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ లిక్కర్

మిగతా 12లో..

## రెండోరోజూ నామినేషన్ల పర్వం

- తెలంగాణలో భారీగా నామినేషన్లు
- నిజామాబాద్‌లో బాజిరెడ్డి, పెద్దపల్లిలో వంశీ దాఖలు
- నామినేషన్ వేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- సికింద్రాబాద్‌లో కిషన్ రెడ్డి, హైదరాబాద్‌లో ఓవైసీ
- అనుచరులతో కలసి నామినేషన్లు దాఖలు
- ఆయా ప్రాంతాల్లో అభ్యర్థుల దాఖలు




హైదరాబాద్,ఏప్రిల్19: తెలంగాణలో నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గానికి భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతుకు రెండు సెట్ల నామినేషన్లు అందించారు. బాజిరెడ్డి వెంట మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేష్ రెడ్డి, ఎమ్మెల్యే,

మిగతా 12లో..

## ముగిసిన తొలి విడత పోలింగ్



### చిన్నచిన్న ఘర్షణలు మినహా ప్రశాంతంగా పోలింగ్

- 102 లోక్‌సభ స్థానాలలో పోలింగ్
- 21 రాష్ట్రాల్లో 59.71 శాతం పోలింగ్ నమోదు
- ఓటేసిన హీరోలు, రాజకీయనేతలు, ప్రముఖులు
- భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- తమిళనాడులో స్టాలిన్ సహా ప్రముఖుల ఓటు
- రాజస్థాన్‌లో ఓటేసిన సీఎం భజన్‌లాల్ శర్మ
- మధ్యప్రదేశ్‌లో ఓట్ వేసిన కమల్‌నాథ్
- మణిపూర్ పోలింగ్‌లో ఊహించని సంఘటన
- పోలింగ్ బూత్ వద్ద దుండగులు తుపాకులతో కాల్పులు
- ప్రాణ భయంతో పరుగులు తీసిన ఓటర్లు
- నాగాలాండ్‌లో ఆరు జిల్లాల్లో జీరో పోలింగ్



న్యూఢిల్లీ,ఏప్రిల్19: దేశవ్యాప్తంగా తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అక్కడక్కడ చిన్న చిన్న ఘర్షణలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 102 లోక్ సభ స్థానాలకు గాను నిర్వహించిన తొలి దశ పోలింగ్ సాయంత్ర 6 గంటలకు ముగిసింది. 21 రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ ఎన్నికలు నిర్వహించారు. అయితే ఈ ఎన్నికల్లో మొత్తం 21 రాష్ట్రాల్లో 59.71 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. పశ్చిమబెంగాల్ లో అత్యధికంగా 77.57 శాతం పోలింగ్ నమోదైనట్లు రిటర్నింగ్ అధికారులు ప్రకటించారు. బీహార్ లో అత్యల్పంగా 46.32 శాతం పోలింగ్ నమోదైంది. అయితే ఈ తొలి విడతలో గతంలో కంటే ఎక్కువగానే పోలింగ్ శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల్లో 8 మంది మంత్రులు, 2 మాజీ ముఖ్యమంత్రులు, ఒక మాజీ గవర్నర్ పోటీలో ఉన్నారు. మొత్తం 1625 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా.. 16.63 కోట్ల మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 1625 మందిలో 1491 మంది పురుషులుండగా..134 మంది మహిళలున్నారు. ఇక ఓటర్లలో 8.4 కోట్ల మంది పురుషులు, 8.23 కోట్లమంది మహిళలు ఉండగా.. 11,371 మంది ట్రాన్స్ జెండర్లున్నట్లు ఈసీ వివరించింది.

మిగతా 2లో..

## ఇరాన్‌పై ప్రతీకార దాడులు

### క్షిపణి దాడులుచేసిన ఇజ్రాయిల్

టెహ్రాన్,ఏప్రిల్19: ఇజ్రాయెల్ అన్నంత పనీ చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల ఇరాన్ చేసిన దాడులకు ప్రతీకారంగా ఆ దేశం క్షిపణలను ప్రయోగించినట్లు అమెరికాకు చెందిన ఓ సైనికాధికారి

మిగతా 12లో..



## సెర్ప్ ఉద్యోగులకు హైకోర్టులో ఊరట

### అందిరినీ విధుల్లోకి తీసుకోవాలని కోర్టు ఆదేశం

హైదరాబాద్,ఏప్రిల్19: ఎన్నికల కోడ్ ఉల్లంఘించారనే అభియోగాలతో సిద్దిపేటకు చెందిన 106 మంది ఐకేపీ, డీఆర్డీఏ ఉద్యోగులు సస్పెన్షన్ కు గురి కాగా వారికి తెలంగాణ హైకోర్టులో వారికి ఊరట లభించింది. ఈసీ విధించిన సస్పెన్షన్ ను ఉద్యోగులు హైకోర్టులో సవాల్ చేయగా.. అందరినీ తిరిగి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఉన్నత న్యాయస్థానం శుక్రవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, ఎన్నికల కోడ్ నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి సమావేశంలో ఉపాధి హామీ, సెర్ప్ ఉద్యోగులు

మిగతా 2లో..

## రుణమాఫీకి కట్టుబడి ఉన్నాం

### త్వరలోనే రుణమాఫీ చేస్తాం

- రుణమాఫీ వంద రోజుల్లో చేస్తాం అనలేదు
- సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే కేసులే..
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



హైదరాబాద్,ఏప్రిల్19: రుణమాఫీ వంద రోజుల్లో చేస్తాం అనలేదని.. కానీ రుణమాఫీకి కట్టుబడి ఉన్నాం.. త్వరలోనే రుణమాఫీ చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆర్థిక వెసులుబాటు చూసుకుంటున్నామని తెలిపారు. మేడిగడ్డ కూలింది అంటే.. అది ప్రజల లక్ష కోట్ల సొమ్ము ఉందన్నారు. ప్రజలకు తెలియకూడదా..? దాచి పెట్టడం సరికాదన్నారు. ఫోన్ ట్యాపింగ్ అత్యంత ప్రమాదకరమని, ఆర్థిక ప్రయోజనాల కోసం పౌరుల జీవితల్లోకి చొరబడ్డారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ లో చాలా మంది బ్లాక్ మెయిల్ చేశారని.. ఫోన్ లు విని బ్లాక్ మెయిల్ చేస్తున్నారు అనేది

మిగతా 12లో..

## నేత కార్మికులకు ఊరట

### రూ.50 కోట్ల బకాయిలు విడుదలకు ప్రభుత్వం ఆదేశం

### అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్19: నేత కార్మికులకు చెల్లించాల్సిన బకాయిల్లో రూ.50 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. పెండింగ్ లో ఉన్న

మిగతా 12లో..



# సంపాదకీయం

## రైతాంగ సమస్యలపై స్పష్టత లేని పార్టీలు !

తొలిదశ ఎన్నికలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. అయితే సమస్యలపై చర్చించాల్సిన నేతలు పరస్పర విమర్శలతో ప్రజలను మభ్య పెటటే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ప్రధానంగా దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యల విషయంలో అధికార బిజెపి, కాంగ్రెస్ తదితర పార్టీలు కప్పదాటు వ్యవహారంతో ఉన్నాయి. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిజెపి కూడా మసిపూసి మారేడుకాయ చేస్తోంది. పదేళ్ల బిజెపి పాలనలో ఉన్న సమస్యలను చర్చించకుండా సెంటిమెంట్ రాజకీయాలకు పాల్పడుతోంది. విపక్ష కాంగ్రెస్, ఇతర ప్రాంతీయ పార్టీలు కూడా దేశం కోసం స్పష్టమైన విధానాలో ముందుకు రావడం లేదు. ఎంతసేపు మోడీని విమర్శించడం తప్ప మరో ఎజెండా లేకుండా పోయింది. 75 ఏళ్ల స్వాతంత్ర్యం తరవాత కూడా మనం ఎక్కడ, ఎందుకు వెనకబడ్డామో చర్చించడం లేదు. కేవలం అధికారం కోసం తాయిలాలు ప్రకటించడం, ప్రజలను మభ్య పెట్టడం, డబ్బుల పందేరం చేయడం, నగదు బదలీ పథకాలను చేపట్టడం ద్వారా దేశ, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోంది. దీని గురించి ఏ రాజకీయ నాయకుడికి కూడా చీమకుట్టి నట్లుగా లేదు. విద్య,వైద్యం అందని ద్రాక్షగా మారింది. ధరలు మోత మోగిస్తున్నాయి. ఇలాంటి సందర్భంలో సార్వత్రిక ఎన్నికల్లో చర్చ చేయడం లేదు. భారతీయ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయమే అత్యంత కీలకం. వ్యవసాయంలో ఎగుమతి,దిగుమతుల విధాన సరిగా లేదన్న వాదన ఉంది. ఇబ్బడిముబ్బడిగా దిగుమతు లుకూడా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయి. దేశంలో పండుతున్న పంటలకు డిమాండ్ ఉన్నా సమగ్ర ఎగుమతుల విధానం లేకపోవడం..పంటలను సకాలంలో కొనుగోలు చేసేలా పటిష్ట విధానం నేటికీ లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కోతలు మొదలయ్యిన దగ్గర నుంచి అన్నదాతల కష్టాలు మొదలవుతున్నాయి. పంటలు రాగానే అమ్మడం కోసం రైతులు పడుతున్న యాతన అంతాఇంతా కాదు. మన దేశం నుంచి ఎగుమతి చేసే విధానం రావాలని, దేశాన్ని పంట కాలనీలుగా విభజించాలని, పంటల మార్పిడి విధానం పాటించాలని, జాతీయ అంశంగా వ్యవసాయాన్ని ముందుకు తసీఉకుని వెళ్లాలని నిపుణులు, మేధావులు సూచిస్తున్నారు. వ్యవసాయం, నీటి వినియోగంపై బాగా మాట్లాడుతున్న నేతలకు దీనిపై స్పష్టమైన విధానం లేకపోవడం వల్ల 75 ఏళ్ల స్వాతంత్ర్యంలో కూడా ఇంకా సాగునీటికి, విద్యుత్‌కు, పంటల ఉత్పత్తి, ఎగుమతులకు సంబంధించి సమస్యలు ఎదర్కోవాల్సి వస్తోంది. దేశంలో 70 వేల టీఎంసీల నీరు అందుబాటులో ఉంది. అయినా ముప్పావు నీళ్లు ఏటా సముద్రంలో కలిసి పోతున్నాయి. 40 కోట్ల ఎకరాలు సాగవుతున్నాయని అనుకున్నా.. ఇంకా 30 వేల టీఎంసీల నీరు మిగులు ఉంటుంది. ఈ విషయాలు ఎవరు చెప్పినా ప్రధాని మోదీ పట్టించు కోవడం లేదని అర్థం అవుతోంది. మీడియా వార్తలకు ప్రాధాన్యం లేకుండా పోయింది. సలహాలను తీసుకునే స్థితిలో మోడీ లేరు. బీజేపీ ఏకపక్ష..నిరంకుశ రాజకీయాల కారణంగా వ్యవసయా రంగం పురోగమించడం లేదన్నది ముమ్మాటికి నిజం. జాతీయ వ్యవసాయ విధానం అమలయితేనే .. రైతులు కష్టాల నుంచి గట్టెక్కుతారు. బీజేపీ ఇప్పటికే 'ఒకే దేశం.. ఒకే విధానం' పేరిట అడుగులు వేస్తోంది. అయితే ఒకే దేశంలో వ్యయసాయం మాత్రం ఒక్కలా లేదు. అనేక కష్టనష్టాలు ఉన్నాయి. ఇవేవీ చర్చించడం లేదు. బిజెపి విధానాలను వ్యతిరేకించే పార్టీలతో పాటు సమస్యలను ఎదుర్కొంటున్న రైతులను కూడా సమీకరించడం ద్వారా సమస్యలను ఎజెండగా చేయడంలో అందరూ విఫల అయ్యారు. రైతులను చైతన్యం చేయాలి. ఎగుమతిదిగుమతులపై స్పష్టమైన విధానం ప్రకటించాలి. సమాజంలో అట్టడుగున ఉన్న దళితులు, ఆదివాసీలు, బడుగు బలహీనవర్గాలవారు ఇతర కులాలతో పాటు సమానంగా అభివృద్ధి కావడం లక్ష్యంగా ముందుకు సాగాలి. ఇదంతా కూడా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తేనే సాధ్యం అవుతుంది. అది కేవలం వ్యవసాయాభివృద్ధి ద్వారా మాత్రమే సాకారం కాగలదు. అంటరాని తనం, కుల వివక్ష అంతం కావాలంటే గ్రామాలు ఆర్థికంగా బలపడాలి. ప్రతి ఒక్కరికి చేతినిండా పనిదొరకాలి.రాయితీలు కల్పించడం మాత్రమే పరిష్కారం కాదు. శ్రామికులకు, ఆరుగాలం కష్టపడ్డ అన్నదాతలకు శ్రమకు తగిన ప్రతిఫలం దక్కడం లేదు. వారి కష్టఫలితం వారికి దక్కితేనే జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. అదే విధంగా కార్మికు లకు కనీస వేతనం 18వేలు చెల్లించడం తోపాటు, కార్మిక చట్టాలను పటిష్టపర్చడం అవసరం.అప్పుడో ఇప్పుడో నష్ట పరిహారం లేదా సబ్సిడీ ఇవ్వడం కాకుండా పంట పండించడానికి చేసిన ఖర్చుకు 50 శాతం అదనంగా ధర రైతుకు చెల్లించేలా చట్టం చేయాలి. కౌలురైతులు, ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యలపట్ల ప్రత్యామ్నాయ కార్యక్రమం స్పష్టమైన డిమాండ్లు రూపొందించాలి. బిజెపి లాంటి రాజకీయ పార్టీ స్పష్టమైన విధానం ప్రకటించడంలో విఫలం అయ్యింది. ఇందుకు రైతుల ఆందోళనలే కారణంగా చెప్పుకోవాలి. సమస్యలపై స్పష్టమైన విధానం ప్రకటించకపోవడానికి మోడీ ఒంటెద్దు పోకడలే కారణం. విమర్శలను సహించడం లేదు. సలహాలు స్వీకరించడం లేదు. దీంతో దేశంలో ప్రధాన రంగాలు కుదేలవుతున్నాయి. ఈ అంశాలను చర్చించి ముందుకు వెళ్లే సాహసం మోడీ చేస్తారన్న గ్యారెంటీ కూడా కనిపించడం లేదు. విపక్షాలు కూడా దేశం కోసం స్పష్టమైన విధానాలతో ముందుకు రావడం లేదు. ప్రజలను కదిలించగలిగే కార్యక్రమాలను వారు చేపట్టలేకపోతున్నారు. ఈ క్రమంలో ఈ ఎన్నికల్లో మరోమారు ప్రజలు ఓడిపోక తప్పదు.

# టచ్ చేస్తే.. కాలి మసైపోతావ్

## నేను హైటెన్షన్ వైర్ వాడిని

**మొదటిపేజీ తరువాయి..**

ఎమ్మెల్యేలను కంచె వేసి కాపాడుకుంటానని స్పష్టం చేశారు. ఇది ఆడబిడ్డల ప్రభుత్వమని.. స్వయం సహాయక బృందాలతో మహిళా సంఘాలను ఆదుకున్నామని తెలిపారు.కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోయినా తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టంచేశారు. కేంద్రం నుంచి రూ.30 వేల కోట్లు రాబట్టి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. గజ్వేల్ దొరలు - గద్వాల గడీల దొరసాని ప్రజలను బానిసల్లాగా మార్చుకున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో పాలమూరుకి మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. పాలమూరుకి ఇప్పుడు సువర్ణ అవకాశమొచ్చిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సాధించే బాధ్యత తమదని తెలిపారు. మీ బిడ్డగా అడుగుతున్న...ఒక్కసారి పాలమూరులోని రెండు పార్లమెంటు స్థానాలను గెలిపించాలని కోరారు. బీజేపీ నేత డీకే అరుణ మోదీ పార్టీలో ఉందన్నారు. పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు తేలేకపోయిందని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం



మీద శాపనార్థాలు పెడుతున్నారని మండిపడ్డారు. 100 రోజులు కాకమునుపే ప్రభుత్వాన్ని కులదోయాలని బీఆర్ఎస్, బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. పదేళ్లు రాష్ట్రంలో కేసీఆర్, కేంద్రంలో మోదీ పాలమూరుకు చేసిందేమీ లేదన్నారు. నాడు పలుగు, పారాబట్టి పాలమూరు నుంచి వలసలు పోయేవారని చెప్పారు. నేడు అదే పాలమూరు బిడ్డ నాయకుడై దేశం నలుమూలలు తిరిగి పాలమూరు ప్రతిష్ఠ పెంచారని అన్నారు. వంశీ చంద్ రెడ్డి ని, మల్లు రవిని లక్ష మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో 14 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్‌ని గెలిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. పాలమూరు కోసం అనేక ప్రాజెక్టులు చేపట్టాం. పదేళ్లుగా ఈ జిల్లాను ఎడారిగా మార్చారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తెచ్చారా? పార్లమెంటులో నిద్రపోవడానికా భారాసకు ఓటు వేయాలని రేవంత్ ప్రశ్నించారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తెచ్చారా అని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కేవలం మూడునెలలు మాత్రమే అయ్యిందని, పిట్టల దొరకు తాతయ్యగా కేసీఆర్ తయారయ్యారని విమర్శించారు. పాలమూరుకు కేసీఆర్ చేసిందేమీ లేదన్నారు. పనిలోపనిగా బీజేపీ అభ్యర్థి డీకే అరుణపైనా విరుచుకుపడ్డారు. పదేళ్లలో కేంద్రంలో ఉన్న బీజేపీ తెలంగాణకు ఏం చేసిందని ప్రశ్నించారు. ఢిల్లీలో మోదీ, గల్లీలో కేసీఆర్ పాలనను చూశామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయని, తమను ఓడించేందుకు ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. లక్ష మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఎంపీ ఎన్నికల్లో పాలమూరులో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ పాలమూరు నుంచి గెలిచి చేసిందేమి లేదని విమర్శించారు. పాలమూరును కేసీఆర్ నిర్లక్ష్యం చేశాడని... పాలమూరు లిఫ్ట్ ను కూడా పూర్తి చేయలేదన్నారు. గతంలో పాలమూరుకు మంత్రి పదవులు కూడా దక్కలేదని.. డీకే అరుణ కూడా ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదని విమర్శించారు. పాలమూరు అభివృద్ధి కావలంటే 2 ఎంపీ సీట్లలో కాంగ్రెస్ గెలిపించాలని కోరారు సీఎం రేవంత్. వంశీచంద్ రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించాలన్నారు. ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని, రాహుల్‌గాంధీ ప్రధానిగా జూన్ 9న ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించడం చాలా అవసరమన్నారు.

అలాగే ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఆగస్ట్ 15లోగా 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. అలాగే 500 రూపాయల బోనస్‌తో ధాన్యం కొనుగోలు చేస్తామని అన్నారు. శుక్రవారం సాయంత్రం మహబూబాబాద్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఇచ్చన ఆరు గ్యారెంటీల్లో ఐదు అమలు చేశామని అన్నారు. మీరు ఓటేస్తే కాంగ్రెస్ ఎంపిగా బలరామ్ నాయక్ గెలిచి రాహుల్ ప్రధానిగా అయ్యేందుకు తోడ్పడుతాడని అన్నారు. విభజన చట్టం ప్రకారం.. రాష్ట్రానికి ప్రకటించిన హామీలను భాజపా సర్కారు నెరవేర్చలేదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. కాజీపేటకు రావాల్సిన కోచ్ ఫ్యాక్టరీని మోదీ.. లాతూర్‌కు తరలించుకుపోయారని ధ్వజమెత్తారు. ఇలాంటి వాళ్లను లాత్ తన్నాలని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో కేడీని బండకేసి కొట్టారని, ఈ ఎన్నికల్లో మోడీని కొట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉంటుందని, తమను ఎవ్వరూ ఏమీ చేయలేరని అన్నారు. మానుకోటలో అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కోరారు. మానుకోట కాంగ్రెస్ పార్టీకి ఎప్పటికీ కంచుకోట. ఎంపీ ఎన్నికల్లోనూ సీపీఐ, సీపీఎం, జనసమితి పార్టీల మద్దతు తీసుకున్నాం. అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌ను బండకేసి కొట్టారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన మోదీని కూడా గద్దె దించాలి. రాష్ట్రంలో కేసీఆర్ దోపిడీకి ఢిల్లీలో మోదీ సహకరించారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల దోపిడీ జరిగినా మోదీ చూస్తూ కూర్చున్నారు. అధికారంలోకి వచ్చిన పదేళ్ల తర్వాత మోదీ ప్రభుత్వం రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీ ప్రకటించింది. తెలంగాణ ఏర్పాటును ప్రధాని మోదీ ఎన్నోసార్లు అవమానించారు. రాష్ట్ర ఏర్పాటు చెల్లదని పార్లమెంట్ సాక్షిగా అన్నారు. రాష్ట్ర ఏర్పాటునే ప్రశ్నించిన భాజపాకి ఎందుకు ఓటు వేయాలన్నారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఖర్చు చేసిన మోదీ సర్కార్.. మేడారం జాతరకు రూ.3 కోట్లు మాత్రమే ఇచ్చింది. భారాస- భాజపా కుమ్మక్కయ్యాయి. కవిత బెయిల్ కోసం మోదీతో కేసీఆర్ చేతులు కలిపారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఆయన కాళ్లదగ్గర కేసీఆర్ తాకట్టు పెట్టారు. 42 ఎంపీ సీట్లు ఉన్న తెలుగు రాష్ట్రాలకు ఒకే ఒక్క కేంద్ర మంత్రి పదవి ఇచ్చారు. తెలంగాణ ఇస్తే.. ఏపీలో పార్టీకి నష్టమని తెలిసి కూడా సోనియాగాంధీ రాష్ట్రం ఇచ్చారు. కొన్ని నెలలపాటు మణిపుర్ మండిపోతుంటే మోదీ అటువైపు కూడా వెళ్లలేదు. రాహుల్ మాత్రం మణిపుర్ వెళ్లి అందరితో మాట్లాడారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న మోదీ.. ఖర్చులు మాత్రమే రెట్టింపు చేశారని సీఎం విమర్శించారు. వచ్చే పదేళ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని, ఇచ్చిన హామీలు నెరవేర్చి ప్రజాపాలన అందిస్తామని రేవంత్ పునరుద్ఘాటించారు. ఈ సభలో కేసీఆర్, మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దిగిపో దిగిపో అంటున్నావ్... ఉత్తగ వచ్చామా బిడ్డా అని కేసీఆర్‌కు రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. ఆగష్టు 15వ తేదీలోగా రైతులకు రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రైతులకు రూ. 500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో మహబూబాబాద్ ప్రాంతం విధ్వంసమైందని దుయ్యబట్టారు. తండ్రి రెడ్యానాయక్‌ను ఇంటికి పంపినట్టే బిడ్డ మాలోతు కవితను కూడా ఇంటికి పంపాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ ప్రాంత ప్రజలను ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకి లేదని చెప్పారు. తల్లిని చంపి బిడ్డను ఇచ్చారని మోదీ తెలంగాణను అవమాన పరిచారని ధ్వజమెత్తారు. అప్పుడు పార్లమెంట్‌లోతానే ప్రత్యక్ష సాక్షినని గుర్తుచేశారు. మేడారం మహాజాతరకు జాతీయ గుర్తింపు ఇవ్వబోమని చెప్పిన బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి ఓట్లు అడగడానికి సిగ్గు లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ ఢిల్లీలో రైతులను మోదీ ప్రభుత్వం కాల్చి చంపిందని ఆరోపించారు. 100రోజుల్లో ఐదు గ్యారంటీలు అమలు చేశామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మంత్రులు సీతక్క, పొంగులేటి, తుమ్మల మాట్లాడుతూ కాంగ్రెస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్రాన్ని దోచుకుని కుటుంబ పాలనకు శ్రీకారం చుట్టిన బిఆర్ఎస్‌ను పార్లమెంట్ ఎన్నికల్లోనూ బొందపెట్టాలన్నారు. వరంగల్ కారం రుచి కెసిఆర్‌కు చూపాలని పొంగులేటి అన్నారు.

## కపటనీతికి మారుపేరు కాంగ్రెస్

**మొదటిపేజీ తరువాయి..**

ప్రభుత్వం నిరుద్యోగులతో సహా అందరికీ ద్రోహం చేయడం ప్రారంభించిందని ఎక్స్ వేదికగా విమర్శించారు. ప్రియాంక గాంధీ వంటి కాంగ్రెస్ అగ్రనాయకులు అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు రూ.4 వేల నిరుద్యోగ భృతి అందిస్తామని హామీ ఇచ్చారని, కానీ.. అధికారంలోకి వచ్చాక అసలు అటువంటి హామీ ఏమివ్వలేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట మార్చారని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు. 'ఫిబ్రవరి 1 నుంచి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అన్ని వార్తాపత్రికల మొదటి పేజీల్లో తమ జాబ్ క్యాలెండర్ గురించి ప్రకటనలు ఇచ్చింది. వాస్తవానికి బీఆర్ఎస్ హయాంలో భర్తీ చేసిన 30 వేల ఉద్యోగాలకు కేవలం నియామక పత్రాలను ఇచ్చి ఆ ఉద్యోగాలను కాంగ్రెస్ పార్టీ నిస్సిగ్గుగా తమ ఖాతాలో వేసుకుంటోంది. అన్ని పోటీ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తామన్న హామీపై యూ టర్న్ తీసుకుంటూ.. టెట్ పరీక్ష ఫీజును రూ.400 నుంచి రూ.2వేలకు పెంచింది. బల్మూరి వెంకట్ వంటి ఆ పార్టీ నాయకులను ఎన్నో కోర్టు కేసులు వేసి.. అనేక పోటీ పరీక్షలు రద్దవ్వడానికి కారణమయ్యారు. నిరుద్యోగుల ఉసురు పోసుకుని, ప్రతిఫలంగా వెంకట్ ఎమ్మెల్సీ పదవిని అందుకున్నాడు. కానీ.. ప్రభుత్వ ఉద్యోగ ఆశావహులను మాత్రం దిక్కుతోచని స్థితిలో వదిలేసింది కాంగ్రెస్. ఆ పార్టీ అసలు రంగు ఇప్పుడిప్పుడే బయటపడుతోంది. తమని నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీకి నిరుద్యోగ యువత గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చింది' అంటూ ట్వీట్ చేశారు.

## భారత నౌకాదళ చీఫ్‌గా దినేష్ కుమార్ త్రిపాఠి

**మొదటిపేజీ తరువాయి..**

వైస్ అడ్మిరల్ త్రిపాఠి ప్రస్తుతం నావికాదళానికి డిప్యూటీ చీఫ్‌గా ఉన్నారు. తన 40 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో, త్రిపాఠి చాలా ముఖ్యమైన బాధ్యతలను నిర్వహించారు. దినేష్ త్రిపాఠి ప్రస్తుతం భారత నావికాదళానికి డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా పనిచేస్తున్నారు. 1964 మే 15న జన్మించి 1985 జూలై 1న నౌకాదళంలో చేరారు. అతను ఖడగ్వాస్లాలోని రేవా సైనిక్ స్కూల్, నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూర్వ విద్యార్థి. దినేష్ త్రిపాఠి కమ్యూనికేషన్స్ ,ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్



నిపుణుడు. అధునాతన నావికా నౌకల్లో సిగ్నల్ కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ ఆఫీసర్‌గా పనిచేశారు. ఢిల్లీలో ఆపరేషన్స్ ఆఫీసర్, వెస్ట్రన్ ఫ్లీట్, డైరెక్టర్ ఆఫ్ నేవల్ ఆపరేషన్స్, డైరెక్టర్ ఆఫ్ నెట్‌వర్క్ సెంట్రిక్ ఆపరేషన్స్, డైరెక్టర్ ఆఫ్ నేవల్ ప్రాజెక్ట్స్. అతను ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఈస్టర్న్ ఫ్లీట్‌గా ఇండియన్ నేవల్ అకాడమీకి కమాండెంట్‌గా పనిచేశాడు. భారతదేశ సముద్ర రంగంలో పైరసీ పెనుముప్పుగా ఉన్న సమయంలో, చైనా కూడా తన కార్యకలాపాలను పెంచుకుంటున్న తరుణంలో దినేష్ త్రిపాఠి ఈ కొత్త బాధ్యతను స్వీకరించారు. మరోవైపు ఈ సవాల్‌లో నేవీకి నాయకత్వం వహించాల్సిన బాధ్యత భారత్‌కు చైనాతో పాక్ ఆర్మీ టైఅప్ కావడం ఆందోళన కలిగిస్తోంది.ఐఎన్ఎస్ వినీష్, ఐఎన్ఎస్ కర్చ్, ఐఎన్ఎస్ త్రిశూల్ వంటి యుద్ధనౌకల కమాండర్‌గా పనిచేసిన వైస్ అడ్మిరల్ దినేష్ ఆర్మీలో విశిష్ట సేవలందించినందుకుగానూ విశిష్ట సేవా పతకం, నేవీ మెడల్ అందుకున్నారు.

## సెర్ప్ ఉద్యోగులకు హైకోర్టులో ఊరట

**మొదటిపేజీ తరువాయి..**

పాల్గొన్నారనే అభియోగాలతో ఈసీ ఆదేశాల నేపథ్యంలో కలెక్టర్ ఒకే రోజు 106 మందిపై సస్పెన్షన్ వేటు వేయగా.. ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో ఈసీ నిర్ణయంపై స్టే విధించిన హైకోర్టు.. తదుపరి విచారణను జూన్ 18కి వాయిదా వేస్తున్నట్లు పేర్కొంది. ఈ నెల 7న సిద్దిపేటలోని రెడ్డి సంక్షేమ భవన్ లో ఉపాధి హామీ, సెర్ప్ ఉద్యోగులతో మెదక్ లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, సుడా మాజీ ఛైర్మన్ రవీందర్ రెడ్డి, మరికొందరు నాయకులు సమావేశం నిర్వహించారు. ఇది బహిర్గతం కావడంతో వెంకట్రామిరెడ్డి, రవీందర్ రెడ్డిపై కేసు నమోదైంది. అయితే, ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో.. ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ సభల్లో పాల్గొనడంపై ఎన్నికల కమిషన్, సిద్దిపేట త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారికి ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఈసీ ఆదేశాలతో కలెక్టర్ మను చౌదరి ఆ ఉద్యోగులపై శాఖా పరమైన చర్యలు చేపట్టారు. సమావేశంలో పాల్గొన్న ఉద్యోగులను సీసీ టీవీ ఆధారంగా గుర్తించారు. మొత్తం 106 మంది ఉద్యోగులను సస్పెండ్ చేయగా.. వారిలో 38 మంది సెర్ప్ ఉద్యోగులు, 68 మంది ఉపాధి హామీ ఉద్యోగులు ఉన్నారు. వీరు ఈ నిర్ణయాన్ని హైకోర్టులో సవాల్ చేయగా తాజాగా ఊరట లభించింది.



# ముగిసిన తొలి విడత పోలింగ్

**మొదటిపేజీ తరువాయి..**

వీరిలో 35.67 లక్షలమంది ఓటర్లు తొలిసారిగా ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. 14.14 లక్షల మంది 85 ఏళ్లు దాటిన వృద్ధులు ఉన్నారని, 13.89 లక్షల మంది దివ్యాంగులు ఉన్నారని.. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు హక్కును వినియోగించుకునే వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ కై ఈసీ 87 వేల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. 18 లక్షల మంది సిబ్బంది ఎన్నికల విధులకు హాజరయ్యారు. ఉదయం 7 గంటలకు మొదలయ్యే పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగియనుండగా.. సమస్యాత్మకమైన ప్రాంతాలు, కొండ ప్రాంతాల్లో సాయంత్రం 5 గంటలకే పోలింగ్ పూర్తికానుంది. ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకుంటున్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. మహారాష్ట్రలోని నాగపూర్ లో ఉన్న పోలింగ్ బూత్ కు చేరుకున్న ఆయన ఓటు వేసి.. మీడియాతో మాట్లాడారు. "ఓటు వేయడం మన విధి, హక్కు కూడా. ఓటింగ్ ద్వారా వచ్చే ఐదేళ్లపాటు మన దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాం అందుకే అందరూ ఓటు వేయాలి. ఈరోజు నేను చేసిన మొదటి పని ఓటు వేయడమే" అని మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లోని పోలింగ్ బూత్‌లో ఓటు వేసిన తర్వాత %=ూూ% చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. ఆయా రాష్ట్రాలలో జరుగుతున్న తొలివిడత లోక్ సభ ఎన్నికలలో సినీ, రాజకీయ ప్రముఖులు తమ ఓటుహక్కును వినియోగించుకుని.. ఓటు అనే అస్త్రంతో మీ నాయకుడిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చెన్నైలో ఓటేశారు. పళనిస్వామి సేలంలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. అలాగే తమిళనాడు మాజీ సీఎం రామాంతపురంలో ఓటు వేయగా.. సూపర్ స్టార్ రజినీకాంత్, కమల్ హాసన్, శివకార్తికేయన్ చెన్నైలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ నేత చిదంబరం శివగంగలో, తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై ఉత్తుపట్టిలో, మాజీ గవర్నర్ తమిళిసై సాలిగ్రామంలో, నటుడు అజిత్ కుమార్, ధనుష్, ప్రభు గణేశన్ చెన్నైలో ఓటేశారు. రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ జయపురలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. సద్గురు జగ్గీ వాసుదేవ్ కోయంబత్తూరులో, బాబా రాందేవ్, ఆచార్య బాలకృష్ణ హరిద్వార్ లో ఓటేశారు. సీఎం స్టాలిన్, తమిళనాడు సౌత్‌లో తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై, సేలంలో పళనిస్వామి,



కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి పి చిదంబరం శివగంగ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. మాజీ ఆర్థిక మంత్రి పన్నీర్ సెల్వం, తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైతో పాటు పలువురు ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. సినీ రంగానికి చెందిన ప్రముఖులు కూడా ఓటు వేశారు. రజినీకాంత్, కుష్బూ, కార్తీక్, అజిత్, శివకార్తీకేయన్ ఉదయాన్నే వచ్చి తమ ఓటు వేశారు. గత ఎన్నికలకు ఈ ఎన్నికలకు చాలా తేడాలు ఉన్నాయి. ప్రస్తుతం తమిళనాడులో త్రిముఖపోరు నెలకొంది. డీఎంకే, ఏడీఎంకే, బీజేపీ కూటముల మధ్య హోరా హోరీ పోరు కొనసాగుతోంది. రాజస్తాన్‌లోనూ పోలింగ్ ప్రశాంతంగా మొదలయ్యింది. ఉదయం 7 గంటలకే పోలింగ్ పక్రియను ప్రారంభించారు ఎన్నికల అధికారులు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటర్లు క్యూ లైన్లలో నిల్చున్నారు. రాజస్తాన్ సీఎం భజనలాల్ శర్మ తనకు కేటాయించిన పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక మధ్యప్రదేశ్‌లో కూడా లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ పర్వం కొనసాగుతోంది. మాజీ సీఎం కమల్‌నాథ్ ఓటు హక్కు వినియోగించుకోగా ఆయన కుమారుడు, కాంగ్రెస్ నేత నకుల్ నాథ్ చింద్వారా లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. చింద్వారాలో పోలింగ్ కొనసాగుతోంది. తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఉదయాన్నే వచ్చి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు ఓటర్లు. నాగ్‌పూర్‌లో ప్రపంచంలోనే అత్యంత పొట్టి మహిళ జ్యోతి ఆమ్గే ఓటు హక్కు వినియోగించుకున్నారు. సాధారణ పౌరులతో పాటు సినీనటులు, రాజకీయ నాయకులు, ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రపంచంలోనే అత్యంత పొట్టి మహిళ జ్యోతి ఆమ్గే నాగ్‌పూర్‌లో ఓటు వేసారు.కుటుంబ సభ్యులతో కలిసి పోలింగ్ కేంద్రానికి వచ్చిన జ్యోతి.. అందరితో పాటు క్యూలైన్‌లో నిల్చొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని జ్యోతి అన్నారు. దేశ పౌరులుగా ఓటు వేయడం అందరి బాధ్యత అని చెప్పారు. తనతో పాటు తన కుటుంబ సభ్యులంతా ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. తాను చదువుకున్న స్కూల్‌లోనే ఓటు వేశానని అన్నారు జ్యోతి. 102 లోక్‌సభ స్థానాలతో పాటు అరుణాచల్ ప్రదేశ్, సిక్కింలోని శాసనసభ స్థానాల్లోనూ ఎన్నికలు జరుగుతున్నాయి. 21 రాష్ట్రాల్లో ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభమవగా..ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. సాధారణ వ్యక్తులతో పాటుగా క్యూ లైన్లలో నిల్చొని ఓటు వేస్తున్నారు. కాగా, తొలి విడత ఎన్నికల్లో 1625 మంది అభ్యర్థులు బరిలో దిగగా.. వీరిలో 1491 మంది పురుషులు, 134 మంది మహిళా అభ్యర్థులు ఉన్నారు. మొత్తం 16.63 కోట్ల మంది ఓటర్లు వీరి భవితవ్యాన్ని తేల్చనున్నారు. అయితే అన్ని ప్రాంతాల్లో సవ్యంగానే ఓటింగ్ జరుగుతుండగా మణిపూర్ లో ఊహించని సంఘటన చోటుచేసుకుంది. థమన్‌పోక్పిలోని పోలింగ్ బూత్ వద్ద కొందరు దుండగులు తుపాకులతో కాల్పులకు పాల్పడ్డారు. దీంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ ఓటర్లు ప్రాణ భయంతో పరుగులు తీశారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు..

ఈ మేరకు తొలి దశ ఎన్నికల్లో మణిపూర్‌లోని 2 నియోజకవర్గాలకు పోలింగ్ నిర్వహించారు అధికారులు. ఇన్నర్ మణిపూర్, ఔటర్ మణిపూర్ నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటలకే ఓటింగ్ మొదలైంది. పోలింగ్ కేంద్రాల వద్దకు ఓటర్లు భారీగానే తరలివచ్చారు. ఈ నేపథ్యంలో మొయిరాంగ్ సెగ్మెంట్‌లోని థమన్‌పోక్పిలో గల పోలింగ్ స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు తుపాకుల కాల్పులకు పాల్పడటం కలకలం రేపింది. కొందరు దుండగులు పలు రౌండ్లు కాల్పులు జరిపగా.. స్థానికులు వీడియో తీసి నెట్టింట పోస్ట్ చేశారు. ఈ ఘటనతో స్థానికులు భయాందోళనకు గురై పోలింగ్ బూత్ నుంచి పరుగులు తీశారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని పోలింగ్ కేంద్రం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. కాల్పులకు పాల్పడిన వారికోసం సమీపంలో గాలిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సందర్భంగా నాగాలాండ్‌లో అరుదైన రికార్డు నెలకొంది. రాష్ట్రంలో ఉన్న ఒకే ఒక ఎంపీ సీటుకు శుక్రవారం నాడు పోలింగ్ జరిగింది. అయితే, ఈ పోలింగ్‌కు ఆరు జిల్లాల ప్రజలు దూరంగా ఉన్నారు.

ఈ ఆరు జిల్లాల్లో ఉన్న నాలుగు లక్షల ఓటర్లలో ఒక్కరంటే ఒక్కరు కూడా ఒంటి గంట వరకు ఓటు వేసేందుకు రాకపోవడం గమనార్హం. ఆరు జిల్లాలు కలిపి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలన్న తమ డిమాండ్‌ను పరిష్కరించకపోవడం వల్లే ఈ రోజు జరిగే ఓటింగ్‌కు దూరంగా ఉండాలని ది ఈస్టర్న్ నాగాలాండ్ పీపుల్స్ ఆర్గనైజేషన్ పిలుపునిచ్చింది. ఈ పిలుపుతో ఆ ఆరు జిల్లాలోని ప్రజలు ఎవరు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు రాలేదు. ఇక, ఈ ఆరు జిల్లాల్లో ఈఎన్‌పీవో పబ్లిక్ ఎమర్జెన్సీని ప్రకటించడంతో.. ఆరు జిల్లాలతో కలిపి ఫ్రాంటియర్ నాగాలాండ్ టెరిటరీ( %ఖీచీ%) ఏర్పాటు చేయాలని ఈఎన్‌పీవో పోరాటం చేస్తుంది.

మొత్తం ఆరు గిరిజన సంఘాలు కలిసి ఈఎన్‌పీవోను ఏర్పాటు చేశాయి. ఇక, ఈఎన్‌పీవో ప్రత్యేక రాష్ట్ర హోదా %-% ఫ్రాంటియర్ నాగాలాండ్ %-% 2010 నుంచి డిమాండ్ చేస్తోంది. మోన్, ట్యూన్‌సాంగ్, లాంగ్‌లెంగ్, కిఫిర్, షామటోర్, నోక్లాక్ అనే ఆరు జిల్లాలతో కూడిన తమ ప్రాంతం అన్ని రంగాలలో నిర్లక్ష్యం చేయబడిందని వారు పేర్కొంటున్నారు. 60 మంది సభ్యులున్న నాగాలాండ్ అసెంబ్లీలో ఈఎన్‌పీవో ప్రాంతంలో 20 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

మందమర్రి , ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి) : మందమర్రి పట్టణానికి చెందిన ఎంపటి అరవింద్ కుమార్ గత సంవత్సరం అక్టోబర్ నెలలో బైక్ పై వెళుతూ ఉండగా తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. అరవింద్ తన మొబైల్ ఫోన్ పోయిందని ఫిర్యాదు నమోదు చేయగా, సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి




పోయిన ఫోన్‌ను గుర్తించి శుక్రవారం బాధితుడికి ఫోన్‌ను అందించినట్లు మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. 2023 జనవరి 1వ తేది నుండి ఇప్పటివరకు మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో 61 పోయిన మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగించినట్లు తెలిపారు. పోయిన మొబైల్ ఫోన్లను వెతికి పట్టడంలో ముఖ్య పాత్ర పోషించిన మందమర్రి టెక్ టీం కానిస్టేబుల్ శ్రీనివాస్ ను ఎస్సై అభినందించారు.

## డాక్టరేట్ పొందిన గాదం సుమలత

మందమర్రి , ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి) : మందమర్రి పట్టణానికి చెందిన గాదం సుమలత చిన్న వయసులోనే తల్లిదండ్రులిద్దరినీ కోల్పోయినప్పటికీ తన భర్త ఉ దురుకోట సంపత్ ప్రోత్సాహంతో శ్రీ సత్యసాయి యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ



%డ% మెడికల్ సైన్సెస్, మధ్యప్రదేశ్ నుండి కంప్యూటర్ సైన్స్ %డ% ఇంజనీరింగ్ విభాగంలో డెవలప్మెంట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ ఎక్స్ట్రాక్షన్ మోడల్ ఫర్ సైంటిఫిక్ ఆర్టికల్స్ యూజింగ్ మిషన్ లెర్నింగ్ టెక్నిక్స్ లో పరిశోధన పూర్తి చేసి పి హెచ్ డి పట్టా పొందారు. గత 20 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో పని చేస్తూ తన విద్య నైపుణ్యాలతో ఎంతో మంది బీటెక్ విద్యార్థులను తీర్చిదిద్దారు. ప్రస్తుతం హైదరాబాద్ లోని ప్రముఖ సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. గాదం సుమలత కు డాక్టరేట్ లభించడం పట్ల తోటి అధ్యాపకులు శుక్రవారం సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా సన్మానించారు.

## సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వ్యక్తి పై కేసు నమోదు

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 19, (ప్రజాజ్యోతి):
రామకృష్ణాపూర్ యువత జనం కోసం గ్రూపులో గురువారం గ్రూప్ అడ్మిన్ ఎర్రబెల్లి రాజేష్ అనే వ్యక్తి అసభ్యకరమైన పోస్టులు పెట్టి పాత్రికేయులను




ఇబ్బందికి గురిచేసిన రాజేష్ పై, చట్టం దినపత్రిక విలేకరి దండు సదానందం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ జి రాజశేఖర్ తెలిపారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీల వారు పోలీస్ వారికి సహకరించాలని, ఎన్నికల సంఘం యొక్క నియమ నిబంధనలు పాటించి శాంతి పూర్వక వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని, అనవసరంగా సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టి రాజకీయ పార్టీల మధ్య గొడవలు పెట్టే వారి పైన కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ నామినేషన్

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 19, (ప్రజాజ్యోతి):
మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశానుసారం డాక్టర్ రాజ రమేష్,



రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు, ఉద్యమ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, సుమారు 250 మంది కొప్పుల ఈశ్వర్ నామినేషన్ వేసేందుకు వెళ్తున్న సందర్భంగా పెద్దపల్లి బయలు దేరారు.అనంతరం డాక్టర్ రాజా రమేష్ బాబు మాట్లాడుతూ మాజీ సింగరేణి కార్మికుడు, మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ ను పద్దపల్లి ఎంపీ గా గెలిపించుకోవాలని ప్రజలందరినీ కోరారు.

## అత్రం సుగుణను ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించండి

నిర్మల్ ఏప్రిల్ 19( ప్రజా జ్యోతి )
సోన్ మండలము పాక్ పట్ల,గాంధీనగర్ గ్రామాలలో ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలిని రూపాయలు 400/- మరియు ప్రతి ఇంటి ఒక మహిళకు ఒక లక్ష రూపాయలు ఇవ్వడము జరుగుతుంది అలాగే కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో ఇచ్చిన హామీలను వివరించి కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓటు వేసి ఆత్రం సుగుణ ని ఎంపీ గా గెలిపించాలని నిర్మల్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అల్లూరి వేణి కొరనైనది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలుపాల్గొన్నారు.



## సిపిఎం బహిరంగ సభను జయప్రదం చేయండి

నిర్మల్ ఏప్రిల్ 19( ప్రజా జ్యోతి )
భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐ ఎం ఆధ్వర్యంలో 21 తేదీ నాడు నిర్మల్ పట్టణంలో సిపిఎం బహిరంగ సభను నిర్వహించబోతున్నది .ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డిజి నర్సింగరావు ,రాష్ట్ర కమిటీ సభ్యులు నిర్మల్ జిల్లా ఇన్చార్జి అడివయ్య హాజరవుతున్నారు. పార్టీ శ్రేణులు సానుభూతిపరులు ,ప్రజలు హాజరై జయప్రదం చేయాల్సిందిగా కోరారు.పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ సర్కార్ అవలంబించినటువంటి ప్రజా వ్యతిరేక విధానాలు , రైతాంగానికి నష్టం చేసినటువంటి తీరు ప్రజలందరికీ తెలిసిందే.మూడోసారి ముచ్చటగా ఎన్నికల్లో గెలిపించండి అని కోరుతూ ప్రజల ముందుకు వస్తున్నటువంటి బిజెపి ఎన్డీఏ ను చిత్తుచిత్తుగా ఓడించాలని ,లౌకికవాద శక్తులను బలపరచాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుతూ ఈ బహిరంగ సభను నిర్వహిస్తున్నాం.ప్రజలు హాజరై జయప్రదం చేయాల్సింది గాకోరుతున్నాం . శుక్రవారం రోజు నిర్మల్ పార్టీ కార్యాలయంలో సిపిఎం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్ హాజరై మాట్లాడారు. పట్టణ కార్యదర్శి కామ్రేడ్ పసి యుద్దీన్ అడ్వకేట్ పట్టణ కార్యదర్శి,కామ్రేడ్ పోశెట్టి పట్టణ నాయకులు,కామ్రేడు సాయి, కిరణ్ ,చందు , పాల్గొన్నారు.




## కనకాపూర్ లో నూతన నవగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

నిర్మల్ ఏప్రిల్ 19 ( ప్రజా జ్యోతి )
నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామంలో గల హనుమాన్ ఆలయ ప్రాంగణంలో నూతన నవగ్రహ విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు . హనుమాన్ దీక్ష సేవ సమితి చేతుల మీదుగా నవగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు . మూడు రోజులుగా కొనసాగుతున్న పూజా కార్యక్రమం గ్రామ మహిళలంతా కలిసి మంగళ హారతులతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. చిన్న పెద్ద తేడా లేకుండా గ్రామస్తులంతా ఏకమై ప్రధాన వీధుల గుండా నవగ్రహాల ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా హనుమాన్ దీక్ష సేవ సమితి సభ్యులు మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో దాతల సహకారంతో నవగ్ర విగ్రహ స్థాపన నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు హిందువు పూజా కార్యక్రమాలతో పాటు మన సంస్కృతిని కాపాడాలని తమ పిల్లలని చక్కగా తీర్చిదిద్దాలని సంస్కృతితో సంప్రదాయాలు క్రమశిక్షణలు అలవాట్లు నేర్పాలని హిందూ ధర్మాన్ని కాపాడాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఉజ్జయిని మహారాజ్, బ్రహ్మేశ్వర మహారాజ్ శ్రీశ్రీశ్రీ బాలయోగి,వేదా పండితులు గ్రామస్తులు హనుమాన్ దీక్ష సేవ సమితి స్వాములు బీజేపీ నాయకులు గిర్మాయి చిన్న దేవన్న, చాకలి గోపి,బిసి



మోర్చా నిర్మల్ జిల్లా అధ్యక్షులు తడిగా భోజన్న పిల్లలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కౌలాస్‌లో ఘనంగా కుస్తీపోటీలు

జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి ఏప్రిల్ 19
శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం జుక్కల్ మండలంలోని కౌలాస్ గ్రామంలో శ్రీరామాలయం వద్ద కుస్తీపోటీలను%బ% కౌలాస్ ఖిల్లా రాజవంశీయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంతకంటే ముందు శ్రీరామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ కుస్తీపోటీలను రాజవంశీయుల్కైన అడ్వకేట్%బ% అనుప్‌కుమార్, కల్నల్ అజిత్‌సింగ్, శ్రీమతి అనితసింగ్‌లు కుస్తీపోటీలను ప్రారంభించారు. ఈ కుస్తీపోటీలలో తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర నుండి సైతం మల్లయోధులు పాల్గొని ఈ కుస్తీపోటీలో తలపడ్డారు. చివరి పోటీలో గెలిచిన విజేతకు అడ్వకేట్ అనుప్‌కుమార్ వెండి కడియాన్ని బహుకరించారు. ఈ పోటీలను



తిలకించేందుకు కౌలాస్ నుండే కాకుండా జుక్కల్ మండలంలోని ఆయా గ్రామాల నుండి సైతం ప్రజలు అత్యాధికంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జుక్కల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అస్పత్‌వార్ వినోద్, మాజీ సర్పంచు గొల్ల హన్మండ్లు, పెద్ద హన్మాగౌడ్, నారాయణ, పాకల వెంకటేష్, లింగురాం తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 22న జరగబోయే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయండి

నిర్మల్ ఏప్రిల్ 19 ( ప్రజా జ్యోతి )
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోఈ నెల 22/04/2024 సోమవారం సీఎం ఎనుమల రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని నిర్మల్ జిల్లా



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు కోరారు. శుక్రవారం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి శ్రీమతి ఆత్రం సుగుణ నామినేషన్ దాఖలు ,బారి ర్యాలీ ,బహిరంగ సభ ,కోసం ఏప్రిల్ 22న సీఎం రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ పట్టణ పర్యటనకు వస్తున్నారన్నారు. ఆ పర్యటనకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని వారు కోరారు.

## అభ్యర్థుల ఎన్నికల వ్యయాలను పగడ్బందీగా లెక్కించాలి

సిద్దిపేట ఏప్రిల్ 19 , (ప్రజాజ్యోతి) :
లోక్ సభ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల వ్యయాలను పగడ్బందీగా లెక్కించాలని మెదక్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు సునీల్ కుమార్ రాజ్వన్షీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం లోక్ సభ



ఎన్నికల వ్యయ పరిశీలకులు సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం సందర్శించి ఎక్సైజ్ , ఇన్ కామ్ టాక్స్ అధికారులు ఎన్నికల అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వేలెన్సు, ఎస్ఎస్ టి తదితర నిగా బృందాల ద్వారా సీజ్ చేసిన అక్రమ నగదు, లిక్కర్ రవాణా వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల బృందాలన్నీ ఎన్నికల నిబంధన ప్రకారం పగడ్బందీగా పనిచేసి లోక్షభ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేలా కృషి చేయాలని అన్నారు. అలాగే ఎన్నికలలో మద్యం, లిక్కర్ ప్రభావ్ చూపకుండా చూడాలని అన్నారు. ముఖ్యంగా ఎన్నికల అసిస్టెంట్ ఎక్స్పెండెన్స్ అబ్జర్వర్లు ఫీల్డ్ విజిట్ చేసి ఎస్ఎస్ టి, ఎఫ్ ఎస్ టి బృందాల పనితీరును పర్యవేక్షించాలని వారి వద్ద గల రికార్డులను పరిశీలించి అక్రమంగా తరలించే మద్యం, మనీ గుర్తించి సీజ్ చేసేలా చూడాలని అన్నారు. అదేవిధంగా వీడియో సర్వేలను టీం లో ద్వారా సేకరించిన ఎన్నికల ర్యాలీలు, సభలు సమావేశాల సందర్భంగా ఉపయోగించిన వస్తువులను వీడియో యు వింగ్ టీం ద్వారా గుర్తించి ఎలక్షన్ కమిషన్ రేట్ చార్ట్ ప్రకారం అభ్యర్థుల ఖాతాలో వ్యయాన్ని నమోదు చేయాలని, ఎక్స్పెండిచర్ షాడో రిజిస్టర్ మైంటైన్ చేయాలని ఆదేశించారు. మీడియా సెంటర్ మరియు ఇంటిగ్రేటెడ్ ఎలక్షన్ మానిటరింగ్ సెల్ పరిశీలించి ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు పెయిడ్ న్యూస్ లను గుర్తించాలని అన్నారు. ఈ సందర్భంగా సి-విజిల్, 1950 కాల్ సెంటర్, ఎఫ్ఎస్ టి వెహికల్ జిపిఎస్ మంటరింగ్ సిస్టం లను పరిశీలించారు. కా ర్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం .మనుచౌదరి, జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ సూపర్ ఇంటింటెంట్ శ్రీనివాస్ మూర్తి, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు, డిపిఆర్ఓ రవికుమార్, సమాచార శాఖ డీఈ తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మోసం.. బీజేపీ అబద్దాలను ఓటు తో బుద్ది చెప్పాలి

ఆటో కార్మికుల జీవితాలను రోడ్డునా పడేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓటు తో బుద్ది చెప్పాలి.

ఆటో కార్మికులతో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కాన్ఫరెన్స్

సిద్దిపేట ఏప్రిల్19,(ప్రజాజ్యోతి):
కాంగ్రెస్ ప్రభుత్వం అంటే నే మోసం కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కష్టాలు అనే మాటకు నిదర్శనం మన కళ్ళ ముందు ఆటో కార్మికుల జీవితాలు ఆగం అయ్యాయని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. శుక్రవారం రోజున ఆటో కార్మికులతో టేలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.సిద్దిపేట ఆటో కార్మికుల కోసం నేను ఒక కుటుంబ సభ్యునిగా ప్రతి పండగ కు మీకు కొత్త బట్టలు ఇస్తా. మీ ఇంట్లో పెళ్లి అయితే ఆటో లక్ష్మి కింద 5వేల రూపాయలు, కార్మికులు చనిపోతే 2లక్షలు రూపాయలు, పిల్లల చదువు కు సహాయం ఇలా ఎన్నో సహాయ సహకారం అందిస్తున్న. ఒక కుటుంబ సభ్యునిగ మీ బాగోగులు తీరుస్తున్న సిద్దిపేట అభివృద్ధి ప్రచారాకులు మిరే, కాంగ్రెస్ మోసాన్ని ప్రజలకు చెర వేసే వారదులు మిరే అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల జీవితాలను ఆగం చేసింది... సంవత్సరానికి 12 ఇస్తా అని మాట తప్పింది, నెలకు 10 వేలు జీవన భృతి ఇవ్వాలని అసెంబ్లీ లో కొట్లాడితే నోరు మెదపలేని ఈ ప్రభుత్వం ను వచ్చే ఎంపీ ఎన్నికల్లో ఓటు తో బుద్ది చెప్పాలి అని అన్నారు... కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారంటీ లు అమలు చేస్తా అని మోసం చేసింది.. రైతు బంధు 15వేలు ఇస్తా అన్నది ఇవ్వలేదు మోసం. వరి కి 500 బోనస్ ఇస్తా అని మోసం చేసింది.మహిళలకు 2500 ఇస్తా అని మోసం చేసింది.. కల్యాణ లక్ష్మి కింద లక్ష రూపాయలు తులం బంగారం ఇస్తా అన్నారు మోసం చేసింది.నిరుద్యోగులకి 4 వేలు భృతి ఇస్తా అని మోసం చేసింది పెన్షన్ 4 వేలు ఇస్తా అని మోసం చేసింది. అన్నారు అడపిల్లలకి స్కూటి ఇస్తా అని మోసం చేసింది.ఇలా మాటలు చెప్పి అహంకారం తో గద్దె నెక్కి ఆగం చేసి విర్ర విగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓటు తో బుద్ది చెప్పాలి. అన్నారు రాష్ట్రం లో 40 మంది ఆటో కార్మికులు చనిపోతే ప్రభుత్వం ఆదుకోలే ఒక మంత్రి, ఒక ఎమ్మెల్యే కూడా పరామర్శించలే పట్టించుకోలే... అలాంటి పార్టీ ని ఈ ఎన్నికల్లో బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు.



సిద్దిపేట అభివృద్ధి ని కళ్ళలో పెట్టుకున్నాడు

కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం సామాన్యులను నడ్డి వీర్చింది అన్నారు బీజేపీ ప్రభుత్వం 60రూ ఉన్న పెట్రోల్ డీజిల్ ను 100 రూపాయలు చేసింది, అని పెట్రోల్ డీజిల్ ధరలు పెంచింది అన్నారు పాలు పెరుగు ఉప్పు పప్పు మీద జి ఎస్టీ వేసింది, సంవత్సరాలనికి 2కోట్లు ఉద్యోగాలు వేస్తాం అన్నారు.బ్యాంక్ ఖాతాల్లో 15లక్షలు వేస్తా అన్నారు.నల్ల చట్టాలు తెచ్చి ఆగం చేసారు. అని దళిత బీసీ మైనార్టీ వర్గాలను మోసం చేసింది ఈ బీజేపీ ప్రభుత్వమన్నారు.. ఇప్పుడు నిలబడ్డ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు దుబ్బాక ఎమ్మెల్యే గా అబద్దాలతో గెలిచాడు. అని ఎడ్లు నాగలి ఇస్తా అన్నాడు.నిరుద్యోగులకి జీవన భృతి ఇస్తా అన్నాడు టెక్స్ టైల్ పార్క్ తెస్తా అన్నాడు. అని ఇలాంటి అబద్దాలు అడి గెలిచి ఒక్క పని చేయాలె ప్రజలని మోసం చేసిండు మొన్న జరిగిన ఎన్నికల్లో ప్రజలు గట్టి గుణపాఠం చెప్పారు.. సిద్దిపేట అభివృద్ధి పై నిత్యం కండ్ల మంట పెట్టుకున్నాడు అన్నారు .

సిద్దిపేట పేరుని... గౌరవాన్ని మరింత పెంచాలి

మెదక్ జిల్లా గులాబీ జెండా అడ్డా.. అన్నారు గులాబీ జెండా కు ప్రాణం పోసిన గడ్డ మన సిద్దిపేట మన మెదక్.అని మెదక్ బిఆర్ఎ స్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాం రెడ్డి ని గెలిపించుకోవాలిఅన్నారు . మన అధికారిగ పేద ప్రజల సహాయం చేసిన వ్యక్తి గా అందుబాటులో ఉంటాడు. మే 13 జరిగే ఎంపీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ కి కారు గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలి అని కోరారు

## టోల్ ప్లాజా వద్ద ముమ్మర తనిఖీలు

5 లక్షల 17 వేల నగదు స్వాధీనం

నేరడిగొండ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి ): అదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌస్ అలం ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల విధులలో భాగంగా మండలంలోని రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద సిఐ



భీమేష్ ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలలో 5 లక్షల 17 వేల రూపాయలు నగదును ఎటువంటి రసీదు లేకుండా ఎన్నికల నియమా వాలికి విరుద్ధంగా తీసుకెళ్తున్న ఇద్దరు వ్యక్తులు, జాదవ్ పృథ్వీ ప్రకాష్,డిగ్రస్ యావత్ మాల్ జిల్లా మహారాష్ట్ర నుండి 2,67,000, అంకర్ రవికుమార్, శాంతినగర్ ఖానాపూర్ నిర్మల్ జిల్లా వ్యక్తి నుండి రెండు లక్షల 50 వేలు డబ్బుని స్వాధీనం చేసుకొని ఎఫ్ ఎస్ టి బృందం బిర్రు భాస్కర్ కి అప్పగించడం జరిగిందని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## బాధిత కుటుంబనికి పరామర్శ

నేరడిగొండ ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):
మండలంలోని బొందడి గ్రామానికి చెందిన ఆడే మంగళ్ సింగ్, భార్య అంబిబాయి, శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందగా,



విషయాన్ని తెలుసుకొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రాగడ సానుభూతి తెలిపి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు, ఆయనతోపాటు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారని పేర్కొన్నారు.

## జోరుగా కాంగ్రెస్ లోకి చేరికలు

బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరిక.

నిర్మల్ ఏప్రిల్ 19( ప్రజా జ్యోతి )
నిర్మల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అనూహ్య రీతిలో పుంజుకుంటుంది. బీఆర్ఎస్ పార్టీ తో విసుగు చెందిన నాయకులు పెద్ద ఎత్తున హస్తం గూటికి చేరుతున్నారు. శు



క్రవారం నిర్మల్ రూరల్ మండలం రత్నపూర్ కాండ్లి గ్రామనికి చెందిన మండల కో-ఆప్షన్ సభ్యులు ఎస్డి.సమీర్ ,1వ వార్డ్ సభ్యులు సయ్యద్ నిజాముద్దీన్ ,మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ అలీమ్ ,సయ్యద్ కరీం ,హఫీజ్, నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు రత్నపూర్ కండ్లి మాజీ సర్పంచ్ కొండ్రు రాంరెడ్డి ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ నిర్మల్ డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. వారికి శ్రీహరి రావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజాపాలన అందిస్తుందని అన్నారు.పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ అభ్యర్థి శ్రీమతి ఆత్రం సుగుణ ను బారి మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఎస్డి కరీం ,గ్రామ యువకులు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలతో రోజ్గార్ దివాస్ కార్యక్రమం

నేరడిగొండ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి )
ఎంజి ఎన్ ఆర్ ఇ జి ఎస్ రోజ్గార్ దివస్ ను ఉపాధి హామీ కూలీలతో మండలంలోని గుప్తాల గ్రామంలో నిర్వహించడం జరిగిందని మండల ఏపీవో వసంతరావు పేర్కొన్నారు, రోజ్గార్ దివాస్ ను పురస్కరించుకొని మండల అభివృద్ధి అధికారి రాజ్ వీర్,రోజ్గార్ దివాస్ కార్యక్రమంలో పాల్గొని కూలీలతో మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జరుపబడు ప్రతి నెల శు





క్రవారం పని జరిగే ప్రదేశాలలో కూలీల సమక్షంలో అధికారులతో ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశంలలో కూలీల యొక్క సాధక బాధకాలు, నూతన కూలీల చేర్పులు మార్పులను, 18 సంవత్సరాలు నిండిన కూలీలను చేర్చుకొనుటకు అవకాశం ఇవ్వడం జరుగుతుందని,కూలీల ఉపాధికి కావలసిన రోజులను ఈజీఎస్ పథకం అమలుకు కూలీల సలహాలు సూచనలను, రోజ్గార్ దివాస్ రోజున స్వీకరించి పై అధికారులకు నివేదిక రూపకంగా సమర్పించ బడుతుందని, పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో ఏపీవో వసంతరావు,సాంకేతిక సిబ్బంది లక్ష్మణ్,ఎఫ్ఏ విజయ్, పంచాయతీ కార్యదర్శి ఉపాధి హామీ కూలీలు పాల్గొనడం జరిగిందని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 19 :
రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన గద్వాల మండలం లో శుక్రవారం చోటు చేసుకుంది. అయిజ మండలం ఎక్లాస్ పురం గ్రామానికి చెందిన ఇజ్రాయిల్ తన కుటుంబ సభ్యులతో కలిసి పని నిమిత్తం ఎర్రవల్లి



చౌరస్తాకు బైక్ పై వెళ్తుండగా,గద్వాల మండలం అనంతపురం స్టేజ్ సమీపంలో గద్వాల్- కర్నూల్ జాతీయ రహదారి పై పాల వ్యాన్ ఢీకొట్టింది.ఈ ఘటనలో ఇజ్రాయిల్(45) అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ఘటనలో పద్మమ్మతో పాటు కూతురికి గాయాలు కాగ చికిత్స కోసం గద్వాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న గద్వాల రూరల్ పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల ఆసుపత్రికి తరలించారు.

## చల్లా వంశీచందర్ రెడ్డి నామినేషన్ కు తరలిన మఖ్తల్ కాంగ్రెస్ శ్రేణులు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):
మహబూబ్ నగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా శుక్రవారం చల్లా వంశీ చందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్న కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి



విచ్చేయుచున్నందున అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మఖ్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా చల్లా వంశీచందర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో సమక్షంలో నామినేషన్ దాఖలు చేస్తున్న నేపథ్యంలో మెట్టుగడ్డ నుండి క్లాక్ టవర్ వరకు అభిమాన జనయాత్ర పేరుతో నిర్వహించే ర్యాలీలో మరియు క్లాక్ టవర్ దగ్గర నిర్వహించే కార్నర్ మీటింగ్ లో పాల్గొనేందుకు మఖ్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో మఖ్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనంద్ గౌడ్ ,ఏ.రవికుమార్, కావలి తాయప్ప,వాకిటి శ్యామ్ ,మిస్కిన్ నాగరాజు, కల్లూరి గోవర్ధన్, అసముద్దీన్, వాకిటి కృష్ణ, వడ్డే బాలరాజ్, నర్సింగ్, బురాన్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండవ రోజు ఐదు నామినేషన్లు

మహబూబ్ నగర్ ఏప్రిల్ 19 ( ప్రజా జ్యోతి బ్యూరో )
లోకసభ ఎన్నికల నామినేషన్లలో భాగంగా రెండవ రోజైన శుక్రవారం





మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి 5 నామినేషన్లు దాఖలయ్యాయి. స్వతంత్ర అభ్యర్థిగా హరిందర్ రెడ్డి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేయగా, బి.అర్.ఎస్ పార్టీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి తరఫున ప్రతి పాదకులు టి.శ్రీధర్ రెడ్డి ఒక సెట్ నామినేషన్ ను దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థి గా ఎస్. సరోజనమ్మ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరఫున చల్లా వంశీచంద్ రెడ్డి రెండు సెట్ల నామినేషన్ పత్రాలు ను దాఖలు చేయగా, ఉమా శంకర్ స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ ను దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి జి.రవి నాయక్ కు వీరు నామినేషన్ పత్రాలను సమర్పించారు.

## ఇసుక లారీ పట్టివేత

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)ఏప్రిల్ 19: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ ఉండవల్లి మండలం,ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ..పుల్లూరు చెక్ పోస్ట్ దగ్గర శుక్రవారం అన్ని వాహనాలను చెక్ చేస్తున్న క్రమంలో ,అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని పుల్లూరు చెక్ పోస్టు వద్ద పోలీసులు పట్టుకున్నారు. డ్రైవర్ నరసింహ పంచలింగాల నుండి హైదరాబాద్ కు లారీ నడుపుకుంటూ జాతీయ రహదారి గుండా వెళ్తున్నాడు. పుల్లూరు చెక్ పోస్టు దగ్గర పోలీసులు తనిఖీలు చేయగా, ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించారు. ఇసుక లారీని ఉండవల్లి ఠాణాకు తరలించి శుక్రవారం డ్రైవర్ నరసింహపై కేసు నమోదు చేశామని తెలిపారు.



# నేను హైటెన్షన్ వైర్ని.. ముట్టుకుంటే మాడిపోతావ్ కేసీఆర్

### - కారు గ్యారేజినుంచి రాదు.. తూకానికి అమ్మక తప్పదు

### కెసిఆర్‌పై విరుచుకుపడ్డ సీఎం రేవంత్ రెడ్డి

మహబూబ్ నగర్ ఏప్రిల్ 19 ( ప్రజా జ్యోతి బ్యూరో )
నేను చిటికేస్తే 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని కెసిఆర్ కారు కూతలు



కూస్తున్నారని, మా ఎమ్మెల్యేలను టచ్ చేస్తే మాడి మసైపోతారని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. నేను హై టెన్షన్ వైర్ లాంటివాడినని ముట్టుకోవద్దని ముట్టుకుంటే నల్లగా మాడి మసి అయిపోతావని కేసిఆర్ నుద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ వంశీచందర్ రెడ్డి నామినేషన్ సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణంలోని మెట్టుగడ్డ నుంచి క్లాక్ టవర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం క్లాక్ టవర్ వద్ద ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్ లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. గద్వాల్ ఘడిల నుంచి దొరసాని బయలుదేరింది ఎవ్వరు నమ్మొద్దని నమ్మితే గొసపడతామన్నారు. గత ఐదేళ్లుగా ఎంపీగా ఉన్న మన్నె శ్రీనివాస్ రెడ్డి తనకు పరిచయమైనని వ్యక్తిగతంగా మంచివాడే కానీ పాలమూరు ప్రాజెక్టుల గురించి, పాలమూరు సమస్యలపై ఏనాడూ గొంతెత్తి మాట్లాడని వ్యక్తి మళ్లీ నాకు ఓటేయాలని అడగడం విడ్డూరంగా ఉందన్నారు. ఐదేళ్లలో అ ఆ లు కూడా నేర్చుకోలేని వ్యక్తి నీ పార్లమెంట్ బరిలో కెసిఆర్ తమ అభ్యర్థిగా నిలపడం దారుణం అన్నారు. అందుకే రాబోయే ఎన్నికల్లో కారును తూకానికి అమ్ముకోవాల్సిందేనని రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కరీంనగర్ లో వెళ్లగొడితే ఇక్కడికి వచ్చి పార్లమెంట్ ఎంపీగా పోటీ చేస్తే తెలంగాణ వాదం, ఆకాంక్ష తో పాలమూరు ప్రజలు గెలిపిస్తే పాలమూరుకు కేసిఆర్ వరగబెట్టిందేమీ లేదన్నారు. పదేళ్లలో కెసిఆర్ రాష్ట్రాన్ని దివాలా తీయించారని, ఏ లక్ష్యం కోసం అయితే ఆనాడు తెలంగాణ ఉద్యమం నడిచిందో ఆ లక్ష్యాలను నెరవేర్చడంలో ఆయన పూర్తిగా విఫలం చెందారని రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే ప్రజలు ఆలోచించి మార్పు కోరుకున్నారని, ఆ మార్పు కాంగ్రెస్ ద్వారానే నిజమవుతుందని భావించారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన వంద రోజుల్లోనే 30 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని ఆయన అన్నారు. 35 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ ప్రయాణం చేశారని, ప్రజల ఆకాంక్షల మేరకే కాంగ్రెస్ ప్రభుత్వం నడుచుకుంటుందని ఆయన తెలిపారు.

పాలమూరు బిడ్డగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా మీ ముందు ఈరోజు నిలబడగలిగాను అంటే మీ అందరి ఆదరాభిమానాలేనని ఆయన అన్నారు. మీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసే శక్తి నాకున్నా మీ ప్రోత్సాహంతో మరింత ముందుకు పోతానన్నారు. అందుకే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి నాకు మరింత శక్తిని ఇవ్వాలని ఆయన కోరారు. తెలంగాణలో మీ ఆశీర్వాదంతో కేడిని ఓడించామని, ఇక మరోమారు మీ ఆశీర్వాదంతో మోడీని కూడా ఓడిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గడిచిన పదేళ్లుగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్నప్పటికీ పాలమూరు ప్రాజెక్టుల విషయంలో ఏనాడు ఇక్కడి బిజెపి నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ఆయన అన్నారు. పాలమూరు గౌరవాన్ని ఇనుమడింప చేసే విధంగా మీ మద్దతు ఓట్ల రూపంలో



కావాలన్నారు. పాలమూరు జిల్లాలోని రెండు పార్లమెంట్ నియోజకవర్గాల్లో లక్ష మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

**వర్గీకరణకు కట్టుబడి ఉన్నాం**

ముదిరాజులను బిసి డీ నుండి బిసి ఏ కి మార్చుతాం ఎస్సీ వర్గీకరణకు తాము కట్టుబడి ఉన్నామని, ప్రజలకు ఇచ్చిన మాటను తప్పక నెరవేరుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలోనే ఎస్సీ వర్గీకరణ గురించి తాను, సంపత్ కుమార్ అసెంబ్లీలో బిల్లు పాస్ చేయించామని, అయితే ఆ బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. కులగనకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ముదిరాజులను గత ప్రభుత్వం ఓటు బ్యాంకుగానే వాడుకుందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో ముదిరాజులను బీసీ డీ నుండి బీసీఏకు మార్చుతామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే ముదిరాజులకు సముచిత స్థానం కల్పించాలనే లక్ష్యంగా ఆగస్టు 15 లోగా రాష్ట్ర మంత్రివర్గంలోకి ముదిరాజులను తీసుకుంటామని ఆయన తెలిపారు. వర్గీకరణ సాధించేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందని పార్లమెంటులో పోరాడేందుకు, అవసరమైతే సుప్రీంకోర్టులో సైతం పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. కులగనన కూడా చేపట్టి ధమాషా ప్రకారం నిధులు కేటాయించి అభివృద్ధిలో అందరిని భాగస్వామ్యం చేస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అభ్యర్థులు డాక్టర్ వంశీచందర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి,లతోపాటు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్, ఎమ్మెల్యేలు య న్నం శ్రీనివాస్ రెడ్డి ,జి మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి ముదిరాజ్ ,డాక్టర్ పర్ణిక రెడ్డి ,అనిరుద్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ నాయకులు సంపత్ కుమార్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి, మహబూబ్నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈసీ మార్గదర్శకాల మేరకే అభ్యర్థులు ఖర్చులను నమోదు చేయాలి

### - ఎన్నికల వ్యయ పరిశీలకుడు సౌరభ్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 19 :
ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు చేసే ఖర్చులను ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల మేరకు జాగ్రత్తగా నమోదు చేయాలని నాగర్ కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు సౌరభ్ అధికారులకు ఆదేశించారు. నాగర్ కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికల వ్యయ పరిశీలకులుగా నియమితులైన సౌరభ్ శుక్రవారం జోగులాంబ గద్వాల్ జిల్లాలో పర్యటించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ, అభ్యర్థులు,రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో చేసే ఖర్చులను ఏ విధంగా లెక్కిస్తున్నారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణలో అన్ని టీంలు సమన్వయముతో ఎన్నికల విధులు నిర్వహించాలని, అనుమానస్పద ఖాతాలను చెక్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు.ఎస్ ఎస్ టి,వి ఎస్టి,ఎస్ ఎస్ సి అకౌంటింగ్ టీం సభ్యులు సమర్థవంతంగా బాధ్యతలను నిర్వహించాలని ఆదేశించారు.ప్రచారానికి పార్టీ ద్వారా అభ్యర్థి తరపున ఖర్చుచేసే ప్రతి పైసాను పకడ్బందీగా ఎన్నికల వ్యయం కింద జమ చూపెట్టాలని ఆదేశించారు.అనంతరం సి విజిల్ యాప్,టోల్ ఫ్రీ నెంబర్ 1950 కాల్ సెంటర్, గ్రీవేన్సు కమిటీ సెంటర్ మరియు మీడియా సెంటర్ లను వ్యయ పరిశీలకులు తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు.నిఘా కోసం ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్వాడ్,ఎస్ఎస్టీ బృందాలను కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు.కంట్రోల్ రూంలో ఏర్పాటు చెసిన స్క్రీన్లు పర్యవేక్షించారు.ఎం సి ఎం సి ద్వారా ఎన్నికలలో చేసిన ప్రకటనలకు ఎన్నికల సంఘం విడుదల చేసిన రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయం నమోదు చేయాలన్నారు.ఎంసిఎంసి



కమిటీ ద్వారా రోజువారి దినపత్రికలలో వచ్చే పెయిడ్ న్యూస్ పై దృష్టి సారించాలని సోషల్ మీడియా పై పటిష్టంగా నిఘా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు , ఆర్.డి.ఓ రామ్ చందర్ , అదనపు ఎస్పి గుణశేకర్,అన్ని టీంల నోడల అధికారులు, ఎం.సి.ఎం.సి టీం,అకౌంటింగ్ టీం సబ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## నవ దంపతులను ఆశీర్వధించిన డీకే అరుణ

మహబూబ్ నగర్ ఏప్రిల్ 19 ( ప్రజా జ్యోతి బ్యూరో )
జడ్చర్ల నియోజకవర్గం రాజపూర్ మండల పరిధిలోని



దోండ్లపల్లిలో శుక్ర వారం జరిగిన ఓ పెళ్లి వేడుకలో మహబూబ్ నగర్ పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి అరుణ పాల్గొన్నారు. రాజాపూర్ కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు నరసింహ, మరియు హన్మగళ్ళ బాల్ రాజ్ అన్న కూతురు శిరీష వివాహ వేడుకల్లో పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించారు.

## పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

### -అదనపు కలెక్టర్ మియాంక్ మిత్తల్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):
పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల



సిబ్బంది సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మియాంక్ మిత్తల్ అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ పార్లమెంట్-11 ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మక్తల్ నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది, రిసెప్షన్ సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై శిక్షణ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు తప్పక పాటించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పూల పట్ల నిర్లక్ష్యం చేస్తే సాయం చేయగలరని హెచ్చరించారు.ఈ సమావేశంలో అధికారులు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మం వైపు ఉందాం

**- అక్రమ మద్యం, దందాలు,కాంట్రాక్టర్ వద్ద నుంచి కమిషన్లు తీసుకునే వారి వద్ద ధర్మం ఉంటుందా.?**

**- బీసీలను ఓడగొట్టేందుకు పార్టీకి వెన్నుపోటు పొడిచిన అభ్యర్థులను ప్రజల విశ్వసిస్తారా.?**

**- పాలమూరు పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి**

మహబూబ్ నగర్ ఏప్రిల్ 19 ( ప్రజా జ్యోతి బ్యూరో )
కాంగ్రెస్ పార్టీ దేశంలో ధర్మం వైపు నడుస్తుందని, అదే బాటలో నేను కూడా ఉన్నానని, అక్రమ మద్యం, క్రషర్ దందాలు, కాంట్రాక్టర్ వద్ద నుంచి కమిషన్లు తీసుకునే వారి వద్ద ధర్మం ఉంటుందా. బంధువులకొసం, బిసి లను రాజకీయంగా ఎదగకుండా ఓడగొట్టేందుకు స్వంత పార్టీకి వెన్నుపోటు పొడిచిన అభ్యర్థులను ప్రజల విశ్వసిస్తారా.? అని పాలమూరు పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి అన్నారు. నామినేషన్ సమర్పణ అనంతరం క్లాక్ టవర్ వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కార్గే సోనియాగాంధీ రాహుల్ గాంధీ ల అండదండలతో పాలమూరు పార్లమెంటు అభ్యర్థిగా బరిలో నిలిచానని జిల్లా వాసిని అయిన తనను గెలిపిస్తే ఏడు నియోజకవర్గాలలోని ఎమ్మెల్యేల సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజక వర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఢిల్లీకి రాష్ట వారధిగా తనను ఎంపీగా గెలిపించి పంపించాలని ఆయన ప్రజలను కోరారు.



## తాగునీటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలి

### -అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ మాయాంక్ మిత్తల్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):
మఖ్తల్ నియోజకవర్గంలో వేసవిలో త్రాగునీటి ఇబ్బంది లేకుండా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మియాంక్ మిత్తల్ అన్నారు. శుక్రవారం మఖ్తల్ తహశీల్దార్ కార్యాలయంలో త్రాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో తాగునీటి ఇబ్బందు లేకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. అవసరమైన చోట చేతిపంపులను మరమ్మతు చేయాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా అందించే త్రాగునీరు అన్ని ఇండ్లకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో ఈ ఈ మిషన్ భగీరథ (ఇంట్ర గ్రిడ్),ఎంపీడీవోలు, మిషన్ భగీరథ ఏఈలు తదితరులు పాల్గొన్నారు..



## మంచిమాట

పైవారితో గౌరవంగా
సాటివారితో స్నేహంగా మెలగడం
కాదు, తనకన్నా తక్కువవారితో
మెలిగే తీరే వ్యక్తిత్వానికి
అద్దం పడుతుంది.



## ఘనంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ జన్మదిన వేడుకలు

* ప్రభుత్వ హాస్పటల్ లో రోగులకు పండ్ల పంపిణీ

**భూపాలపల్లి బ్యూరో ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):** మహాదేవపూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ జన్మదిన వేడుకల ను శుక్రవారం నాడు యువసేన నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం మహాదేవపూర్ సామాజిక ఆసుపత్రిలో పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా యువసేన నాయకులు మాట్లాడుతూ ఎస్సీ యస్ టీ బీసీ అణగారిన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ సామాజిక ఉద్యమాల పై మంచి పట్టు ఉన్న నాయకుడని అన్నారు. అందుకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నామని యువసేన నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి మండల ఇంచార్జీ తూడిచెర్ల దుర్గయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మంథని రవితేజ, టౌన్ ప్రెసిడెంట్ చింతకుంట్ల కుమార్, యువసేన నాయకులు చింతకుంట్ల రాము, చింతకుంట సదానందం, కొలుగూరి శ్రీకాంత్, బెల్లంపల్లి ప్రవీణ్, ఇనుగాల యోహాన్, లింగాల సాగర్, చింతకుంట్ల సాయి, లింగాల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద పోలీసుల వాహన తనిఖీలు



**కాళేశ్వరం ఏప్రిల్ 19( ప్రజా జ్యోతి):** కాళేశ్వరం అంతరాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం రోజున సిఐ రాజేశ్వరరావు ఎస్సై భవాని సేన్ ఆధ్వర్యంలో ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించారు. ప్రతి వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సిఐ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నందున ఎలాంటి అవంచనీయ సంఘటన జరగకుండా ఎప్పటికప్పుడు భద్రతను ప్రతిష్ట చేసి అనుమానితులపై నిగ పెంచామని వాహనదారులకు సరైన పత్రాలు లేకపోతే కఠిన చర్యలు తప్పని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై భవాని సేన్ సివిల్ కానిస్టేబుల్ మరియు సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎండ కాలం తగిన జాగ్రత్తలు తీసుకోవాలి:డాక్టర్ సందీప్



**మహాముత్తారం,ఏప్రిల్ 19.ప్రజాజ్యోతి:** రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ప్రజలెవరూ కూడా ఎండ దెబ్బ తగలకుండా తగి న జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ సందీప్ అన్నారు.గ్రామాల్లోని ప్రజలు ఉదయం పదకొండు గంటల వరకు పని ముగించుకొని ఇంటికి చేరుకోవాలని తెలిపారు.తప్పనిసరి పరిస్థితుల్లో ఎండకు బయటకు వెళ్తే గొడుగు గానీ టోపీ గానీ ధరించి వాటర్ బాటి ల్ తీసుకుని వెళ్లాలని సూచించారు.బాడీ ఉష్ణోగ్రత పెరగడం దాహం తలనొప్పి వాంతులు కావడం గుండె వేగంగా కొట్టుకోవడం కళ్ళు తిర గడం మూర్చపోవడం తీవ్రమైన నీరసం నాడీ వేగం విపరీతంగా తగ్గ డం చెమటలు పట్టడం శ్వాస అధికంగా తీసుకోవడం వంటి వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి చికిత్స తీసుకోవాలని మండల ప్రజలకు గుర్తు చేశారు.గ్రామాల్లోని ఏ ఎన్ ఎం ఆశ వర్కర్లు అంగన్వాడీ కేంద్రాలలో గ్రామపంచాయతీ కార్యాల యంలో ఓ అర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచామని తెలిపా రు. గర్భిణీలు బాలింతలు ముసలి వాళ్ళు చిన్న పిల్లలు బయట తిరగకుండా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ సందీప్ ప్రకటలో తెలిపారు.

## హనుమాన్ దేవాలయానికి విరాళం

డాక్టర్ పెసర్ విజయ చందర్ రెడ్డి



**సంగెం, ఏప్రిల్ 19,(ప్రజా జ్యోతి):** ఆపదలో ఉన్నవారికి ఆదుకొంటూ అడిగేవారికి లేదు అనకుండా సహాయం చేస్తూ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి తన మంచి మనసు చాటుకున్నారు. దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడు ముందుండే విజయ చందర్ రెడ్డి మరోసారి తన దైవభక్తిని చాటుకున్నారు. సంగెం మండలంలోని తూర్పు తండా లో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయానికి శుక్రవారం తమవంతు సహకారంగా 5వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలవాటు చేసుకోవాలని సూచించారు. దేవాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, తప్పకుండా తన వంతు సహాయ సహకారాలను ఆలయాల నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. దేవుడి ఆశీస్సులతో మానసిక ప్రశాంతతతో ప్రతి ఒక్కరు సుఖవంతమైన జీవితాన్ని గడపాలని ఆయన అకంక్షించారు. హనుమాన్ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు బానోతు సుమన్ నాయక్, కిషన్ నాయక్, బానోతు ఓంకార్, గూగులోతు బిచ్చ తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదులను అధికారానికి దూరం పెట్టాలి

* లౌకిక ప్రజాస్వామ్య వాదులను గెలిపించాలి..
* కేవీపీఎస్ మండల విస్తృతస్థాయి సమావేశంలో: రాష్ట్ర ప్రధాన కార్యదర్శిస్కైలాబ్ బాబు




**మరిపెడ,ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి)** మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాదులను అధికారానికి దూరం పెట్టాలని వారిని ఓడించడమే సామాజిక శక్తులకు కర్తవ్యంగా పని చేయాలని, కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలో స్థానిక ఫంక్షన్ హాల్ లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో సార్వత్రిక ఎన్నికలు సామాజిక శక్తుల కర్తవ్యం అనే అంశంపై విస్తృత స్థాయి సమావేశం మండల అధ్యక్షులు తప్పట్ల విజయ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికలలో మనుస్మృతి శక్తులకు రాజ్యాంగ శక్తులకు మధ్య ప్రధాన పోటీ నెలకొని ఉందని మనుస్మృతి వారసురాలుగా ఉన్న బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించడం ద్వారా రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు.

బిజెపి 10 ఏళ్ల పాలనలో దళితులపై 300 రేట్లు దాడులు పెరిగాయన్నారు బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులు మహిళలకు ఏమాత్రం రక్షణ లేకుండా పోయిందని, అన్ని రంగాల్లో దేశాన్ని అట్టడుగుకు చేర్చిన బిజెపి విధానాలు దేశ సమైక్యతకు విఘాతం కలిగిస్తాయని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం ద్వారా రిజర్వేషన్లు లేకుండా చేయాలని బిజెపి సర్కార్ యోచిస్తుందని తద్వారా సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తుందని విమర్శించారు. 2018 సంవత్సరంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అత్యాచార నిరోధక చట్టంను నీరు గార్చే కుట్రలు కుతంత్రాలు బిజెపి చేసిందన్నారు. దానికి వ్యతిరేకంగా తీవ్రమైన ప్రతిఘటన రావడంతో తోకముడిచిందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పుడల్లా రాజ్యాంగానికిప్రమాదగంటికలు మోగుతాయని పేర్కొన్నారు. మనుస్మృతి చాందస భావాలను దేశంలో పెంచి పోషిస్తూ రాజ్యాంగ రద్దుకు కుట్ర చేస్తుందన్నారు. ఇప్పటికే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పనికి రాదని పలుమార్లు ఆర్ ఎస్ ఎస్ బీజేపీ లు ప్రకటించయన్నారు. బిజెపి 400 సీట్లు సాధిస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని కర్ణాటక బీజేపీ చెప్పడాన్ని సామాజిక శక్తులు గుర్తుపెట్టుకోవాలన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టడం రాజకీయాల్లోకి మతాన్ని దేవుడిని తీసుకొచ్చి మెజారిటీ ప్రజల ఓటు బ్యాంకును కబ్జా చేయాలని బిజెపి చూస్తుందన్నారు. విద్యా ఉపాధి వైద్యం వంటి ప్రజల మౌలిక అవసరాలను మరుగున పెట్టి మత ఉద్రిక్తతలు అభద్రతల చుట్టూ దేశాన్ని నడిపిస్తుందన్నారు. రాష్ట్రపతి ద్రౌపతి మురుమును ఓ గిరిజన మహిళ కాబట్టే నూతన పార్లమెంటు భవనం ,రామ మందిరం ప్రారంభానికి ఆమెను బీజేపీ అనర్హురాలుగా ప్రకటించిందని ఇది చాలా దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. రాజ్యాంగబద్ధంగా పరిపాలించాల్సిన బిజెపి పాలకులు మనుస్మృతి అడుగుజాడల్లో ప్రయాణిస్తున్నారని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మాట ఏమైందని ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. స్విస్ బ్యాంకు లోని నల్లధనం వెలికి తీసి ప్రతి పౌరుడికి 15 లక్షల రూపాయలు ఇస్తామన్న మాట పదేళ్లలో ఎందుకు సాకారం చేయలేదని విమర్శించారు.

ఏ పార్టీలో ఉన్న వాళ్ళందరూ ఆ పార్టీలోనే ఉంటూ బిజెపికి ఓటు వేయాలని మందకృష్ణ మాదిగ వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. బిజెపికి ఎందుకు ఓటు వేయాలో మందకృష్ణ మాదిగ వైఖరి చెప్పాలన్నారు. దళితులపై దాడులు దౌర్జన్యాలు పెరిగినందుకా..? రిజర్వేషన్లను రద్దు చేయడానికి కుట్రలు చేస్తున్నందుకా..? ప్రభుత్వ రంగ సంస్థలు అమ్ముతున్నందుకా? దేశంలో నిరుద్యోగాన్ని పెంచినందుకా..? ఎలక్ట్రాన్ బాండ్స్ పేరిట బిజెపి ఖజానా నింపినందుకా.. ?మందకృష్ణ మాదిగ బదులు ఇవ్వాలన్నారు. గొర్రె కసాయి వాడిని నమ్మినట్లుగా మందకృష్ణ మాదిగ నరేంద్ర మోడీని నమ్ముతూ అవకాశవాదంగా మాదిగల ఓట్లను బిజెపికి రాబట్టే ఒక పావుగా మారాడని చెప్పారు. అట్టడుగు పేదలైన మాదిగలు ఎట్టి పరిస్థితులలో బిజెపికి ఓటు వేయొద్దన్నారు. బిజెపిని ఓడించడం ద్వారా రాజ్యాంగాన్ని రక్షించుకోవడం, రిజర్వేషన్లు పరిరక్షించుకోవడం దేశ సమైక్యతను చాటాలన్నారు. అనేక సామాజిక ప్రజా ఉద్యమాలకు విరోచిత వీర తెలంగాణ సాయుధ పోరాటానికి పురిటి గడ్డ అయిన తెలంగాణ లాంటి గడ్డపైన మనువాద మతోన్మాదుల ఆటలను సాగనివ్వకుండా చూడాలన్నారు. రాజ్యాంగ రక్షకులుగా దేశభక్తులుగా బిజెపి ఓటమి కోసం కృషి చేయాలని చెప్పారు.

400 పార్లమెంటు సీట్లు గెలుస్తామని బిజెపి మైండ్ గేమ్ ఆడుతుందని నార్త్ ఇండియాలో బిజెపికి ఎదురుగాలి వీస్తుందని బిజెపి వ్యతిరేక శక్తులు ఇండియా కూటమి ఐక్యంగా ముందుకు సాగుతున్నదాని చెప్పారు. బిజెపి ఓటమి భయంతోనే మూడు రాష్ట్రాల్లో పార్లమెంటు సీట్లకి పోటీకి పెట్టలేదని చెప్పారు. బిజెపిని ఓడించడమే లౌకిక ప్రజాస్వామ్యక శక్తులు ఐక్యం కావాలని కోరారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య, మండల అధ్యక్షులు తప్పట్ల విజయ్, భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, కెవిపిఎస్ మాజీ జిల్లా నాయకులు పాల్వాయి దుర్గయ్య, నాయకులు గంగుల వెంకటేష్, బాష్పంగు వికాస్, చర్మకారుల సంఘం మండల అధ్యక్షులు బాష్పంగి భిక్షం, వడ్లకొండ ఉప్పలయ్య, అనపర్తి ఉపేందర్, చింత వెంకటేష్, దాసరి వెంకన్న, కందుకూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చెందిన భారత్ మోడీతోనే సాధ్యం

-బానోతు కృష్ణ నాయక్ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు



**మహబూబాబాద్, ఏప్రిల్ 19( ప్రజా జ్యోతి):** మహబూబాబాద్ పార్లమెంట్ పరిధి మరిపెడ పట్టణ కేంద్రంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బుల్లెట్ కృష్ణ నాయక్ ఆధ్వ ర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బీజేపీ ఎంపీ అ భ్యర్థి ప్రో. సీతారామ్ నాయక్ గారి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కృష్ణ నాయక్ ఓటర్లను కోరారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మోడీతోనే భారత దేశం అభివృద్ధి చెందుతుందని కోరారు ఇం టింటికి వెళ్ళి ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భూ క్యా లింగం సీనియర్ నాయకులు కాంతమ్మ జనార్దన్ పట్టణ ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్. హుస్సేన్ నాయక్ పట్టణ ఉప అధ్యక్షులు జగన్ నాయక్ బూత్ అధ్యక్షులు వెంకటేష్ పులి శ్రీను సాగర్ రవీందర్ రఘు బూత్ కార్యదర్శి ఉదయ్ నాయక్ బీజేవైఎం నాయకులు నాగ వెంకటేష్ నాయక్ శ్రీధర్ పండు రాజేష్ పాల్గొన్నారు

## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు పుష్పగుచ్చం అందజేత



**శాయంపేట ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి:** గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శు లను హనుమకొండ జిల్లా శాయంపేట నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నికైన సందర్భంగా అధ్యక్షులు కాళేశ్వరం నర్సయ్య, కార్యదర్శి రంగు శ్రీధర్ గురువారం మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ అధ్యక్షు లు వేముల నాగరాజు, బొల్లారం ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య లను నూతన శాయంపేట ప్రెస్ క్లబ్ కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లా డుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అందరూ కలిసి సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ఉపాధ్యక్షులు బొడిగె శ్రీను, టి యు డబ్ల్యూ జె (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులు గన్ను సంతోష్ కుమార్, శాయంపేట ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు కొమ్ముల సతీష్ కుమార్ బలిజె వేణురావు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గా బలరాం నాయక్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి ):** మహబూబాబాద్ లోక్ సభ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక.బలరాం నాయక్ నామినేషన్ దాఖలు వేశా రు.అతనితో మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుపార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో ఘనంగా అన్యువల్ డే



**కొడకండ్ల / జనగామ, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి) :** మండలంలోని మొండ్రాయి గ్రామ పంచా యతీ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం అన్యువల్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సరళ, అంగన్వాడీ టీచర్లు ఎండి. తహా రభి, పి. రజిత, ఆయాలు పీ. కొండమ్మ, పి. ఉపేంద్ర, ఏఎన్ఎం కళ్యాణి, ఆశాలు పి. బాయమ్మ, ఎం. ప్రమీల, కార్యదర్శి మధు, తల్లులు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట కాంగ్రెస్ పార్టీకి కంచుకోట

* జనజాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి ):** మహబూబాబాద్ జిల్లాలో ఎన్టీఆర్ స్టేడియం లో జరిగిన జన జాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ..ప్రాంతంలో పదిసంవత్సరాలుగా కారు గుర్తోల్లే అధికారంలో ఉన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరి తెచ్చింద్రా అంటే తేలేదని ఎద్దేవా చేశారు.ఢిల్లీలో ఉండే మోడి ఫాంహౌజ్ లో ఉన్న కేడీ ఇద్దరిని బండకేసి కొట్టాలి అన్నారు. ఆకవితైనా ఈ..కవితైనా మోడీకి అనుకూలంగా చేయెత్తినోల్లే కదా. తండ్రిని ఇంటికి పంపింద్రు.. బిడ్డను కూడా ఇంటికి పంపాలేఅని అయన అన్నారు ఈకార్యక్రమంలో మంత్రులు సీతక్క పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాలకూర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గిరిజన కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

* ప్రజ్వల ప్రతినిధి ఎస్కే గౌస్,



**శాయంపేట ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి :** రైతులందరూ తమకు ఉన్న భూములను భూ సార పరీక్షలు చేయిం చుకొని వాటి ఆధారం గా ఎరువులను వాడాల ని ప్రజ్వల్ ప్రతినిధి ఎస్కే గౌస్ అన్నారు. మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో ప్రజ్వల్ ఎఫ్ పి సి ఎల్ ఆధ్వర్యంలో బి సి ఐ రైతులకు భూసార అభివృద్ధి గురించి మరియు నేల పునరుత్పాదక వ్యవసాయ పద్ధతుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులందరూ వ్యవసాయ భూముల్లో నిరంతరం పోషకాలను అందించాలన్నారు. సేంద్రియ ఖర్బనం తక్కువగా ఉండడం మూలాన దిగుబడులు సరిగా రాక ఎరువుల ఖర్చులు మరియు పెట్టుబడి ఖర్చులు పెరిగి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని వివరించారు. విశ రసాయన ఎరువులు పురుగు మందులను అత్యధికంగ వాడటం మూలన సారవంతమైన నేల క్షీణించి చౌడు నేలలుగా మారుతున్నాయని వ్యవసాయ భూముల్లో తిరిగి పునర్జీవం వచ్చి తిరిగి సారవంతమైన భూములుగా మారుటకు గాను రైతులు పచ్చి రొట్టె ఎరువులు కంపోస్టు సేంద్రియ ఎరువులు పప్పు జాతి పంటలు అంతర పంటలు చెరువు మట్టి పశువుల పెంట పశువుల మందులు కోడి ఎరువు పంట పొలాల్లో వేసుకొని నెలలో సేంద్రియ కర్భణాన్ని పెంచుకోవాలని నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వివరించారు.ప్రజ్వల్ సంస్థ వారు అందిస్తున్న సిటీ కంపోస్టును రైతులు వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు బోనెపల్లి రాజిరెడ్డి గారు వైద్యుల సమ్మిరెడ్డి గారు సంజీవరెడ్డి గారు పింగిలి రాజిరెడ్డి ఎలమంచి ఆదిరెడ్డి లోకల్ బోయిన కుమారస్వామి చిలువేరు మల్లేశం ప్రజ్వల్ సంస్థ క్షేత్ర సిబ్బంది తరాల తిరుపతి పోతు సునీల్ పల్నాటి రాంబాబు పోరండ్ల భానుమతి బైకని ప్రశాంత్ మోటే మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## టీజీ సెట్ 5వ తరగతి ప్రవేశ ఫలితాలలో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**కొడకండ్ల / జనగామ, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలలో 5వ తరగతి ప్రవేశాలకు నిర్వహించిన టీజీ సెట్ 5వ తరగతి ప్రవేశ పరీక్ష మొదటి విడత ఫలితాలు శుక్రవారం వెల్లడించగా మండల కేంద్రంలోని హరిజనవాడలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. పాఠశాలలో చదువుతున్న ఏడుగురు విద్యార్థిని విద్యార్థులు ప్రవేశ పరీక్షలో సీట్లు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దోర్ణం ప్రభాకర్ తెలిపారు. కొడకండ్ల టిఎస్ ఆర్ఎస్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో ఐదుగురు అమ్మాయిలు, మొండ్రాయి మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఒక అమ్మాయి, జనగామ మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఒక అబ్బాయి సీటు సాధించినట్లు తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు అందె వైష్ణవి, అందె జెస్సిక, మైలపాక దీపిక, బైరపాక రుతిక, చెరుకు శివాని, చింతకుంట్ల సిద్ధిక, ములకలపల్లి వివేక్ లు సీట్లు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం



**తొగుట ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):** అనారోగ్యంతో మరణించిన మండలంలోని ఎల్ బంజేరుపల్లికు చెందిన సాకలి పోచయ్య (70) కుటుంబానికి అండగా ఉంటామని దౌల్తాబాద్ మండలం దొమ్మాట ఎంపీటీసీ గన్నమనేని లక్ష్మీ మోహన్ రావు అన్నారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న పోచయ్య శుక్రవారం వేకువజామున మరణించడం చాలా బాధాకరం అని తెలిపారు. ఈ సందర్భంగా పోచయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.4000 వేల ఆర్థిక సహాయం అలాగే 50 కిలోల బియ్యం అందజేసారు.వారితో పాటు దొమ్మాట బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సల్ల స్వామి, నాయకులు మంతూరి రమేష్, మల్లేశం,పడిగ రాజు, నాగరాజు,కురుమ బీరయ్య తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిక

**తొగుట ఏప్రిల్ 19( ప్రజా జ్యోతి):** మెదక్ ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తొగుట మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మాజీ సర్పంచ్ సిలువేరి రాంరెడ్డి. మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కుంభాల శీను. ఎంపీటీసీ మాస్టి సుమలత కనకయ్య ముదిరాజ్ పన్యాల ఎల్లారెడ్డి.బిజెపి సీనియర్ నాయకుడు గడిల లక్ష్మిరెడ్డి. ఎల్లయ్య. బి ఆర్ఎస్ నాయకులు నీల ఆంజనేయులు.ప్రభాకర్ రవీందర్ రెడ్డి.నిరీటి యదయ్య .నిల. రాములు ముదిరాజ్.బి మల్లేశం గౌడ్.యెన్నం సిద్దరెడ్డి. భూపతి రెడ్డి. బిక్షపతి దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో.మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ చేసిన అరాచకాలు చూసి పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభసూచకం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హనుమంత రావు డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి.సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజాల హరి కృష్ణ. తదితరులు పాల్గొన్నారు



## నూతన చికెన్ సెంటర్ ను ప్రారంభించిన మున్సిపాలిటీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్

**యాదాద్రి జిల్లా యువ నాయకులు ఎల్యాస్ అహ్మద్**

భువనగిరి,ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి)
భువనగిరి పట్టణంలోని 29వ వార్డు ఇస్లాంపూరాలో ఎండీ నవాల్ కు చెందిన నూతన చికెన్ సెంటర్,ప్రారంభించిన మున్సిపాలిటీ చైర్మన్ పోతం శెట్టి వెంకటేష్,యాదాద్రి



భువనగిరి జిల్లా యువ నాయకుడు ఎల్యాస్ అహ్మద్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశుభ్రత పాటించి లాభాలు చూడకుండా వినియోగదారులకు నాణ్యమైన చికెన్ అందిం చాలని అన్నారు.అదే విధంగా యువత బిజినెస్ రంగం లో రానించాలని వారికి మా పూర్తి సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్ సల్మాన్, బురాన్,ఆమెర్,వాజీద్ మోసిన్,కబీర్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు వేగవంతం చేయాలి.

**రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం.**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి):
భద్రాచలం పర్యటన తిరుగు ప్రయాణంలో భాగంగా గురువారం సాయంత్రం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు తో కలసి అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతి పై సమీక్షించారు.ఈ



సందర్భంగా విద్యా శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి బుర్ర వెంకటేశం మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలు నేపద్యంలో ఎన్నికల కమిషన్ విద్యాశాఖ ద్వారా జరిగే అమ్మ ఆదర్శ పాఠశాల పనులకు మినహాయింపు ఇచ్చిందని జిల్లాలో జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మంజూరైన 536 పాఠశాలలో 59 పాఠశాలల్లో పనులు పూర్తి అయ్యాయని మిగిలిన 337 పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని వివరించారు.

## లక్కపురుగుల బెడద తప్పించాలంటూ ఎఫ్ సి ఐ అధికారులకు కాలనీ వాసుల వినతి

మిర్యాలగూడ, ఏప్రిల్ 19, ( ప్రజా జ్యోతి ):
మిర్యాలగూడ పట్టణంలోని ఎఫ్ సి ఐ గోడౌన్ ల నుండి పెద్ద ఎత్తున విస్తరిస్తున్న లక్కపురుగుల బెడద నుండి కాపాడే చర్యలు చేపట్టాలంటూ సమీప కాలనీలవాసులు శుక్రవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎఫ్ సి ఐ అధికారులకు వినతి చేశారు. ఎఫ్ సి ఐ గోడౌన్ లలో భారీ ఎత్తున ధాన్యం నిలువలు ఉండటంతో భారీ ఎత్తున లక్క పురుగులు వృద్ధి చెంది పరిసర కాలనీలైన ప్రకాష్ నగర్, ఉమ్మడి బాపూజీ నగర్ కాలనీ వాసులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. నీటిలో, ఆహార పదార్థాల పైన చేరి కలుషితం చేస్తున్నాయని, చెవుల్లో, ముక్కులో దూరి నానా




ఇబ్బందులు పెడుతున్నాయని వాపోయారు. వీటితోపాటు ఎఫ్ సి ఐ గోడౌన్ పరిసర ప్రాంతాలు, ప్రహరీ గోడల వెంట పరిశుభ్రంగా లేకపోవడం, విపరీతంగా చెట్లు పెరగడంతో తేళ్ళు,పాములు లాంటి విష కీటకాలు, విపరీతంగా కోతులు చేరి కాలనీవాసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎఫ్ సి ఐ గోడౌన్ పరిసరాలను శుభ్రంగా చేయడంతో పాటు, లక్క పురుగుల నివారణకు చర్యలు చేపట్టాలని వినతి చేశారు. ఎఫ్ సి ఐ అధికారులు సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొమ్మన నాగలక్ష్మి, దేశిడి శేఖర్ రెడ్డి,పాతూరి శ్రీనివాసరావు, మంగ్యా నాయక్, పాతూరి శరత్, భూపతి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## లక్ష - లక్ష్యం టార్గెట్లో కోదాడ డిపో అగ్రస్థానంలో ఉండాలి

కోదాడ టౌన్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)
లక్షే- లక్ష్యం టార్గెట్ లో కోదాడ డిపో రాష్ట్రంలో అగ్ర స్థానంలో ఉండాలని కోదాడ డిపో మేనేజర్ హర్ష అన్నారు. శుక్రవారం కోదాడ డిపో లో గేట్ మీటింగ్ నిర్వహించి మాట్లాడారు.ప్రతి రోజు అదనంగా లక్ష ఆదాయం పొందే విధంగా కృషి చేయాలన్నారు.ఈ చాలెంజ్ ఉగాది2024 నుండి వచ్చే 2025 ఉగాది వరకు వుంటుందన్నారు. అనంతరం ఛాలెంజ్ జెండా ఆవిష్కరణ చేసారు.ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ మేనేజర్ పి నాగశ్రీ,రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు.



# జంక్షన్,గ్రామాల వద్ద సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు.

## అండర్ పాసేజ్ లు ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలి.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి):
జాతీయ రహదారుల భద్రత సంస్థ,జి ఎం ఆర్ సంస్థ అధికారులకు సూచించిన జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే.రోడ్డు భద్రత,ప్రమాదాల నివారణకు భాగంగా సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయం నందు ఎస్పి రాహుల్ హెగ్డే జాతీయ రహదారుల భద్రత సంస్థ,జి ఎం ఆర్ సంస్థ,ఎన్ హెచ్ 65 కలిగిన సర్కిల్ ఇన్స్పెక్టర్స్,ఎస్ ఐ లతో రోడ్డు భద్రత సమావేశం నిర్వహించడం జరిగినది. ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో సుమారు 80 కిలోమీటర్లు విస్తరించి ఉన్నది,ఈ మార్గం వాణిజ్య రవాణా పరంగా,ఇతర రాష్ట్రాలు కలుపుతూ,పండుగల సమయంలో హైదరాబాద్-విజయవాడ ప్రయాణాలు,దురాజ్ పల్లి జాతర,గ్రామాల్లో వ్యవసాయ పనులు ఇలా నిత్యం రద్దీగా ఉంటుంది ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి చాలా మంది మృత్యువాత పడుతున్నారు అని ఎస్పి తెలిపినారు.ఈ మార్గంలో లోపాలను గుర్తించడం జరిగినదని అన్నారు.ఇంజనీరింగ్ లోపాలు ఉన్నాయి,ఎక్కడపడితే అక్కడ రోడ్డు మధ్యలో మార్గాలు తెరిచారు,గ్రామాల నుండి వచ్చే లింక్ రోడ్లు చాలా ప్రమాదకరంగా ఉన్నాయి,సర్వీస్ రోడ్లు పూర్తి అవ్వలేదు,గ్రామాల వద్ద సూచిక బోర్డ్స్ పై అవగహన లోపం ఉన్నది,చాలా జంక్షన్ ల వద్ద ఫ్లై ఓవర్స్ అవసరం ఉన్నది,పాసెజ్ లు హైట్ కూడా తక్కువ ఉండడం వల్ల పెద్ద వాహనాలు వెళ్ళడం లేదు,ఎస్ హెచ్ కు ఎక్కే వద్ద గ్రామీణ రోడ్లు సైరైన లెవల్ లేవు,అవసరమైన చోట సైన్ బోర్డ్ ఏర్పాటు తక్కువగా,సెంట్రల్ లైటింగ్ కూడా తక్కువగా ఉన్నది ఇలాంటి లోపాలు ఉన్నాయి అని వీటిని ఎన్ హెచ్ ఎ ఐ,జి ఎం ఆర్ అధికారులు సమన్వయంతో పని చేసి లోపాలను త్వరగా సవరించడానికి కృషి చేయాలని కోరినారు.రోడ్డు ప్రమాదాల నివారణలో అందరం సమన్వయంతో పని చేసి లోపాలను సవరించి రోడ్డు నియమ నిభ%శీ%దనలపై ప్రజలకు,వాహనదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు.సరికొత్త ప్రణాళికతో రోడ్డు ప్రమాదాలను తగ్గించాలి,మరణాలు సంభవించకుండా చూడడం ప్రాథమిక బాధ్యత,విధి అని ఆదేశించారు.ప్రజలు,వాహనదారులు పాసేజ్ లను,అండర్ పాస్ లను సక్రమంగా వినియోగించుకోవాలి,ఎక్కడపడితే అక్కడ వాహనాలు రోడ్లు దాటించవద్దు,రాంగ్ రూట్ లో వాహనాలు నడపవద్దు అని కోరినారు.ఎన్ హెచ్ ఎ ఐ,జి ఎం ఆర్ అధికారులు మాట్లాడుతూ ఎన్ హెచ్ 65 పై ఇప్పటికే చాలా జంక్షన్,బ్లాక్ స్పాట్స్ వద్ద ఇంజనీరింగ్ లోపాలను సవరిస్తున్నాము,పాసెజ్ లు,సర్వీస్ రోడ్లు,ఫ్లై ఓవర్ ల నిర్మాణం కోసం చర్యలు తీసుకున్నాము అని అన్నారు.త్వరలో అన్ని లోపాలను సవరిస్తాము,సెంట్రల్ లైటింగ్ పెంచుతాయి అని



తెలిపినారు.ఈ సమావేశం నందు అదనపు ఎస్పి నాగేశ్వరరావు,ట్రైనీ ఐపిఎస్ రాజేష్ మీనా,ఎన్ హెచ్ 65 టెక్నికల్ మేనేజర్ రాదేశ్యాం షైని,ఎన్ హెచ్ ఎ ఐ జనరల మేనేజర్ శ్రీకాంత్,జి ఎం ఆర్ అధికారులు మాల్యాద్రి నాయుడు,నాగకృష్ణ,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీరరాఘవులు,డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి,సర్కిల్ ఇన్స్పెక్టర్ లు రాజశేఖర్,రామకృష్ణా రెడ్డి,రజిత రెడ్డి,రాము,చివ్వేంల, మునగాల,కోదాడ రూరల్ ఎస్ ఐ లు,ట్రాఫిక్ ఎస్ ఐ లు,జిల్లా రోడ్డు సేఫ్టీ బ్యూరో ఎస్ ఐ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల నేత క్యామ మల్లేష్

- **పాలన చేయమంటే తప్పించుకుని తిరుగుతున్న దద్దమ్మ రేవంత్**
- **కెసిఆర్ బస్సు యాత్రతో వార్ వన్ సైడ్**
- **ప్రశ్నించే గొంతుకలను గెలిపించండి**
- **ఎంపీ అభ్యర్థి క్యామా మల్లేష్ రోడ్ షోలో పాల్గొన్న మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి**

తుంగతుర్తి నియోజకవర్గం జాజిరెడ్డిగూడెం ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)
వివాదరహితుడు, సౌమ్యుడు,భువనగిరిలో పోటీ నిర్మలమైన మనసు గల బలహీన వర్గాల నేత అయినా భువనగిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ కామ మల్లేష్ ను రానున్న పార్లమెంటు ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకను పార్లమెంటుకు పంపాలని మాజీ ఎమ్మెల్యే



మంత్రి సూర్యపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి కోరారు. ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ నేతృత్వంలో అభ్యర్థి క్యామ మల్లేష్ ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రి సూర్యపేట జిల్లా ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, నియోజకవర్గ ఇన్చార్జ్ బూడిద బిక్షమయ్య గౌడ్, జడ్పీ చైర్మన్ లు గుజ్జ దీపిక యుగంధర్ రావు, సందీప్ రెడ్డిలతో కలిసి అర్వపల్లి లోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోకు బిఆర్ఎస్ శ్రేణులు భారీగా హాజరైనందున అర్వపల్లి వీధులన్నీ గులాబీమయం అయ్యాయి. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి యమ మల్లేష్ మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తనకు ఎంపీ టికెట్ కేటాయించారని అన్నారు. కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేపట్టి పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించి తనను పార్లమెంటుకు పంపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ ప్రయోజనాల కోసం పనిచేసే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని, మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని చెప్పారు. కాంగ్రెస్ అక్రమ కేసులకు భయపడేది లేదని, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని తెలిపారు. తెలంగాణ ఉన్నంత కాలం, భూమి ఉన్నంత కాలం గులాబీ జెండా ఉంటుందన్నారు.
ఏ సర్వే చూసినా ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీకి అనూహ్యంగా మద్దతు పెరిగిందని జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు..10 సీట్లు గెలుస్తుందని అన్నారు...పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ లో తన్నులాటాలు ఎక్కువై ఒకరినొకరు గుద్దుకుంటారని, వాళ్లకు వల్లే వెన్నుపోటు పొడుచుకుంటారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ లేకుండా చేయడం ఎవ్వరి తరం కాదని, చంద్రబాబు లాంటి రకాసులను తన్ని తరిమేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని అన్నారు.పాలన చేయమంటే తప్పించుకొని తిరుగుతున్న దద్దమ్మ రేవంత్ అని అన్నారు.కేసీఆర్ బస్ యాత్రలతో వార్ వన్ సైడ్ అవుతుందని అన్నారు..రాష్ట్రంలో ఎక్కడికి



వెళ్లినా కరువు తాండవం చేస్తున్నదని, నీళ్లు ఇవ్వమంటే కాంగ్రెస్ నాయకులు తప్పించుకు తిరిగుతున్నారని అన్నారు..యెదుల్లాంటి నాయకులకు కేసీఆర్ టికెట్లు ఇచ్చారని, ప్రజల్లో స్పందన చూస్తుంటే సంతోషం గా ఉందని అన్నారు.మాస్ లిడర్,బలహీన వర్గాల నాయకుడు క్యామ మల్లేష్ నిర్మలమైన మనస్సు గలవారని, అందరిని అక్కున చేర్చుకొని ఆదరిస్తారని అలాంటి నాయకున్ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని జగదీష్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, మండల అధ్యక్షులు గుండ గాని సోమేష్, నాయకులు మారిపెద్ది శ్రీనివాస్, ఎస్ ఏ రజాక్, రామలింగయ్య, తోపాటు వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోదాడ టౌన్ ఏప్రిల్ 19( ప్రజా జ్యోతి)
కోదాడ మండల పరిధిలోని 33/11కేవి నల్లబండ గూడెం, తొగర్రాయి,సబ్ స్టేషన్ పరిధిలో,అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు నరికివేత, మరమత్తుల కారణంగా రేపు శనివారం ఉదయం 8గంటల నుండి 11 గంటల వరకు రిక్విస్పిడర్ పరిధిలో ఇండస్ట్రీస్ కు రామాపురం క్రాస్రోడ్డు,రెడ్లకుంట ఏజియల్ ఫీడర్స్ లో కోదాడ టౌన్ ఫోర్ ఫీడర్ పరిధిలో అశోక్ నగరర్ ల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ రూరల్ ఏఈ ఆర్ శ్రీనివాసరావుట్ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పైన తెలిపిన వినియోగదారులు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ గా నాగారం శంకర్ నియామకం

భువనగిరి,ఏప్రిల్ 1 (ప్రజాజ్యోతి)
ఎస్సి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నాగరిగారి ప్రీతం భువనగిరి యాదాద్రి జిల్లా భువనగిరి, పట్టణానికి చెందిన నాగారం శంకర్ ను,భువనగిరి పార్లమెంట్,ఇన్చార్జిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ఈసందర్భంగా నూతనంగా పార్లమెంట్ ఇంచార్జ్ గా ఎన్నికైన నాగారం శంకర్ మాట్లాడుతూ,రానున్న పార్లమెంట్,ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం లో ఎస్సీ మరియు,ఎస్సీ ఉపకులాలతో పాటు,బడుగు బలహీనవర్గాల ప్రజలందరినీ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే విధంగా కృషి చేస్తానని అన్నారు.అదే విధంగా పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు.అలాగే నా నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి మున్సిపాలిటీ చైర్మన్ పోతం శెట్టి వెంకటేష్ కు మరియు నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



## వడదెబ్బకు గుర్తు తెలియని వ్యక్తి మృతి

నార్కట్ పల్లి ఏప్రిల్ 19( ప్రజా జ్యోతి)
గుర్తుతెలియని వ్యక్తి వడదెబ్బకు గురై మృతి చెందాడు. శుక్రవారం



శివారులోని ప్లాట్ లో సుమారుగా 60- 68 సంవత్సరాల గుర్తుతెలియని వ్యక్తి ఎండ తీవ్రతకు తట్టుకోలేక వడదెబ్బకు గురై మృతి చెందాడు. గ్రామపంచాయతీ కార్యదర్శి సుభాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎన్ .అంతిరెడ్డి తెలిపారు.

## ఈ నెల 22న జిల్లాస్థాయి యూత్ మెన్ అండ్ ఉమెన్ బాక్సింగ్ క్రీడలకు ఎంపిక

మిర్యాలగూడ, ఏప్రిల్ 19, ( ప్రజా జ్యోతి ): నల్లగొండ జిల్లా స్థాయి యూత్ మెన్ అండ్ ఉమెన్ బాక్సింగ్ ఛాంపియన్ క్రీడలకు ఈనెల 22న మిర్యాలగూడ పట్టణంలో ఎంపికలు జరుగుతాయని బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కోచ్ ఇ.రవీందర్ గౌడ్ శుక్రవారం తెలిపారు.మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక రాజీవ్ గాంధీ స్టేడియంలో నెలకొన్న బాక్సింగ్ హాల్లో నిర్వహించే ఎంపిక పోటీలలో 2006-07 సంవత్సరాలలో జన్మించిన పాల్గొనుటకు అర్హులని తెలిపారు. జిల్లా సెలక్షన్స్ లో ఎంపికైన వారు ఈనెల 26, 27వ తారీకులలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో రాష్ట్రస్థాయి యూత్ మెన్ అండ్ ఉమెన్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనటానికి అవకాశముంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు బాక్సింగ్ కోచ్ రవీందర్ గౌడ్ సెల్ నెంబర్ 9959196986 ను సంప్రదించవలసినదిగా కోరారు.

## ఘనంగా అంగన్వాడి వార్షికోత్సవ వేడుకలు.

రామన్నపేట ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి.
హరామన్నపేట, ఏప్రిల్ 19 మండల కేంద్రంలోని జనంపెల్లి గ్రామంలో అంగన్వాడి 1, 2 కేంద్రాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాల్యంలో చిన్నారులకు అందజేయాల్సిన పౌష్టికాహారం గురించి అంగన్వాడి టీచర్ జి. లక్ష్మి



వివరించారు. అలాగే విద్యార్థులకు ప్రీస్కూల్, అసైన్మెంట్ అంశాలపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని, అంగన్వాడి కేంద్రాలు మానసికంగా, శారీరకంగా ఎదగడానికి పిల్లలకు పౌష్టికాహారం అందిస్తామని తెలిపారు. అంగన్వాడి సేవలనుహా వినియోగించుకోవాలనిహాపిల్లల తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు సందీప్, వసంత ఆయాలు సత్తమ్మ, స్వప్న మరియు పిల్లల తల్లిదండ్రులుహాతదితరులు పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోలు లో అవకతవకలు పాల్పడితే చట్టపరమైన చర్య

కోదాడ టౌన్ ఏప్రిల్ 19( ప్రజా జ్యోతి)
ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవకతవకలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోదాడ మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని నల్లబండ గూడెం, రెడ్లకుంట, తమ్మరబండ పాలెం లో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు, ఎగుమతి వివరాల రిజిస్టర్ ను పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి ప్రమాణాల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తేవాలని సూచించారు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవస్థాధికారి పాలెం రజనీ, వ్యవసాయ విస్తరణ అధికారులు ఆఫ్రిన్, ఝాన్సి, కొనుగోలు నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

### హెూమ్ ఓటింగ్ నిర్వహణపై
## అధికారులకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి
### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 19.** హెూమ్ ఓటింగ్ నిర్వహణపై పై పోలింగ్ అధికారులకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో హెూమ్ ఓటింగ్ పోలింగ్ బృందాలు, మైక్రో అబ్జర్వర్లకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతూ భారత ఎన్నికల కమీషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, దివ్యంగులకు, అత్యవసర పౌర సేవలలో నిమగ్నమైన వారికీ కల్పించిందని అన్నారు. సాధారణ పోలింగ్ తేదికి ముందుగానే ఈ ప్రక్రియ పూర్తవుతుందని అన్నారు. ఫారం-12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ఓటర్లు తప్పనిసరిగా బ్యాలెట్ ద్వారానే ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటరు జాబితాలో వారి పేరును రెడ్ పెన్ తో మార్క్ చేయబడుతుందని, పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయడానికి అవకాశం ఉండదని స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ లో పోటీ చేసే అభ్యర్థి పేరు, ఏ పార్టీ కు చెందిన వారు అని మాత్రమే ఉంటుందని, పార్టీ గుర్తు ఉందని, ఎంచుకున్న అభ్యర్థికి ఎదురురుగా రైట్ టిక్ మార్క్ చేయవలసి ఉంటుందని అన్నారు. ఫారం 13-ఏ లో ఓటరు ఇచ్చే ధ్రువీకరణ, పోస్టల్ బ్యాలెట్ పై సంతకం చేయించాలని, గజిటెట్ అధికారి అటెస్ట్ చేయాలనీ అన్నారు. 13-బి ఇన్నర్ ఎన్వలప్ , 13-సి ఓటర్ ఎన్వలప్, 13-డి ఎలక్టర్ సూచనలపై అవగాహన కలిగించారు. రూట్ మ్యాప్ ప్రకారం నిర్ధారిత తేదీలో వీడియో టీమ్, అభ్యర్థి లేదా ఏజెంట్లతో కలిసి ఓటరు గృహాలకు వెళ్లి పారదర్శకంగా ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఆ సమయంలో ఓటరు అందుబాటులో లేకపోతె మరోసారి సందర్శించాలని, సెక్టార్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. గత శాసన సభ ఎన్నికలలో సుమారు 500 మందికి పైగా ఈ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించు కున్నారని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించారని, ఈ దఫా పార్లమెంటు ఎన్నికలలో కూడా ఎలాంటి తప్పిదాలకు అవకాశమివ్వకుండా పూర్తి విశ్వాసంతో ఎన్నికల సంఘం నిబంధనలు, మార్గదర్శకాల మేరకు హెూమ్ ఓటింగ్ ప్రక్రియ విజయవంతం చేయాలని, ఏమైనా సమస్యలు తలెత్తితే పరిష్కారానికి వెంటనే తనకు తెలియజేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీనివాస్, డిఆర్ డిఓ ఎపిడి మురలీకృష్ణ, డీఈఓ రాజు, మత్స్య శాఖ ఎడి వరదా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఆదర్శ పాఠశాలల క్రింద
## మంజూరైన పనులను జూన్ 10లోగా పూర్తి చేయాలి
### - కలెక్టర్ జితేష్ వి పాటిల్





**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 19.** అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద మంజూరైన పనులను జూన్ 10 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులకు సూచించారు. శుక్రవారం రాజంపేట మండలం లోని ఆరెపల్లి ప్రాథమికోన్నత పాఠశాల, ఆరెపల్లి తండా పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాధ్యమైనంత తక్కువ ఖర్చుతో గ్రామా సమాఖ్యల ఆధ్వర్యంలో పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.పాఠశాలలో త్రాగు నీరు,టాయిలెట్స్ వంటి మౌలిక వసతులు, చిన్న చిన్న మర్మమతులను చేపట్టి పూర్తిచేయాలని పాఠశా ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ సుష్మాపై రెడ్డి, ఏఈ ఆనందం, ఎంఈఓ రామస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు లత, తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ల వారీగా ఈవీఎంల తరలింపు
### - కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 19.** జిల్లాకు కేటాయించిన ఈవీఎం లను క్లోస్డ్ కంటైనర్ లో జుక్కల్, యెల్లారెడ్డి నియోజక వర్గాలకు తరలిస్తున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. శుక్రవారం పోలిసు కార్యాలయం సమీపంలోని ఈవీఎం ల తరలింపును రాజకీయ పార్టల ప్రతినిధుల సమక్షంలో చేపట్టారు. ఈనెల 3 న ఇవిఎం ల మొదటి రాండమైజేషన్, ఫస్ట్ లెవల్ చెకప్ పూర్తి చేయగా నియోజక వర్గాలకు వాటి తరలింపును నేడు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈవిఎం యంత్రాలపై అపోహలను తొలగించి, పారదర్శకత తీసుకువచ్చేందుకు ఎన్నికల కమీషన్ ర్యాండమైజేషన్ ప్రక్రియ ప్రారంభించిందని, ఏ ఈవిఎం యంత్రం ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో వెళ్తుందో ఆన్ లైన్ ఎన్నికల కమిషన్ రూపొందించిన సాఫ్ట్ వేర్ మాత్రమే నిర్దేశిస్తుందని, ఎట్టి పరిస్థితుల్లో ఈవీఎం యంత్రాన్ని ఇతరులు కంట్రోల్ చేయడం కుదరదని అన్నారు. జుక్కల్ నియోజక వర్గానికి 318 చొప్పున బ్యాలట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, 357 వివిప్యాట్ లను తరలిస్తున్నామన్నారు. అదేవిధంగా ఎలారెడ్డి నియోగాజక వర్గానికి 337 చొప్పున బ్యాలట్,కంట్రోల్ యూనిట్లను,378 వివిప్యాట్ లను క్లోస్డ్ కంటైనర్ లో తరలిస్తున్నామన్నారు. కామారెడ్డి నియోజక వర్గానికి 33 చొప్పున బ్యాలట్, కంట్రోల్ యూనిట్లు, 372 వివిప్యాట్ లను కేటాయించామని , మరి 199 బ్యాలట్ యూనిట్లు, 147 కంట్రోల్ యూనిట్లు, 71 వివిప్యాట్ లు జిల్లా కేంద్రంలో రిజర్వులో ఉంచుతున్నామన్నారు. ఈ ప్రక్రియను అదనపు కలెక్టర్ చంద్రమోహన్ దగ్గరుండి పర్యవేక్షిస్తూ రాత్రి వరకు ఆయా నియోజక వర్గాలకు గట్టి పోలిసు బందోబస్తు మధ్య తరలించనున్నారు. అక్కడకు చేరుకున్న తరువాత రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాములో భద్రపరుస్తారని కలెక్టర్ తెలిపారు.

### ద్విచక్ర వాహనదారులకు
## ప్రాణగండంగా ఓవర్ లోడ్ వాహనాలు
### - ఓవార్ లోడ్ వాహనాలతో రోడ్ల ధ్వంసం



**(ప్రజాజ్యోతి, నందిపేట్)** నందిపేట్, డొంకేశ్వర్ మండల లోని గోదావరి పరివాహక ప్రాంతాల నుండి వందలాది సంఖ్యలో భారీ వాహనాలలొ నల్ల మట్టిని ఓవార్ లోడ్ నింపి మితిమీరిన వేగంతో నడిపిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నరని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోందని చర్చించు కుంటున్నారు. ఇటీవల నందిపేట్ గ్రామానికి చెందిన వ్యక్తి సి హెచ్ కొండూర్ గ్రామానికి వెళ్తుండగా ఎదురుగా అతివేగంగా వస్తున్న టిప్పరు నుంచి పెద్ద మట్టి ముద్ద పడింది కానీ అదృష్టవసత్తు ఎలాంటి ఇలాంటి అప్పాయం జరగకుండా తృటిలో ప్రమాదం తప్పింది . ఒకవేళ నల్ల మట్టి ముద్ద ద్విచక్ర వాహనము పై పడితే వాహననికి యాక్సిడెంట్ జరిగి యాక్సిడెంట్ జరిగి వాహనదారుని ప్రాణం సైతం పోయే ప్రమాదం ఉంది. రద్దీగా ఉండే మండల కేంద్రంలో సైతం టిప్పర్లు అతివేగంగా ఓవర్టాక్ చేసుకుంటూ పోవడంతో ప్రమాదం సంభవించే ఆస్కారాలు ఉన్నాయని యువకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఈ భారీ వాహనాలతో ఎటువంటి ప్రాణాహాని జరిగ కుండా చర్యలు చేపట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజలు గుర్తు చేస్తున్నారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్ బాధ్యతలు చేపట్టిన గడ్డం ఇందుప్రియ







**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 19.** కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలోని శుక్రవారం ఉదయం 11 గంటలకు పదవి భాద్యతలు చేపట్టిన గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి గ ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ హాజరయ్యారు.వేద పండితుల మంత్రచ్చారాణ మధ్య మున్సిపల్ చైర్మన్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ నూతన చైర్మన్ కు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నేతలు హాజరు అయ్యారు.

## అకాల వర్షంతో తడిసిన ధాన్యం.. ఆందోళనలో రైతులు



**రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 19 :** రెంజల్ మండలంలోని ఆయా గ్రామాలలో అకాల వర్షంతో రావడంతో ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం, వర్షానికి తడిసి పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం సాయంత్రం సమయంలో అకాల వర్షంతో ఈదురు గాలులతో కూడిన వర్షం భారీగా పడడంతో నీలా, సాటాపూర్, రెంజల్, బోర్గం గ్రామాలలో వరిధాన్యాన్ని ఆరబెట్టిన రైతులు అకాల వర్షం భారీగా కురవడంతో శివార్లలో ధాన్యం మొత్తం తడిసి ముద్ద కావడంతో రైతులు ఆందోళన చెందారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధరను అందించాలని రైతులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ గడపగడపకు ప్రచారం ప్రారంభం
### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి లక్ష్మా గౌడ్





**కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి ఏప్రిల్ 19** రామారెడ్డి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, యువజన సంఘాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు,సీనియర్ కార్యకర్తలకు, బూత్ ఇంచార్జ్ లు అందరూ కలిసికట్టుగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ గడపగడపకు ప్రచారం చేయడం సాగింది. కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్ ని భారీ మెజార్టీతో గెలిపించుటకు అందరు కలిసికట్టుగా గడప గడప ప్రచారం చేయుటకై ప్రతీ కార్యకర్త బాధ్యతగా భావించి పార్టీకి కట్టుబడి ప్రచారంలో ముమ్మరంగా పాల్గొని భారీ మెజార్టీతో కాంగ్రెస్ ఎంపీని గెలిపించాలని అన్నారు. అధికంగా ఎండలు కాస్తున్న సందర్భంగా ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రతిరోజు ఉదయం 7 నుంచి 10 గంటల వరకు, సాయంత్రము 5 గంటల నుండి 7గంటల వరకు గడపగడప ప్రచారం చేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుటకు మనమందరం భాగస్వామ్యలై ఉండాలని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను ఎమ్మెల్యే గుర్తు చేశారని అన్నారు.ప్రతి బూతు ఇంచార్జిలు 15 నుండి 20 మంది వరకు,ప్రతి గడప గడపకు ప్రచారం చేసి వారికి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను వివరించాలని తెలిపారు. ప్రతి కార్యకర్త చేసే ప్రచార కార్యక్రమాలను ఎప్పటికప్పుడు స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు గమనిస్తున్నారని అన్నారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ మతోన్మాద బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలి
### - ఎస్ వెంకట్ గౌడ్, సీపీఎం కార్యదర్శి




**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 19** కార్పొరేట్ మతోన్మాద బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ వెంకటగౌడ్ అన్నారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా సిపిఎం కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన పది ఏండ్ల కాలంలో దేశంలోని రైతులు, ప్రజలు, కార్మికులు, వృత్తిదారుల వ్యతిరేక విధానాలను అవలంబించిందన్నారు. పెట్టుబడుదారుల యొక్క ఆస్తులు పెరగడం కోసం దాని విధానాలను మార్చుకుందనీ, ఒకవైపు దేశంలోని పేదరికాన్ని నిర్మూలించకుండా, నిరుద్యోగాన్ని నివారించకుండా, ఆకలి చావులను అరికట్టకుండా , రైతులకు కనీస మద్దతు ధర కల్పించకుండా , కార్మిక చట్టాల్ని రక్షించకుండా, మహిళలపై జరుగుతున్న దాడులను, అత్యాచారులను, హింసలను,అరికట్టకుండా దేశంలోనే ఓబీసీలలో కులగణన చేయకుండా, బడ్జెట్ కేటాయించకుండా బిజెపి పాలన కొనసాగించిందన్నారు.తిరిగి మళ్ళీ మూడోసారి అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేస్తుంది. ఈరోజు దేశంలోని ప్రధాన సమస్యలు పరిష్కారం చేయకుండా ప్రజల్లోని సున్నితమైన అంశాలను తీసుకొని భావాద్వేగాలని రెచ్చగొట్టి మతోన్మాదం పేరు మీద కార్మిక పోరాటాలను,ప్రజా పోరాటాలను,రైతు పోరాటాలను అణిచివేస్తుందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకి, రాజ్యాంగానికి, ఫెడరలిజానికి,దేశ భవిష్యత్తుకు బిజెపి విధానాల ద్వారా ప్రమాదం వచ్చిందనీ, ఇప్పటికే ప్రభుత్వ రంగా సంస్థలను అమ్మేసిందనీ, మళ్లీ బిజెపి గెలిస్తే ఈ దేశాన్ని తాకట్టు పెడుతుందన్నారు. భారతదేశం చాలా ప్రమాదంలో ఉందనీ, ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. భారతదేశం రక్షించబడాలంటే, భారతదేశ ప్రజలు కాపాడబడాలంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కార్పొరేట్ మతోన్మాద బీజేపీని ఓడించాలని ప్రజల ఆలోచించి కార్పొరేట్ మతోన్మాద బిజెపిని ఓడించే లౌకిక వామపక్ష శక్తులను అభ్యర్థులను బలపరచాలని దేశంలోని ప్రజా, కార్మిక,రైతాంగ సమస్యలు పట్టించుకోకుండా కార్పొరేట్లకు ఊడిగం చేయడానికి బీజేపీ విధానాలు కొనసాగిస్తుందన్నారు. దాని ఫలితమే నేడు కార్మిక చట్టాలను రద్దుచేసి,కార్పొరేట్లకు అనుకూలమైన చట్టాలను తీసుకొచ్చింది.ఇప్పటికే బీజేపీ నాయకులు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామంటూ వ్యాఖ్యలు చేయడం జరుగుతుందన్నారు. ఇది ఇలానే బిజెపి విధానాలు కొనసాగితే ఈ దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ దెబ్బతింటుందనీ, కాబట్టి మూడోసారి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించడానికి ప్రజలందరూ సన్నద్ధం కావాలని సిపిఎం పార్టీ ఈ సందర్భంగా ప్రజానీకానికి పిలుపునిస్తుందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ తో పాటు జిల్లా కోర్ కమిటీ సభ్యులు మోతిరాం నాయక్ , సురేష్ గోండ, చంద్రశేఖర్ నర్సింలు, అరుణ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డకు పుస్తె మట్టెలు వితరణ



**మాచారెడ్డి ప్రజాజ్యోతి ఏప్రిల్ 19.** మండలం లక్ష్మీ రావులపల్లి గ్రామంలో శ్రీ ముత్యాల లక్ష్మీ నరసింహ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదింటి ఆడబిడ్డ అయిన వెంకటయ్య రాజవ్వ దంపతుల కూతురు సౌందర్య వివాహానికి పుస్తె మట్టెలు అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ మండల అధ్యక్షుడు బెంజారం నవీన్ రెడ్డి ధరణి నర్సింహులు బైసైయ్య దేవయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదింటి ఆడబిడ్డకు పుస్తె మట్టెలు ఇచ్చినటువంటి ముత్యాల నరసింహారెడ్డిని కుటుంబ సభ్యులు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

## దివ్యాంగులకు ఫిజియోథెరపీ పరీక్షలు



**రాజంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 19:-** రాజంపేట మండల కేంద్రంలో గల భవిత పాఠశాలలో దివ్యంగులకు ఫిజియోథెరపీ పరీక్షలు శుక్రవారం డాక్టర్ నవీన్ సాయి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నవీన్ సాయి మాట్లాడుతూ.. దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందుండాలని చెప్పారు. వారు ఇంటి వద్దనే ఫిజియోథెరపీ చేసుకునే విధానాన్ని తెలియజేశారు. దివ్యాంగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని వారికోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని తెలిపారు.

### కొండగట్టు వరకు రుద్రూర్
## హనుమాన్ స్వాముల పాదయాత్ర




**రుద్రూర్, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ గ్రామానికి చెందిన హనుమాన్ స్వాములు శుక్రవారం కొండగట్టు వరకు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. 41 రోజులు హనుమాన్ మాల ధరించి నియమ నిష్ఠలతో, భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వామి వారికీ పూజలు నిర్వహించి భజన పాటలు ఆలపిస్తూ జై శ్రీరామ్ అనే నినాదాలతో కొండగట్టు వరకు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. పాదయాత్రగా బయలుదేరి వెళ్ళిన వారిలో హనుమాన్ స్వాములు గంగాధర్ స్వామి (ఆర్మీ), వడ్ల భారత్ స్వామి, విగ్నేష్ స్వామి, నాగరాజు స్వామి ఉన్నారు.

## అట్టహాసంగా కుస్తీ పోటీలు



**గాంధారి మండలం (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 19** మండల కేంద్రంలోని గౌరారం గ్రామంలో ప్రతి సంవత్సరం కుస్తీ పోటీలు జరగడం ఆనవాయితీ. అయితే ఈ ఈసారి మాత్రం కుస్తీ పోటీలు అట్టహాసంగా జరగడం విశేషం ఇందులో భాగంగా చివరికి పోటీలో గెలుపొందిన విజేతకు 2000 రూపాయలు బహుమతిగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల ఆంజనేయులు, లక్ష్మణ్, బొర్లం శీను, అనిల్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## రెండవ రోజు కొనసాగిన నామినేషన్ల పర్వం




**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి ఏప్రిల్ 19** నామినేషన్ల పర్వం రెండవ రోజైన శుక్రవారం జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థులుగా బి.మారుతి రావు, కె.ఆనందీశ్వర్ ఒక్కో సెట్ చొప్పున, రవి మహాదేవ్ స్వామి రెండు సెట్ల చొప్పున నామినేషన్ పత్రాలను సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతికి అందజేశారు. పోటీ చేస్తున్న అభ్యర్థులకు సంబంధించిన ఆస్తులు, అప్పులు, నేరచరిత్ర వివరాలను ఎప్పటికప్పుడు సంగారెడ్డి రిటర్నింగ్ అధికారి నోటీసు బోర్డుపై ఉంచడంతో పాటు ఎన్నికల కమిషన్ అధికారిక వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలను తెలుసుకునే వారు %ఘటటఅఘజఙ.వఎఅ.ర్తశీజ.ఱఅ% ప్రత్యేక వెబ్ సైట్ లో చూడవచ్చని తెలిపారు.

## చిరుధాన్యాలపై అవగాహన సదస్సు



**టేక్మాల్ ( ప్రజాజ్యోతి ప్రతినిధి):** మండల పరిధిలోని కుసంగి గ్రామంలో మండల రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం 2021 లో ఐ సి ఏ ఆర్ - భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ, (ఐ సి ఏ ఆర్-ఐఐఎంఆర్), ఎన్ సీ డీ సీ మరియు అటారీ, జోన్ 10, హైదరాబాద్ ద్వారా స్థాపించబడినది. టేక్మాల్ మండల రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం వార్షిక సర్వసభ్య సమావేశంలో (ఏ జి ఎం) భాగంగా, ఐ సి ఏ ఆర్-భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ, (ఐ సి ఏ ఆర్-ఐఐఎంఆర్) హైదరాబాద్ , కుసంగి రైతు వేదికలో శుక్రవారం నాడు "చిరుధాన్యాల ద్వారా పంటల వైవిధ్యం" అనే అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిరుధాన్యాల పై అవగాహన కల్పించడం మరియు ఎఫ్‌పీఓ ద్వారా మండలంలో చిరుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని పెంచడం. ఈ సమావేశంలో (ఐ సి ఏ ఆర్-ఐఐఎంఆర్) హైదరాబాద్ శాస్త్రవేత్తలు (డా. సంగప్ప, డా. రఫీ), మెదక్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ( ఏ డి ఏ, ఎం ఏ ఓ, ఎం ఏ ఈ ఓ) మెదక్ జిల్లా సహకార అధికారులు (డి సి ఓ), మెదక్ జిల్లా నాబార్డ్ అధికారి సిసిల్ తిమోతి (డి డి ఎం, సంగరెడ్డి). ఏఈఓ ఇంద్రయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. టేక్మాల్ మండల రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం, చైర్మన్ (మొగలయ్య), సీఈఓ, (వెంకటేశం) ఈ సమావేశానికి అధ్యక్షత నిర్వహించారు. వందమందికి పైగా రైతులు ఈ సమావేశానికి హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ఏఈఓ ఇంద్రయ్య, కుసంగి గ్రామ పెద్దలు మొగల్ రెడ్డి, యూసుఫ్, కే సంగమేశ్వర్ గౌడ్, ఆర్ అంజయ్య, వీరారెడ్డి, మహిపాల్ రెడ్డి, సత్య గౌడ్, రామకృష్ణారెడ్డి, సుభాష్, పి. అనిల్ గౌడ్, ఎ. రాములు, యం.సాయిలు, వై.కృష్ణ, లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నవవధువుకు పుస్తే మట్టెలు అందజేత

*ఎంపీపీ పాండు గౌడ్



**మర్కూక్ ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన దుబ్బాసి యాదవ్వ,మల్లయ్య కూతురు మహేశ్వరి వివాహానికి పుస్తే మట్టెలు అందజేసిన ఎంపీపీ పాండు గౌడ్,ఈ సందర్భంగా పెళ్ళి కూతురు కుటుంబ సభ్యులు ఎంపీపీ పాండు గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు అలాగే గ్రామంలో నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఎంపీపీ పాండు గౌడ్ ను పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో కర్రోల్ల నర్సింలు, దుబ్బాసి బాలయ్య, మల్లయ్య,బాలకృష్ణ,బిక్షపతి,స్వామి,నర్సింలు,నర్సయ్య,బాబు,చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి పూస్తే మట్టెలు అందజేసిన

* దౌల్తాబాద్ మండల జడ్పిటిసి రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్



**దౌల్తాబాద్/ రాయపోల్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):** దౌల్తాబాద్ మండలం తిర్మలాపూర్ గ్రామంలో తల్లిదండ్రులు లేని నిరుపేద కుటుంబానికి చెందిన యేసుమనికి పూస్తే మట్టెలను దౌల్తాబాద్ మండల జడ్పిటిసి రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా పుస్తె మట్టలను యేసుమనికి అందజేసారు. వారు మాట్లాడుతూ చిన్న తనంలో తల్లి దండ్రులను కొల్పడం చాలా భాదకరమని వారి తల్లిదండ్రులకు ముగ్గురు కుమార్తెలు,స్వప్న,యేసుమని,రేఖ కుమారుడు నాగరాజు అన్ని తనై అక్క చెల్లెళ్ళుకు కుటుంబ భాధ్యతలు జీవనం సాగుతున్నది.ఇలాంటి పరిస్థితులు జీవితంలో ఇలాంటి పరిస్థితి ఏ కుటుంబానికి రావద్దని కంటతడి పెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు సర్వుగారి యాదవరెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డామిడి భాగ్య ఎల్లం, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నీరుడి సత్యనారాయణ,నరేష్, జక్కుయాదగిరి తదితరులు ఉన్నారు.

## బీజేపీకి ఓటు వేసి గెలిపించండి

* మెదక్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో బార్ అసోసియేషన్ సభ్యులనుమెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి , సెక్రటరీ సత్యనారాయణ , సీనియర్ న్యాయవాదులు తుంగ కనకయ్య గౌడ్ , హరిచంద్ర, లీగల్ సెల్ కన్వీనర్ సదానందం , స్వామి నవీన్ తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి

- అందరూ కష్టపడి పనిచేయాలి
- హుస్నాబాద్ లో 304 పోలింగ్ బూత్ లు ఉన్నాయి
- అన్ని పోలింగ్ బూత్ లలో మెజారిటీ రావాలి
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.శుక్రవారం పోతారం (ఎస్) గ్రామ సమీపంలోని శుభం గార్డెన్ లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని 260 పోలింగ్ బూత్లలో మెజార్టీ వచ్చిందని పార్లమెంట్ ఎన్నికలలో హుస్నాబాద్ లో ఉన్న 304 పోలింగ్ బూత్ లలో మెజార్టీ వచ్చేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. బండి సంజయ్ హుస్నాబాద్ నియోజకవర్గంలో ఏ గ్రామంలోనైనా పర్యటించి సమస్యలు పరిష్కరించలేదని అన్నారు. గడిచిన 10 సంవత్సరాలలో కేంద్ర బిజెపి ప్రభుత్వం తెలంగాణకు ఒక విద్యాలయం, వైద్యాలయం తీసుకురాలేదని అలాగే రాష్ట్ర అభివృద్ధి పట్టించుకోలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అందించే నిధులు తప్ప బండి సంజయ్ ఒక్క రూపాయి తీసుకురాలేదని ఆరోపించారు.

పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ ఏర్పాటును మోడీ వ్యతిరేకించారని అమరవీరులను అవమానపరిచారని అన్నారు. రాష్ట్ర విభజన హామీలు అమలు చేయడంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని రాష్ట్ర బిజెపి నాయకులు సైతం మౌనం పాటించడం తెలంగాణ అభివృద్ధిపై వారికున్న పట్టింపుకు నిదర్శనం అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో కేంద్ర బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి గట్టి గుణపాఠం నేర్పాలని కోరారు. శ్రీరాముడు అందరివాడని ఇంటింటికి శ్రీరాముని ఫోటోలు పంచుతూ గోడలకు పేర్లు రాయడం ఏంటని అన్నారు. గతంలో 5 సంవత్సరాలు ఎంపీగా ప్రస్తుత బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కరీంనగర్ పార్లమెంటు అభివృద్ధిలో నిర్లక్ష్యం చూపారని అన్నారు. బోయినపల్లి వినోద్ కుమార్ మన జిల్లా కాదు మన మన లెక్క కాదని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పడిపోయిందని టిఆర్ఎస్ కు ఓటు వేసి ఆ ఓటు వృధా చేసుకోవద్దని సూచించారు. మీ ఆశీర్వచనంతో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిని అయ్యానని అలాగే హుస్నాబాద్ నియోజకవర్గము నుండి వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో మిగతా నియోజకవర్గాల కంటే ఎక్కువ మెజారిటీ రావాలని అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం కరీంనగర్ పారమెంట్ ఎంపీ అభ్యర్థిగా ఎవరిని ప్రతిపాదించిన గెలిపించుకునే బాధ్యత మనది అన్నారు. హుస్నాబాద్ ప్రాంత ప్రజల సమస్యలకు సంబంధించి ఎల్లవేళలా అండగా ఉంటారని అన్నారు. గ్రామస్థాయి నాయకులు మండల స్థాయి నాయకులు గ్రామాలలో ఏ సమస్య ఉన్న చర్యలు చేపట్టాలని తెలిపారు. ముందస్తు ప్రణాళికతో గ్రామాలలో నీటి సమస్య లేకుండా చూసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అదనపు తూకం లేకుండా కొనుగోలు చేస్తున్నాం అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేరుస్తుందని దీనిలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణం, 500 కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తో పాటు పదిలక్షల ఆరోగ్యశ్రీ అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. వచ్చే వానకాలం పంటలకు రైతులకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని, ఆగస్టులో రెండు లక్షల రుణమాఫీ చేయబోతున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో బిజెపి లేదని,

బిఆర్ఎస్ వెనుకబడిందని గత అసెంబ్లీ ఎన్నికలే నిదర్శనం అన్నారు. గ్రామాల వారీగా కాంగ్రెస్ కార్యకర్తలు కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు దిశగా అడుగులు వేయాలని సూచించారు.ఈ సమావేశంలో కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్, మాజీ ఎమ్మెల్యేలు సత్యనారాయణ, ఆరేపల్లె మోహన్, వెలిచాల రాజేందర్, టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య,మండల అధ్యక్షులు బంక చందు, మాజీ పట్టణ అధ్యక్షుడు అక్కు శ్రీనివాస్, నాయకులు చిత్తారి రవీందర్, అక్కు శ్రీనివాస్, బురుగు కృష్ణస్వామి, వెన్నె రాజు , ఎండి హసన్, బోనగిరి రజిత, కర్ణకంటి మంజులారెడ్డి, చిత్తారి పద్మ, భూక్య సరోజన, గడిపే రమ పచ్చిమట్ల రాధ, సుష్మ, కమలమ్మ, సునీత, రమ, హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్వేత పత్రం విడుదల చేయాలి

* బి.ఆర్.ఎస్ నాయకులు,కవి గాయకులు మద్దెల నర్సింలు.



**కొమురవెల్లి, ఏప్రిల్ 18, (ప్రజాజ్యోతి):** బిజెపి గత ఎన్నికలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో విఫలమైంది.కాంగ్రెస్ ఇచ్చిన మాట తప్పింది.ఈ రెండు పార్టీలకు తెలంగాణ ప్రజలు ఓటు ఎందుకు వేయాలో ఈ బిజెపి కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయండి ప్రజలారా.ఈ దేశంలో ఉన్న నల్ల ధనాన్ని తీసుకొస్తామని గత ఎన్నికల్లో చెప్పిన మోడీ సర్కార్ ఎక్కడ ఎంత తెచ్చారు శ్వేత పత్రం విడుదల చేయాలి.బిజెపి ప్రభుత్వం చేసిన నోట్ల మార్పిడి ఈ దేశానికి ఎంత ఉపయోగపడ్డదనే విషయాన్ని పక్కన పెడితే అప్పుడు ఇబ్బందులు పడ్డది మాత్రం సామాన్య ప్రజలే. బడాబాబులు ఏ బ్యాంకులో క్యూ కట్టలేదు ఎక్కడ కూడా ఇబ్బందులు పడలేదు.కేంద్ర మరియు రాష్ట్ర బిజెపి నేతలపై అనేక ఆరోపణలు వచ్చిన ఏ ఒక్కరిని కూడా ఇంత వరకు ఎంక్వయిరీ పేరుతో పోలీసులు కానీ ఈడి కాని ఎవరు కూడా వాళ్లను తాకకుండా కాపాడుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న బిజెపి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.బిజెపి పార్టీలో ఉంటేనే ఏలాంటి దాడులు జరగవు ఒకవేళ ఆ పార్టీ నుండి బయటికి వస్తే వేధించడం వెంబడించడం లాంటి భయభ్రాంతులకు గురి చేయడం మీ పరిపాలన విధానాన్ని దేశ ప్రజలు చూస్తున్నారు.మీ అరాచకాలను అన్ని గమనిస్తున్నారు.మీ పతనానికి నాంది మీరు మతం పేరా చేస్తున్నటువంటి బిజెపి పార్టీ ప్రచారాలే ఇలాంటి మతపరమైన ప్రచారం చేస్తున్నటువంటి బిజెపి పార్టీ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూం.బడే మియా పాలన అలా ఉంటే.చోటే మియా రాష్ట్రంలో కాంగ్రెస్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే కాంగ్రెస్ అంటూ కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే వారిచ్చిన మాటలు నీళ్ల మూటలయ్యాయి. రైతులకు 200000.రుణమాఫీ. 15000 ల రైతుబంధు. మహిళలకు 2500. వికలాంగులకు 4000 గీత చేనేత ఒంటరి మహిళ వృద్ధులకు పింఛన్. ఆరోగ్యారెంటీలు వంద రోజుల్లో అమలు చేస్తాం అంటూ ఎన్నో మాటలు చెప్పి రాజకీయ పబ్బం గడుపుకున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని మర్చిపోయి సోయి తప్పింది.రాష్ట్రంలో అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే రాష్ట్రాన్ని అంధకారం లోకి నెట్టేశారు తెలంగాణ పల్లెలో కరెంటు సరిగా లేక చెరువులలో కుంటలలో నీళ్లు లేక పశువులకు నీళ్లు లేక తినడానికి మేత లేక కరువుతో పల్లే కన్నీరు పెడుతుంది ఈ పాలన చూస్తుంటే నాటి తెలంగాణ దుస్థితి గుర్తుకొస్తుంది.మళ్లీ తెలంగాణ ప్రజల మోముపై చిరునవ్వు ఉండాలి అంటే ఈ దుర్మార్గపు పాలన పోవాలి.మా కెసిఆర్ ప్రభుత్వం మళ్లీ రావాలంటూ ఇయ్యేవా తెలంగాణ ప్రతి పల్లె ఎదురుచూస్తుంది ప్రజలారా ఇలాంటి మోసపూరితమైన మాటలు చెప్పే బిజెపి కాంగ్రెస్ పార్టీలను తరిమికొడదాం. కెసిఆర్ బలపరిచిన మెదక్ పార్లమెంట్ అభ్యర్థి సౌమ్యుడు విద్యావంతుడు. సివి తన లక్ష్యంగా మన ముందుకు వస్తున్న మన వెంకటరామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం మన మెదక్ పార్లమెంటు నియోజకవర్గం మరో సిద్దిపేటల అభివృద్ధి చేసుకుందాం.మద్దెల నర్సింలు బిఆర్ ఎస్ నాయకులు కవి గాయకుడు.

## మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి గెలుపు ఖాయం

* వెంకట్రాంరెడ్డి లక్ష 50 వేల మెజార్టీతో గెలుపు
* బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుతో సమగ్రాభివృద్ధి సాధ్యం
* ఉమ్మడి దౌల్తాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకింది మంజూర్



**రాయపోల్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):** కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్, చేసింది ఏమి లేదని ఉమ్మడి దౌల్తాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకింది మంజూరు అన్నారు కెసిఆర్ కుటుంబంపై కక్షపూరితంగా నమోదు చేసిన కేసులకు తగిన విధంగా బుద్ధి చెప్తామని చింతకింది మంజూరు పేర్కొన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి అమలుకు సాధ్యం కానీ హామీలు గుప్పించి అధికారం చేపట్టగా, ఇప్పటికే వంద రోజులు దాటుతున్నా రైతుల రుణమాఫీ చేస్తానని ఇప్పటివరకు చేయకపోవడం సిగ్గుచేటు అని అన్నారు అంతేకాకుండా కెసిఆర్ సంకల్ప బలం, మాజీ మంత్రి హరీష్ రావు కృషి, అప్పటి కలెక్టర్, ఇప్పటి బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి చొరవ ఫలితంగానే మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ నిర్మాణాలు పూర్తి చేసుకున్నట్లు స్పష్టం చేశారు. నిస్వార్థంగా సేవలందించే మంచి మనస్తత్వం కలిగిన వెంకటరామిరెడ్డిని గెలిపించుకుంటే సమగ్రాభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. పార్లమెంట్ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే సీఎం రేవంత్ రెడ్డి పంట రుణమాఫీ ప్రకటించినట్లు ఎద్దేవా చేశారు. రైతులు, యువత, వృద్ధులు, వితంతు మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో వారి ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం తగదని, రూ 500 బోనస్ వెంటనే ఇవ్వాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతోందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో పార్లమెంటు స్థానాలు దక్కించుకోవడం ఖాయమని వివరించారు.

## సిపిఐ (ఎం) పార్టీ అభ్యర్థి జహంగీర్‌ని గెలిపించండి



* సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లా రెడ్డి

**చేర్యాల ప్రజాజ్యోతి:** పేదల పెన్నిధి, పోరాటల వారధి నిరంతరం ప్రజా సమస్యల వైపు, ప్రజలహక్కుల కోసం నిలబడి పోరాడే భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సిపిఐ (ఎం) పార్టీ అభ్యర్థి యం.డి. జహంగీర్ ని గెలిపించాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మాల్లారెడ్డి కోరారు, శుక్రవారం భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి యం.డి. జహంగీర్ నామినేషన్ సందర్భంగా రోడ్డు షో, బహిరంగ సభకు జనగామ నియోజకవర్గం లోని చేర్యాల పట్టణం, చేర్యాల మండలం, కొమురవేల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలాల తరలి వెళ్లారు . ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాట వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న సిపిఐ (ఎం) పార్టీ దేశ రాజకీయాల్లో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్నదన్నారు. పేదలు, కష్టజీవుల తరపున నీతితో, నిజాయితీతో పోరాడుతున్న సిపిఐ (ఎం) పార్టీ అభ్యర్థి యం.డి. జహంగీర్ నీతి, నిజాయితీ, నిస్వార్ధత, నిబద్ధతతో కూడిన గెలుపు కమ్యూనిస్టుల గెలుపు ప్రజా పోరాటాల గెలుపు అని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, దేశ సమగ్రఅభివృద్ధి, ప్రజాస్వామ్య హక్కులు, లౌకిక విలువలు, రాజ్యాంగం పునాదుల పరిరక్షణ కోసం, దేశ ప్రయోజనాల కోసం కమ్యూనిస్టుల అవసరం ప్రస్తుత పరిస్థితులలో ఎంతైనా ఉన్నది అందుకే సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓట్లు వేసి సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థి యం.డి. జహంగీర్ గారిని గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాల స్వామి, రాళ్లబండి శశిధర్,సందబోయిన ఎల్లయ్య,గొడ్డుబర్లభాస్కర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి,చేర్యాల మండల కార్యదర్శి కొంగరీ వెంకట్ మావో,జిల్లా కమిటీ సభ్యులు బద్దీపడిగే క్రిష్ణరెడ్డి బండకింది అరుణ్ కుమార్,ఆలేటి యాదగిరి, చొప్పరి రవి కుమార్, దాసరి ప్రశాంత్, తాటికొండ రవి,సింగిరెడ్డి నవీన, ఆత్తిని శారద,జాలిగాపు శిరీష,చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు,పట్టణ కమిటీ సభ్యులు ఇప్పకాయల శోభ,ముస్త్యాల ప్రభాకర్, రాళ్లబండి భాస్కర్, పోలోజు శ్రీహరి,ఆముదాల రంజిత్ రెడ్డి,పుర్మ రాకేష్ రేడ్డి,బోయిని మల్లేశం,మెర్గోజు ప్రవీణ్,బొంగొని భాస్కర్, మైసమ్మలరాహుల్, కుంచం ప్రభాకర్, బొదాస్ మల్లయ్య,ఎర్రబోస్ అశోక్,నురూబీ, మంచాల నారాయణ,బుట్టి మల్లయ్య,మెర్గోజు సత్యనారాయణ,కనకలక్ష్మీ, లక్ష్మీ,కాటం రాములు,మాచర్ల విష్ణు, పాల్గొన్నారు

## షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

**చిన్నకోడూర్ ,ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):** విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఇల్లు కాళీ బూడిదైన సంఘటన మండల పరిధి లోని రామునిపట్ల గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మహమ్మద్ సలీం గత రాత్రి పక్క వీధిలో అన్న కుమారుడి వివాహానికి హాజరయ్యారు. సలీం ఇంట్లో ఒకసారిగా మంటలు చెలరేగడంతో చుట్టుపక్కల వారు సలీంకు సమాచారం అందించారు. గ్రామస్తులు మంటలు ఆర్పిన్ అనంతరం ఇంట్లోకి వెళ్లి చూడగా పూర్తి వస్తువులు దగ్ధమైనట్లు తెలిపారు. లక్షకు పైగా నష్టపరిహారం జరిగినట్లు సలీం తెలిపారు. సంఘటన స్థలాన్ని చిన్నకోడూర్ ఎస్సై బాలకృష్ణ సందర్శించారు. మాజీ సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్, ఎండి.సలీం పేదవాడినని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరాడు.

## ఘనంగా దౌలాపూర్‌లో బొడ్రాయి ప్రతిష్ఠ

*హాజరై ప్రత్యేక పూజలు చేసిన ప్రతాప్ రెడ్డి



**జగదేవపూర్, (ప్రజాజ్యోతి):** వేద మంత్రోచ్ఛారణల మధ్య బొడ్రాయి (నాభిశిలా) ప్రతిష్ఠ కార్యక్రమం శుక్రవారం జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో ఘనంగా జరిగింది. బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం నాభిశిలాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ నడిఒడ్డునా దేశ గురువుల, పురోహితుల మంత్రోచ్ఛారణల మధ్య అంగ రంగ వైభవంగా ప్రతిష్ఠ చేశారు. అనంతరం మహిళలు నాభిశిలాకు ప్రత్యేక పూజలు చేసి అభిషేకాలు నిర్వహించారు. సాముహిక కుంకుమార్చన, మూడు హోమగుండాల వద్ద పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొడ్రాయి అంటే గ్రామ దేవత అని, ప్రతి గ్రామంలో బొడ్రాయి ఉంటుందని తెలిపారు. దైవభక్తిని ప్రతిఒకరు అలవర్చుకోవాలన్నారు.కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, దేశ గురువులు కేశవరెడ్డి, సర్వేపల్లి విజయభాస్కరరెడ్డి, పురోహితుడు శ్రీనివాస్ శర్మ, గ్రామ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మధుసూదన రెడ్డి, సుధాకర్ రెడ్డి, యాదవ రెడ్డి, సంజీవరెడ్డి, కృష్ణ, పుల్లయ్య, ఉప్పల్ రెడ్డి, బంగారు రెడ్డి, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీలు ఎన్నిక



**చిన్నకోడూర్ ,ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):** మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు వేయడం జరిగిందన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులు గా కాల్వ జగదీశ్వర్ ,ఉప అధ్యక్షులు గా కొమ్మరాజుల ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా జక్కిరెడ్డి శ్రీనివాస్ కార్యదర్శి గా ఇరుమాళ్ళ ఎల్లయ్య, బూరుగు ముత్తయ్య, యారా రాములు, జక్కిరెడ్డి ఇస్తార్ రెడ్డి, బూత్ కమిటీ మెంబెర్స్ గా నముండ్ల వినోద్, జక్కుల నాగరాజు,యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గా నిమ్మల వినయ్, ఉప అధ్యక్షులుగా యారా ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి యారా రాకేష్, కార్యదర్శులు గా బోనగిరి సంజు, తడూరి మధు, యారా రాజు, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులుగా అన్నడి శ్రీచరణ్, ఉప అధ్యక్షులు గా నిమ్మల అజయ్, ప్రధానకార్యదర్శి గోవిందరాం అంజి సెక్రటరీ లు గా కడువా మహేష్ లు ఎన్నికయ్యారు .ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మం డల అధ్యక్షులు ఉడుత జయంత్ పాల్గొన్నారు.

## ఘనంగా చెరుకు శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**తొగుట ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి ) :** దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా దుబ్బాక కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తొగుట ఎంపీపీ లత నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు బి. అనిల్ రాములు మండల కాంగ్రెస్ నాయకులు సర్పంచులు ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా జ్యోతి వార్తకు స్పందించిన అధికారులు

నవాబుపేట్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)
ఈనెల 16వ తేదీన ప్రజా జ్యోతి పత్రికలో నవాబుపేట్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల యందు పేరుకుపోయిన మురుగునీరు




ప్రజాజ్యోతి

కేజీబీవీ హాస్టల్ పక్కన నిలిచి ఉన్న మురుగునీరు

వార్తను చూసిన అధికారులు శుక్రవారం రోజు స్పందించడం జరిగింది. కేజీబీవీ పాఠశాల విద్యార్థుల యొక్క బాత్రూం నీళ్లు అన్ని ఒకే చోట చేరి పేరుకుపోవడం వల్ల విద్యార్థులకు అనేక సమస్యలు వస్తాయని విద్యార్థిని యొక్క తల్లిదండ్రులు గ్రామస్తులు తెలిపిన వివరాలను ప్రజా జ్యోతి ప్రచురించడంపై శుక్రవారం రోజు అధికారులు స్పందించడం జరిగింది. ప్రహరీ గోడ చుట్టు పేరుకుపోయిన మురుగునీరు కాలువ ద్వారా ప్రవహించేందుకు శుక్రవారం రోజు మురుగునీరు కాలువను శుభ్రపరచడం జరిగిందని మండల కేంద్రంలోని ప్రజలు తెలిపారు.

## జన సంద్రమైన జుంటుపల్లి

నా భూతో నా భవిష్యత్తు అన్న చందంగా సాగిన జాతరోత్సవాలు

యాలాల్ ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి
రూ. 1,83,500 టెంకాయలు, రూ. 1,85,500 లడ్డు, రూ. 3,14,393 హుండీ ఆదాయం . ఈవో బాలరాజు తాండూర్ నియోజకవర్గంలోని అతిపెద్ద జాతరగా పేరెందిన జుంటుపల్లి జాతర మహోత్సవాలు



ముగిసాయి. నా భూతో నా భవిష్యత్తు అన్న చందంగా సాగిన జాతరోత్సవాలకు తండోపతండాలుగా భక్తజనలు తరలివచ్చారు. శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం జనసంద్రమైంది. జాతర మహోత్సవాలకు సహకరించిన దాతలకు భక్తులకు శాంతి భద్రతల పరిరక్షణలో ఈ ఆశీర్వచంగా వ్యవహరించిన పోలీసులకు, పైద్యపరంగా అమూల్య సేవలు అందించిన వైద్య సిబ్బందికి ఈ సందర్భంగా ఈవో బాలరాజు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరము కూడా అంగరంగవైభవంగా జాతర మహోత్సవాలు నిర్వహించడం జరిగిందన్నారు. రూ. 1,83,500 టెంకాయలు, రూ. 1,85,500 లడ్డు, రూ. 3,14,393 హుండీ ఆదాయం లభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ చైర్మన్ హనుమంతరావు ఆలయ అర్చకుడు ఆదిరావు జోషి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

## రాంగ్ సైడ్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్

ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ప్రశాంత్

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి):
మియాపూర్ శుక్రవారం నాడు 19-04-2024న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్



యు-టర్న్, దీప్తి శ్రీ నగర్ రోడ్ వద్ద మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు రాంగ్ రూట్ వచ్చే వాహనాలను తనకి చేశారు. మియాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్, ఎస్ఐ పి నవీన్ కుమార్, ఎస్ఐ పి సుభాస్, పిఎస్ సిబ్బందితో కలిసి రాంగ్ సైడ్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఇందులో 23 టూ వీలర్ వాహనాలు,ఒక వాటర్ ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకున్నారు.మియాపూర్,బాచుపల్లి లా %డ% ఆర్డర్ పిఎస్‌లలో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.రోడ్డుపై రాంగ్ సైడ్ లో వాహనాలు నడిపి ప్రజలకు హాని కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలకు ఉల్లంఘించి డ్రైవింగ్ చేసే వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ తెలిపారు.

## ఛాట్ జిపిటి కమ్యూనిటీ అప్ డేట్ ను ప్రకటించిన నథింగ్

హైదరాబాద్, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :
సంగీతం అంటే అభిరుచి కలిగిన వారి కోసం గత మూడు సంవత్సరాలకు పైగా డిజైన్, ఇంజనీరింగ్ లో స్థిరమైన మెరుగుదల విలీనమైన నథింగ్ క్యూ-1 కమ్యూనిటీ అప్ డేట్ ప్రకటించినట్లు నథింగ్ సీఈఓ, సహ-స్థాపకులు కార్ల్ పీ శుక్రవారం నగరంలో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.




ఇదే సమయంలో, తమ ఆడియో, స్మార్ట్ ఫోన్ ఉత్పత్తులలో పరిశ్రమలో మొదటి ఛాట్ జీపీటీ సమీకృతాలతో మొత్తం యూజర్ అనుభవాన్ని పెంచుతుందని తెలిపారు. ఉత్తమమైన సౌండ్ నాణ్యతను కోరుకునే వారి కోసం నథింగ్ ఇయర్ రూపొందించ బడిందన్నారు. కాగా నథింగ్ ఇయర్(ఏ) రోజూ తమకు ఆడియో సహచరిగా ఉండాలని కోరుకునే వారి కోసం రూపొందించ బడిందన్నారు. ఛాట్ జీపీటీని కొత్త నథింగ్ ఇయర్ అండ్ ఇయర్(ఏ), నథింగ్ ఓఎస్ సహా నథింగ్ ఇయర్ బడ్స్ తో మార్పు దిశగా తొలి అడుగులు వేసాం అన్నారు.

## వికారాబాద్ జిల్లాలో 50 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్న సిసిఎస్ పోలీసులు

### - వివరాలు వెల్లడించిన ఎస్పీ ఎన్. కోటిరెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):
జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలలో సెల్ ఫోన్లు




పోగొట్టుకున్న 50 మంది భాదితులకు శుక్రవారం జిల్లా ఎస్పీ కోటిరెడ్డి సెల్ ఫోన్లను అందించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్లు అత్యంత కీలక పరికరం అయ్యిందన్నారు. చరవాణి ఎక్కడైనా పోగొట్టుకున్న, చోరికి గురైతే చాలా ఇబ్బందికరంగా ఉంటుందని చెప్పారు. చోరికి గురి అయిన, పోయిన ఫోన్లను వెతికి పెట్టడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల టెక్నాలజీలను ఉపయోగిస్తుందన్నారు. ప్రస్తుతం నూతనంగా సిఇఐఆర్ అప్లికేషన్ ఉపయోగించడం జరుగుతుందని వివరించారు. ఈ అప్లికేషన్ ద్వారా చరవాణి ఎక్కడైనా పోగొట్టుకున్న, చోరికి గురైనా అట్టి చరవాణిలను వెతికి పట్టుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోగొట్టుకున్న, పడిపోయిన, మార్కెట్లలో దొంగతనం చేసిన, ఇతర విధంగా పోగొట్టుకొని సిఇఐఆర్ పోర్టల్ ద్వారా కంప్లైంట్ చేసిన సుమారు




8 లక్షల 36 వేల రూపాయల విలువ గల 50 సెల్ ఫోన్లను సీసీఎస్ పోలీస్ అధికారులు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వికారాబాద్ సబ్ డివిజన్ నుండి 21, పరిగి సబ్ డివిజన్ నుండి 19, తాండూర్ సబ్ డివిజన్ నుండి 10 స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఎవరైనా తమ సెల్ ఫోన్లను పోగొట్టుకున్న, ఎవరైనా కొట్టేసిన వెంటనే సిఇఐఆర్ పోర్టల్లో ఫిర్యాదు చేసి పోలీస్ అధికారులకు తెలుపాలన్నారు. 50 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడంలో సిసిఎస్ ఇన్స్పెక్టర్లు బలవంతయ్య, అన్వర్ పాషా,ఎస్ఐలు జయశంకర్, కృష్ణయ్య, సిబ్బంది గోవింద్, సత్తయ్య గౌడ్, అంజప్ప, అలిమోద్దీన్, రాఘవేందర్ రెడ్డి, రవీందర్, రామకృష్ణలను అభినందనలు తెలియజేస్తూ రివార్డ్స్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు, రూ 50 వేలు జరిమానా

### వికారాబాద్ జిల్లా ఎస్పి కోటి రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):
2013 సంవత్సరంలో కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య నేరంలో నిందితునికి శుక్రవారం జీవిత ఖైదుతో పాటు 50,000 రూపాయల జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి కె.సుదర్శన్ తీర్పు ఇచ్చిన్నట్లు జిల్లా ఎస్పి కోటిరెడ్డి తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. 20.02.2013 రోజున తన స్వంత చిన్నమ్మ (మృతురాలు వడ్డె శ్యామలమ్మ ) కరణ్ కోట్ గ్రామం లోని తన స్వంత ఇంట్లో ఉండగా తనకు వరసకు తమ్ముడైనా (నిందితుడు ) మంచిర్యాల లింగప్ప తండ్రి రామస్వామి తన ఇంట్లోకి రాగా, మృతురాలు నిందితుడిని (లింగప్ప )ను తన దగ్గర నుండి రెండు సంవత్సరాల క్రితం తీసుకున్న



తులంన్నర బంగారం, 30,000 రూపాయలు ఇవ్వమని అడగగా నిందితుడు మృతురాలిపైన కిరోసిన్ నూనె పోసి పుల్ల గీసి అంటించి చంపడానికి ప్రయత్నం చేసినాడని చెప్పారు. ఆమెకి కాలిన గాయాలు అవడం వలన చికిత్స నిమిత్తం తాండూర్ హాస్పిటల్ అక్కడి నుండి హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ కి తీసుకోని వెళ్లగా అక్కడ చనిపోయిందని వడ్డె దాసు అనే వ్యక్తి ఇచ్చిన పిర్యాదు మేరకు అప్పటి కరణ్ కోట్ ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అనంతరం అప్పటి కరణ్ కోట్ సర్కిల్ ఇన్స్పెక్టర్, ప్రస్తుత పరిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. శ్రీనివాస్ కేసును దర్యాప్తు చేసి కోర్ట్ నందు ఛార్జ్ షీట్ ను సమర్పించారు. వాదోపవాదనలు విన్న డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జ్ కె. సుదర్శన్ శుక్రవారం నిందితుడు మంచిర్యాల లింగప్ప (39)ను జీవిత ఖైదు తోపాటు 50,000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు చెప్పారు . నిందితునికి శిక్ష పడే విధంగా పని చేసిన మొదటి ఐఓ అప్పటి కరణ్ కోట్ ఎస్ఐ శ్రీనివాస్, రెండవ ఐఓ శ్రీనివాస్, ప్రస్తుత ఎస్ఐ విట్టల్ రెడ్డి, ప్రస్తుత సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. అశోక్, అదనపు పీపీలు నారాయణ్ గౌడ్, రవి కుమార్, సిడిఒలు షేక్ సలీం పాషా, గోపాల్, బ్రీఫింగ్ ఆఫీసర్ రాంబాబు, కోర్ట్ లైయసన్ ఆఫీసర్ వీరన్నలను అభినందించినట్లు చెప్పారు.

## నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన గడ్డం సీతా రంజిత్ రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి పామేనా బీమ్ భారత్.

-రంజిత్ రెడ్డి ని పార్లమెంటుకు పంపేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి.

-ప్రజా సంక్షేమం కోసం పాటుపడేది కాంగ్రెస్ -దుష్ట పాలన కోసం పాటుపడేది బిజెపి.

నవాబుపేట్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)
నవాబు పేట్ మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి సతీమణి




సీతా రంజిత్ రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా భీమ్ భారత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ బీమ్ భారత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలు దేశవ్యాప్తంగా ఎన్నికలు జరగడానికి పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు అత్యంత మెజార్టీతో ఒక నిదర్శనంగా ఉండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఎన్నికలు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ విజయ కేతానికి మాదిరిగా ఉండాలంటే గడ్డం రంజిత్ రెడ్డిని పార్లమెంటుకు పంపేందుకు ప్రతి కార్యకర్త ప్రతి కాంగ్రెస్ అభిమాని నాయకులు ఒక సైనికుడిలా పని చేయాలని తెలిపారు. బిజెపి దుష్ట పరిపాలన కోసం పాటుపడుతుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రజల అభివృద్ధి



కోసం ఎల్లప్పుడూ పాటుపడుతుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదా ప్రజలకి బడుగు బలహీన వర్గాల ప్రజలకి సంక్షేమ పథకాలు వారి అభివృద్ధి కార్యక్రమాలు అందే విధంగా చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర నాయకులు, కాంగ్రెస్ పార్టీ నవాబుపేట్ మండల అధ్యక్షుడు వెంకటయ్య ,చేవెళ్ల అసెంబ్లీ యూత్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, నవాబు పేట్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్లెనిగల్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో 'వరల్డ్ లివర్ డే'

### లివర్ సంబంధిత వ్యాధులపై అవగాహన వాకథాన్, సైక్లథాన్

హైదరాబాద్, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) : లివర్ సంబంధిత వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి సరైన చికిత్స అందిస్తే లివర్ క్యాన్సర్, లివర్ సిర్రోసిస్ వంటి ప్రమాదకర పరిస్థితులకు మాట్లాడుతూ రెగ్యులర్‌గా లివర్ చెకప్‌లు చేయించుకుంటూ ఫ్యాటీ లివర్ నుంచి కాపాడుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్ అధ్వర్యంలో సైక్లథాన్,




దారితీయకుండా జాగ్రత పడవచ్చని గ్లెనిగల్స్ హాస్పిటల్స్ సీసీఈఓ డాక్టర్ నాగేష్‌రావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం వరల్డ్ లివర్ డే నందర్భంగా గ్లెనిగల్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయడంతో పాటు సైక్లథాన్, వాకథాన్ నిర్వహించి అవగాహన కల్పించారు. సీనియర్ హెపటాలజిస్ట్, లివర్ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్ డాక్టర్ చందన్‌కుమార్ మాట్లాడుతూ లివర్ నంబంధ వ్యాధులకు ప్రధానంగా అల్కహాల్, ఫ్యాటీలివర్, ఊబకాయం వంటి కారణాలు ప్రధానంగా చెప్పవచ్చున్నారు. లివర్ ట్రాన్స్‌ప్లాంట్ అండ్ హెచ్‌పీబి సర్జన్ డాక్టర్ అమర్నాథ్ ప్రజలు, డాక్టర్లతో కలిసి వాకథాన్‌లను నిర్వహించారు. వాకథాన్‌ను సైఫాబాద్ ఏసీపీ సంజయ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం హాస్పిటల్‌లో లివర్ మార్పిడి చేయించుకొని ఆరోగ్యవంతమైన జీవితం సాగిస్తున్న వారిని హాస్పిటల్ యాజమాన్యం ప్రత్యేకంగా త్కరించింది. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌ప్లాంట్ అనస్థీషియాలజిస్ట్‌లు డాక్టర్ స్మిత్, గణేష్, కాలేయ మార్పిడి శస్త్రవైద్యుడు రాజగోపాల్ ఆచార్య, హైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్ వ్యవస్థావకులు రవీందర్‌తో పాటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హస్తం గుర్తుకు ఓటు వేద్దాం కాంగ్రెస్ అభ్యర్థినీ గెలిపిద్దాం

### వి.జగదీశ్వర్ గౌడ్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియపూర్ డివిజన్ పరిధిలోని మియపూర్ గ్రామం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్,చేవెళ్ల అభ్యర్థి.డాక్టర్.జి.రంజిత్ రెడ్డి తనయుడు.ఆర్యన్ రెడ్డి స్థానిక నాయకులు ఇలియస్ షరీఫ్,వీరేందర్ గౌడ్,మన్నెపల్లి సాంబశివరావు



ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న మోదీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని,కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పవలసిన సమయం వచ్చిందని,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,మహిళలు, ప్రజలు,యువకులు తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరు..!

**వంశీ చందర్ రెడ్డి గెలుపు ఖాయం..!**
**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

నందిగామ, ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి):
మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి



శంకర్ అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ వెళుతున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% వంశీ చందర్ రెడ్డి గెలుపు ఖాయమని ఎవ్వరు ఎన్ని కుట్రలు చేసినా మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థిని బారి మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్ గౌడ్, జిల్లెలా బాల్రెడ్డి, టైలర్ కృష్ణ, అంజయ్య, అంజయ్య, మాజీ సర్పంచ్ మల్లేష్, సర్పంచ్ సీతారాం, ప్రభాకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి

**చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పామేన బీమ్ భరత్**
**చేవెళ్ల మండలం రేగడి ఘనాపూర్ గ్రామం లో శ్రీ పోచమ్మ దేవి, నాగ, గ్రామ నాభి శిల సహిత ద్వజ స్థభ ప్రతిష్ట మహోత్సవం.**

చేవెళ్ల ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):
ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను పెంపొదించుకోవాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేన బీమ్ భరత్ అన్నారు.శుక్రవారం చేవెళ్ల మండలం రేగడి ఘనాపూర్ గ్రామం లో శ్రీ పోచమ్మ దేవి, నాగ, గ్రామ నాభి శిల సహిత ద్వజ స్థభ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ భీమ్ భరత్ పొల్యూషన్ బోర్డ్ సభ్యులు ఛింపుల సత్యనారాయణ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భీమ్ భరత్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ





ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలన్నారు. గ్రామాల్లో గ్రామ దేవతల ప్రతిష్ట పూజలు చేయాలన్నారు. గ్రామస్తులను చల్లగా చూస్తూ పంటలను పచ్చగా ఉండేలా గ్రామాన్ని కాపు కాస్తు రక్షించే దేవత అన్నారు.ప్రజలు భక్తి భావంతో మెలగాలన్నారు.ప్రజలు ఆధ్యాత్మికతను అలవరుచుకున్నప్పుడే మానసిక ప్రశాతంత పొందవచ్చున్నారు. ఆధ్మాత్మిక చింతనను దైనందిక జీవితంలో భాగంగా చేసుకోవడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ లు వెంకట్ రెడ్డి, నర్సింహాలు, రాంరెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గిరిదర్ రెడ్డి, యువ నాయకుడు రఘు వీర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గుండాల రాములు, చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీ పెంటయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈదుల పల్లి రాములు, టీయూడబ్ల్యూజె జర్నలిస్ట్ సంఘం జిల్లా హౌసింగ్ సొసైటీ ఉపాధ్యక్షులు రాజేష్, కాంగ్రెస్ నాయకులు సామ అంజి రెడ్డి, చంద్ర రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, పల్గుట శ్రీనివాస్, పాండు, మాణిక్యం, యాదిరెడ్డి, కావడి తిరుపతి రెడ్డి, విజేందర్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, సిర కృష్ణ రెడ్డి, వెంకటేష్ గుప్తా, శ్రీకాంత్ రెడ్డి, దినేష్ రెడ్డి, శివానోళ్ల మాణిక్య రెడ్డి, బీజేపీ మండలం అధ్యక్షులు పాండు రంగారెడ్డి, నీలయొళ్ల నిల్ రెడ్డి, తిప్పని బుచ్చి రెడ్డి, ఉమశంకర్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



**హుజురాబాద్ / ప్రజాజ్యోతి :** హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు, 24వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ మహిళలు, నాయకులు, టిపిసిసి ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గునిగంటి శ్రీనివాస్, ముక్క శ్రీనివాస్, సందమల్ల రాజమొగిలి జూపాక నర్సింగ్గం, ముక్క రమేష్, ముక్క రఘుపతి, ముక్క మధు, గునిగంటి అశోక్, పిట్టల రవి, పిట్టల సమ్మయ్య, సందమల్ల సంపత్, బంటు రాజమల్లు, ముక్క ఐలయ్య, కాతం లక్ష్మీ, సందమల్ల రాణి, బంటు సరోజన, ముక్క సబిత, సందమల్ల సుజాత, గునిగంటి లలిత లతో పాటు అదిక సంఖ్య లో కార్యకర్తలు నాయకులు బి.ఆర్.ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సందమల్ల నరేష్, బత్తిని రవీందర్, కిరన్ రెడ్డి, సందమల్ల బాబు, దుబాసి బాబు, పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అంధించాలి

– కలెక్టర్ అనురాగ్ జయంతి సబ్ సెంటర్ల తనిఖీ





**గంభీరావుపేట, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ దవాఖానాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అంధించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్, ముచ్చర్లలోని ఆరోగ్య సబ్ సెంటర్లను కలెక్టర్ అనురాగ్ జయంతి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా వైద్య కేంద్రాల్లో రోగులకు అందిస్తున్న సేవలు, ఓపీ రిజిస్టర్, మందుల నిల్వలు పరిశీలించారు. రోగులకు అందిస్తున్న సేవలు, టీకాల పంపిణీ, ఆయా సెంటర్ల పరిధిలో షుగర్, బీపీ, ఎనీమియా, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, గర్భిణులకు పరీక్షలు, కాన్పుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ డీఎంహెచ్ఓ డాక్టర్ సుమన్ మోహన్ రావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రజిత, ప్రోగ్రాం ఆఫీసర్ ఉమాదేవి, మెడికల్ ఆఫీసర్ వేణుగోపాల్ రావు, ఎంఎల్ హెచ్ పీలు శివాని, వనజ తదితరులు పాల్గొన్నారు.

## గూడు చెదిరింది.. గుండె పగిలింది

– దాతల సహాయం కోసం ఎదురుచూపు

– ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకోలు





**కోనరావుపేట ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):** నిత్యం రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడి పిల్లలను పోషించుకునే ఆ నిరుపేద కుటుంబంపై ప్రకృతి కన్నెర్ర చేయడంతో ఉన్న కాస్త గూడు చెదిరిపోయింది. దీనితో ఆ నిరుపేద కుటుంబం చేసేదేం లేక మౌనంగా రోదిస్తూ ఆపన్న హస్తం కోసం వేచి చూస్తుంది. వివరాల్లోకి వెళితే రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన గౌరు లక్ష్మి తన ఇద్దరు పిల్లలతో కూలి నాలి చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది, భర్త నర్సయ్య అప్పులను తీర్చే మార్గం లేక పొట్ట చేత పట్టుకుని ఉపాధి నిమిత్తం దుబాయ్ కి వలస వెళ్లాడు. అట్టి నిరుపేద కుటుంబం పై ప్రకృతి కన్నెర చేసింది. గురువారం రాత్రి వీచినా భారీ ఈదురు గాలులతో వారి ఇంటి పైకప్పు రేకులు ఎగిరిపోవడంతో వారు గూడు లేక నిరాశ్రయులయ్యారు. దీనితో చేసేదేమీ లేక మౌనంగా రోదిస్తూ, దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

### పార్లమెంట్ సన్నాహక

## సమావేశాన్ని విజయవంతం చేయండి

– కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా



**కోనరావుపేట ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రాజశ్రీ గార్డెన్ లో శనివారం జరగబోయే పార్లమెంట్ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా పిలుపునిచ్చారు. అనంతరం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలు సమావేశాన్ని ఏర్పాటు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇట్టి సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరవుతారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించే ఏ అభ్యర్థి నైనా, జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. జరిగిన శాసనసభ ఎన్నికల మాదిరిగానే కోనరావుపేట మండలం నుండి కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీ సాధించే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని ఆయన కోరారు. కరీంనగర్ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగరవేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికునిడిల పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, జిల్లా కార్యదర్శి కచ్చకాయల ఎల్లయ్య,బైరాగోని నందు గౌడ్,గొట్టే రుక్మిణి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోర్ర రవీందర్, రాస రవీందర్ రెడ్డి, పెంతల శ్రీనివాస్, మల్యాల మనోజ్, దేవరకొండ చారి, వంగపల్లి శోభన్, మందాల లింబయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు అందజేత



**ఇల్లంతకుంట ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి)** మండలంలోని పత్తికుంటపల్లి గ్రామానికి చెందిన పాడి రైతు గుడిసె ముత్తవ్వ – బాలమల్లు కూతురు వినీత ( అర్చన ) వివాహానికి కరీంనగర్ డైరీ తరపున రూట్ సూపర్వైజర్ వెంకట్రాంరెడ్డి పుస్తె మట్టెలు అందించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ డైరీ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అందులో కళ్యాణమస్తు పథకంలో భాగంగా ఆడబిడ్డకు పుస్తె మట్టెలు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు సింగిరెడ్డి రమ – మనోహర్ రెడ్డి,మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య యాదవ్,కార్యదర్శి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఓటరు తప్పనిసరిగా

## ఓటు హక్కు వినియోగించుకోవాలి

– రామగుండం కార్పోరేషన్ కమిషనర్ శ్రీకాంత్



**గోదావరిఖని, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)** రానున్న లోక్ సభ ఎన్నికల్లో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ కోరారు. రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ వైద్య కళాశాల , ఆర్ ఎఫ్ సి ఎల్ సంస్థ ప్రాంగణాల్లో వేర్వేరుగా స్వీప్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం , వర్గం , కులం , జాతి , భాష ప్రలోభాలకు, ఒత్తిడులకు లోను కాకుండా నిర్భీతిగా , నిజాయితీగా ఓటు వేయాలని సూచించారు. ప్రతి ఎన్నికల్లో తాము నిర్భయంగా ఓటు వేయడంతో పాటు తమ తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు, బంధుమిత్రులను ఓటు హక్కు వినియోగించుకునేలా అభ్యర్థిస్తామని ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థినీ విద్యార్థులతో పాటు ఆర్ ఎఫ్ సి ఎల్ ఉద్యోగులు , కార్మికుల చే ప్రతిజ్ఞ చేయించారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

– తహసీల్దార్ జహీద్ పాషా



**కాల్వశ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి) ఏప్రిల్ 19** ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ జహీద్ పాషా ప్రజలకు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చిన్న రాతి పల్లి గ్రామంలో ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తూ గ్రామంలో గ్రామస్తులతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఉదయశ్రీ జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్ రెవెన్యూ సిబ్బంది రాజయ్య స్వామి రమేష్ మల్లేష్ వీఆర్ఏలు బి ఎల్ వోలు గ్రామ సెక్రెటరీ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓ మహాత్ముడా ఎమ్మెల్యేగా నీ సేవలు మరువలేనివి

– ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 19 :** ఓ మహాత్ముడా ఎమ్మెల్యేగా పెద్దపల్లి నియోజకవర్గానికి స్వర్గీయ గిట్ల ముకుంద రెడ్డి చేసిన సేవలు వెలకట్టలేనివని పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరామరావు స్వర్గీయ గిట్ల ముకుంద రెడ్డిని కొనియాడారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఆయన స్వగ్రామమైన కూనారం గ్రామంలో ఆయన పదవ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు ఆయన ఘాట్ వద్ద పూలమాలలు వేసి నివాళుల ర్పించారుఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు గిట్ల రాజేందర్ రెడ్డి మనుమడు గిట్ల మనీష్ రెడ్డిఎంపీపీ నూనెటి కుమార్ యాదవ్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గా జన వేణసదయ్యకాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి మునీర్ఎంపీటీసీకొల్లూరి రాజమల్లుసర్పంచ్ డొంకన విజయ మొగిలినాయకులు నారగోని లక్ష్మణ్ కొమ్ము కుమార్ శ్రీకాంత్ బంధారపు మల్లయ్య గీసా రాజయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బండి సంజయ్‌ని కరీంనగర్ నుండే ఓడించాలి

– పొన్నం ఎంపీగా ఉన్నప్పుడు చేసింది తప్ప బండి చేసిందేమి లేదు

– బండి సంజయ్ రాజన్న, కొండగట్టు అలయాలకు నిధులు తేలేదు

– పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీ గెలిపించాలి

– ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్

**కరీంనగర్, ఏప్రిల్ 19, (ప్రజాజ్యోతి):** నాలుగు మాసాల క్రితం ఉన్న ఉత్సాహం మరింత జోడించి మే 13న జరిగే ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గంలో మరింత మెజారిటీ అందించాలని, నియతృత్వం పాలన సాగిస్తున్న బీజేపీనీ ఓడించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఇండియా కూటమి నీ అధికారంలోకి తీసుకోచ్చేలా పని చేయాలని అన్నారు. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేశారని, 4 వేల కిలోమీటర్ల పాదయాత్ర చేశారని, దేశం కోసం ఇంత పాదయాత్ర ఎవరు చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలతో ఉంటుందని చేసిన భారత్ జోడో యాత్ర ప్రపంచాన్ని కదిలించిందన్నారు. రెండోసారి మణిపూర్ నుండి ముంబై వరకు యాత్ర చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం మంచి కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్నామన్నారు. కాంగ్రెస్ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, మహిళలకు ఉచిత ప్రయాణం,500 కి గ్యాస్ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. 10 లక్షల ఆరోగ్య శ్రీ అందిస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామన్నారు. నల్లధనం వెలిసితిసి ప్రతి పేదవాడి ఖాతాలో 15 లక్షలు వేస్తామని, 15 పైసలు కూడా పడలేదన్నారు. శ్రీరామ నవమి కళ్యాణం లో మేమంతా పాల్గొన్నామని, శ్రీరాముడు అందరివాడని, తాతల కాలం నుండి పూజిస్తున్నామన్నారు. రాముడి మీద బీజేపీకి ఎంత హక్కు ఉందో కాంగ్రెస్ కి అంత హక్కు ఉందన్నారు. రాముడి అందరి వాడని, తల్లి గురించి మాట్లాడిన బండి సంజయ్ కి ఓటమి హుస్నాబాద్ నుండే మొదలవాలన్నారు. బండి సంజయ్ నీ కరీంనగర్ నుండే ఒదించాలని, అలాంటి వాడిని ఓడించడానికి కాంగ్రెస్ కార్యకర్తలంతా కదిలి రావాలన్నారు. పొన్నం ప్రభాకర్ ఎంపిగా ఉన్నప్పుడు చేసింది తప్ప బండి సంజయ్ చేశాడో చెప్పాలన్నారు. కాంగ్రెస్ కి భారీ మెజారిటీ ఇవ్వాలని, బండి సంజయ్ మాట్లాడితే మతం తప్ప నియోజకవర్గానికి ఏం తెచ్చాడని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ పథకం ద్వారా వేములవాడ రాజన్న ఆలయం కొండగట్టు కి నిధులు ఎందుకు తేలేదన్నారు.



పొన్నం ప్రభాకర్ కి హుస్నాబాద్ నుండి ఎంత మెజారిటీ ఇచ్చారో అంతకు మించి మెజారిటీ పార్లమెంట్ ఎన్నికల్లో ఇవ్వాలన్నారు. పొన్నం ప్రభాకర్ చరిత్రాత్మక కుల గణన బిల్లు ప్రవేశపెట్టారని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కుల గణన అంశాన్ని చేర్చిందన్నారు. కుల గణన పూర్తయితే అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

– అదనపు కలెక్టర్ రాంబాబు



**కథలాపూర్, ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి):** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం వెంటవెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని, ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. రాంబాబు అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని దులూరు, తకల్లపెల్లి, బొమ్మెన గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలున్నా రైతులు మా దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. డిటిసిఎస్ శ్రీనివాస్, అజర్, ఏపీఎం నరహరి, సిసి విజయ నిర్మల, వివోఏలు స్వప్న, శ్రీకాంత్, స్వప్న, వనజ, రైతులు పాల్గొన్నారు.

## ఎన్నికల సందేహాల నివృత్తికి, ఫిర్యాదుల నమోదుకు కంట్రోల్ రూం ఏర్పాటు

– సహాయ ఎన్నికల అధికారి బి గంగయ్య



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ -19:** ఎన్నికల సందేహాల నివృత్తికి, ఫిర్యాదులు నమోదు చేయడానికి 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని పెద్దపల్లి సహాయ ఎన్నికల అధికారి బి.గంగయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో 02-పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గం లోని 025- పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో రెవిన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో సందేహాల నివృత్తి కొరకు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదులు నమోదు చేయడానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఇది ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రతిరోజు 24 గంటల పాటు అందుబాటులో ఉంటుందని, ఎన్నికల నిర్వహణ పట్ల సందేహాలు, ఫిర్యాదుల నమోదుకు కంట్రోల్ రూమ్ నెంబర్ 9398993638 నందు సంప్రదించాలని బి.గంగయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కేంద్ర పోలీసు బలగాల కవాతు



**కథలాపూర్, ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి):** త్వరలో జరుగనున్న లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా, వారిలో విశ్వాసాన్ని పెంపొందించే చర్యల్లో భాగంగా శుక్రవారం కథలాపూర్ మండల కేంద్రంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి మండలం కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఉమామహేశ్వరరావు, సీఐ సురేష్ బాబు, ఎస్సైలు నవీన్ కుమార్, కిరణ్ కుమార్, పోలీసు సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న ఐఏఎస్ అశ్విని పాండే




**వేములవాడ, ఏప్రిల్ 19, (ప్రజాజ్యోతి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని శుక్రవారం కరీంనగర్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు అశ్విని పాండే దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వారికి వేదోక్త ఆశీర్వచనం చేశారు. ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.

# గిరిజన విద్యాభివృద్ధి కోసం పటిష్ట చర్యలు చేపట్టాలి

## ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు తెరిచే నాటికి మరమ్మత్తులు పూర్తి చేయాలి
## విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి: ఐటీడీఏ పిఓ ప్రతీక్ జైన్

భద్రాచలం, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి
గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు తిరిగి పాఠశాలలు తెరిచే నాటికి ఏమైనా మరమ్మత్తులు ఉ



ంటే చేయించే విధంగా సంబంధిత ప్రత్యేక అధికారులు బాధ్యత తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం తన ఛాంబర్ లో గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల విద్యను పటిష్టంగా అమలు చేయడానికి అలాగే విద్యాభివృద్ధి కొరకు ప్రత్యేక దృష్టి సారించి వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించుట కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన అన్నారు. అందుకు ఏటీడీవో పరిధిలోని పాఠశాలల్లో కావలసిన మౌలిక వసతులు ముఖ్యంగా పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థుల హాజరు శాతం 100% ఉండేలా హెచ్ఎం లతోపాటు ప్రత్యేక అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా డార్మెటరీ రూములపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఏ పాఠశాలలోనైనా డార్మెటరీ రూములు పాడైపోతే వెంటనే మరమ్మతులు చేయించాలని అన్నారు. మరుగుదొడ్లు టాయిలెట్ రూమ్స్ ఎన్ని పని చేస్తున్నవి, మరమ్మత్తులో ఉన్నవి వాటికి సంబంధించిన వివరాలు త్వరగా తెప్పించాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ కు ఆదేశించారు. ప్రతి పాఠశాలలో టాయిలెట్స్ రూమ్స్ మాత్రం పిల్లలకు పనికొచ్చే విధంగా తీర్చిదిద్దాలని,12 జూన్ లోగా డార్మెటు రూములు మంచిగా ఉండాలని అలాగే మంచాలు, డైనింగ్ హాల్స్ ,లాబరేటరీలు ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, అన్ని సక్రమంగా సమకూర్చాలని అన్నారు. పాఠశాలల్లో పనికిరాని స్క్రాప్ కు సంబంధించిన వస్తువులు ఏమైనా ఉంటే సబ్ డివిజన్ కమిటీ ద్వారా వాటిని పరిశీలించి తొలగించాలని అన్నారు. అలాగే ప్రత్యేక అధికారులు పాఠశాలలకు వైట్ వాష్ మరియు ఫ్లోరింగ్ రిపేరింగ్ మంచాలు కటింగ్ చేయించి విద్యార్థులందరికీ అందే విధంగా చూడాలని అన్నారు. డార్మెటరీ మంచిగా చేయించిన తర్వాత వాటి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే అవి పాడైపోయినట్టు తన దృష్టికి వస్తే సంబంధిత వార్డెన్లపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని, స్పెషల్ ఆఫీసర్లు తప్పనిసరిగా వారికి కేటాయించిన పాఠశాలలకు సందర్శిస్తూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్ఓ సురేష్ బాబు, ఉద్యానవన అధికారి అశోక్ కుమార్, ఏడీ అగ్రికల్చర్ భాస్కరన్, జేడియం హరికృష్ణ, ఏటీడీవోలు మరియు జి సి డి ఓ, డి ఇ లు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు దరఖాస్తుల ఆహ్వానం

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి:
రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సహకారంతో జిల్లా యువజన జన క్రీడల కార్యాలయం ఆధ్వర్యంలో మే 01వ తేదీ నుండి 31వ తేదీ వరకు 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు జిల్లాలో ప్రాచుర్యం పొందిన క్రీడల్లో గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించబోయే వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు (నాన్ రెసిడెన్షియల్ ) లకు గాను సీనియర్ క్రీడాకారులు, జాతీయస్థాయి క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయుల నుండి దరఖాస్తు కోరుతున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి శుక్రవారం ఎం పరంధామ రెడ్డి ప్రకటనలో తెలిపారు. సీనియర్ క్రీడాకారులు, జాతీయ స్థాయి క్రీడాకారులు అయితే వారు సాధించిన ప్రగతికి సంబంధించిన ధ్రువపత్రాల కాపీలను కూడా దరఖాస్తు వెంట జత చేయాలని, ఒక్కొక్కరు ఏదేని ఒక్క క్రీడకు మాత్రమే శిక్షణ ఇచ్చుటకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థానికంగా ఉండి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించగలిగే వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులను జీ-19, జిల్లా యోజన క్రీడల కార్యాలయం, కలెక్టరేట్ నందు వ్యక్తిగతంగా ఏప్రిల్ 24వ తేదీ సాయంత్రం నాలుగు గంటల లోపు సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలను జిల్లా యోజన క్రీడల కార్యాలయం నందు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## మట్టా యువసేన చలివేంద్రానికి మజ్జిగ,మంచినీళ్లు వితరణ

### స్వాగత్ ఫ్యామిలీ రెస్టారెంట్ యాజమాన్యం

కల్లూరు ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):
మట్టా యూత్ ఆధ్వర్యంలో మంచినీళ్లు,మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రతిరోజు జరుగుతున్న విషయం ఆ రోడ్లో ఉన్న వారందరికీ తెలిసిందే.దీనిలో భాగంగా స్వాగత్ రెస్టారెంట్ యాజమాన్యం సయ్యద్ ఆసిఫ్,అడపాల వీరబాబు శుక్రవారం



మట్టా యువసేన చలివేంద్రానికి మజ్జిగ మంచినీళ్లను అందజేసి, అటుగా వెళుతున్న బాటసారులకు వారే స్వయంగా దగ్గరుండి మజ్జిగ పంపిణీ చేశారు.కమిటీ వారు దాతలకు మట్టా యువసేన తరపున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ వేసవికాలంలో మంచినీళ్లు,మజ్జిగ బాటసారులకు అందజేయటం ప్రజల దాహార్తిని తీర్చటం ఎంతో ఆనందంగా ఉంది మట్ట యువసేన సభ్యులు తెలియజేశారు. మండుటెండలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటుకు సహకరించి ఎమ్మెల్యే మట్టా రాగమయికి,కమిటీ వారికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్డి ఉస్మాన్ యాసా శ్రీకాంత్ ఎనుముల రాము దామాల సురేష్ కాంగ్రెస్ సాంబ పొన్నూరు వెంకటేశ్వరరావు ఎస్డి రహమత్ పసుపులేటి శ్రీను తోట సుబ్బారావు బొల్లం ఉపేంద్ర గౌడ్ బొడ్డు తిరుపతిరావు గౌడ్ తండు రాములు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూరు శాతం ఫలితాలు సాధించిన టి.ఎల్. పేట విద్యార్థులు

### గురుకుల ప్రవేశ ఫలితాల్లో రికార్డు.

ఏన్కూర్ - ఏప్రిల్ 19. ప్రజాజ్యోతి
ఏన్కూరు మండలం తూతక లింగన్నపేట గ్రామానికి చెందిన విద్యార్థులు గురుకుల విద్యాలయాలలో ఐదవ తరగతి ప్రవేశ పరీక్షా ఫలితాలలో తమ ప్రతిభ కనబరిచారు. 12 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా, 12 మందికి గురుకుల




విద్యాలయాలలో సీట్లు సాధించారు. ఏన్కూరు, వైరా, రెబ్బవరం, బూర్గంపహాడ్ తదితర గురుకుల విద్యాలయాలలో సీట్లు సాధించారు. వీరంతా టి.ఎల్ పేటలోని జుజ్జూరి కృష్ణమాచారి దగ్గర శిక్షణ పొందారు. ఎన్నో ఏళ్ల నుంచి ఈ గ్రామానికి చెందిన విద్యార్థులు అత్యధిక ఫలితాలు సాధిస్తూ జిల్లాలోనే మంచి గుర్తింపు తీసుకొచ్చారు. గత ఏడాది 22 మంది విద్యార్థులకు, 21 మంది సీట్లు సాధించిన సంగతి తెలిసిందే సీట్లు సాధించిన విద్యార్థులను ట్యూషన్ మాస్టర్ కృష్ణమాచారని గ్రామస్తులు అభినందించారు.

## ఐఎఫ్టియులో చేరిన డోలమైట్ కార్మికులు

కారేపల్లి,ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి
సింగరేణి మండల పరిధిలోని మాదారం స్టీల్ ప్లాంట్ రైల్వేసైడింగ్ కార్మికులు శుక్రవారం సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్




యాకోబ్ షావలి, కార్మిక సంఘాల ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామయ్య సమక్షంలో ఐఎఫ్టియు యూనియన్ లో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదారం డోలమైట్లో కాంట్రాక్టర్ల ఇష్టా రాజ్యం నడుస్తుందని,డోలమైట్ అధికారుల పర్యవేక్షణ కొరబడడమే దీనికి ప్రధాన కారణమని
విమర్శించారు.కార్మికులకు 26 మస్టర్ల పనిదినం తోపాటు చట్టబద్ధ హక్కులు సౌకర్యాలు లేకుండా చేశారని,నెలలో కేవలం 17 రోజులు మాత్రమే పని దినాలు కల్పించడం మూలాన కార్మికులు పూటగడమే కష్టంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.పదిమంది కార్మికులుహాసీఐటీయూ నుండిహా చేరడం అభినందనీయమని,కార్మికుల హక్కుల కోసం నిరంతరం శ్రమించే నికార్సైన యూనియన్ ఐఎఫ్టియు అనికొనియాడారు.ఈ కార్యక్రమంల షేక్ పాష,బాదావత్ వీరు,ఇస్లావత్ హుస్సేన్,షేక్ ఇబ్రహీం, లక్ష్మీనారాయణ,కళావతి,వీరన్న,ప్రసాద్ ఎస్కే నాగుల్ మీరా జి.రవికుమార్ లతో పాటు ఐఎఫ్టియు ఖమ్మం ఏరియా కార్యదర్శి కోయల శ్రీనివాస్,జిసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద డివిజన్ నాయకులు గూగులోత్ తేజ,సింగరేణి రిటైర్డ్ ఐఎఫ్టియు నాయకులు ధారావత్ శక్రు,తదితరులు పాల్గొన్నారు.

## జన జాతరకు భారీగా తరలిన భద్రాద్రి కాంగ్రెస్ శ్రేణులు

### నూతనోత్సాహంలో కాంగ్రెస్ శ్రేణులు
### స్థానిక నేతలను సమన్వయపరిచిన తెల్లం

భద్రాచలం, 19 ఏప్రిల్ , ప్రజాజ్యోతి :
మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు నేతృత్వంలో శుక్రవారం మానుకోటలో జరిగిన జన జాతర భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ శ్రేణులు విశేష సంఖ్యలో తరలి హాజరయ్యారు. గత రెండు రోజులుగా భద్రాచలం పట్టణంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులతో సమావేశాలు నిర్వహించిన డాక్టర్ తెల్లం వెంకటరావు ఆ దిశగా సఫలీకృతుడయ్యారనే చెప్పవచ్చు. ఆయన సీనియర్ నాయకులను కలసి సమిష్టిగా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేద్దామని కోరడంతో సరేనన్న నాయకులు తమ వంతుగా భారీగా జన సమీకరణ చేసి 150 కార్లలో జన జాతర బహిరంగ సభకు హాజరయ్యారు. టి పి సి సి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ లీడర్లను సమన్వయపరచి పోరిక బలరాం నాయక్ విజయానికి బాటలు వేసేదిశగా ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు తన రాజకీయ చతురతను ఉపయోగిస్తున్నారు. శుక్రవారం ఉదయం నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకొని ఎంతో ఉత్సాహంగా మహబూబాబాద్ కు తరలి వెళ్లారు. ఈ ఉత్సాహం చూస్తుంటే భద్రాచలం నియోజకవర్గంలో బలరాముడికి అత్యధిక మెజార్టీ రావడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. భద్రాచలంలో సుదీర్ఘ రాజకీయ



అనుభవం ఉన్న బుడగం శ్రీనివాస్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, సరెళ్ళ నరేష్ వంటి నాయకుల సమన్వయం చేసుకుంటూ పనిచేస్తే రానున్న పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ విజయం కోసం కృషి చేస్తే గెలుపు తథ్యమని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## ఉపాధి హామీ కూలీలకు సకాలంలో వేతనం ఇవ్వాలి

చర్ల, 19 ఏప్రిల్, ప్రజాజ్యోతి:
ఉపాధి హామీ కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం వల్ల వారు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని సిపిఐ ఎంఎల్



న్యూడెమోక్రసీ చర్ల, దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి.సతీష్ అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో శుక్రవారం న్యూ డెమోక్రసీ అనుబంధ సంఘమైన అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పని ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇంచార్జ్ ఏపీవో సాంబశివరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముసలి.సతీష్ మాట్లాడుతూ మండుటెండలో కష్టపడి పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యారన్నారు. రద్దు చేసిన అలవెన్స్ లను పునరుద్ధరించాలని, వారానికి ఒకసారి మస్టర్ల స్లిప్పులను ఇవ్వాలని కోరారు. పని ప్రదేశంలో మరణించిన కూలీలకు 40 లక్షల రూపాయల భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

పని ప్రదేశాలలో ఉపాధి హామీ కూలీలకు టెంటు తాగునీరు మెడికల్ కిట్ వంటి సౌకర్యాలను కల్పించడంలోనూ, పనిముట్లు ఇవ్వడంలోనూ అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో తెలపాలన్నారు.
ఎండ తీవ్రత పెరుగుతున్నందున పని ప్రదేశాలలో తాగునీరు, మజ్జిగ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని కోరారు. కొలతలతో సంబంధం లేకుండా ఉపాధి కూలీలకు కనీస వేతన చట్టం ప్రకారం రోజుకు 750 రూపాయలు వేతనం ఇవ్వాలని, గ్రామాలలో సర్వే నిర్వహించి జాబ్ కార్డు లేని వారికి జాబ్ కార్డు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు నరసింహ, గగనం లక్ష్మీ, వనరాశి సారవ్వ, చింతల సమ్మక్క, వనరాశి సమ్మక్క, చింతల లక్ష్మి, రజిత, పెంటమ్మ, సావిత్రి, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి ఖర్చు నిఘా బృందాలతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి
లోకసభ సాధారణ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ లు వేసిన నాటి నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు అభ్యర్థుల ఖర్చుల వివరాలను దినపత్రికలలో వచ్చే పెయిడ్ న్యూస్ పై దృష్టి సారించాలని, సోషల్ మీడియా పై పటిష్ట నిఘా ఉంచాలన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేలా డబ్బు, మద్యం పంపిణీ పై ఫ్లైయింగ్ స్క్వాడ్స్, ఎస్ఎస్టి లు తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సమావేశంలో




ఖచ్చితంగా నమోదు చేయాలని ఖమ్మం లోకసభ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి, శంకర నంద్ మిశ్రా లు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వ్యయ పరిశీలకులు, ఖమ్మం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ఖర్చు నిఘా బృందాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో అన్ని టీంలు సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వర్తించాలని తెలిపారు. డబ్బు, మద్యం, ప్రలోభాల రహిత ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యాంకు ఖాతాలపై నిఘా ఉంచాలన్నారు. డిజిటల్ లావాదేవీలు, అనుమానాస్పద లావాదేవీలను తనిఖీలు చేయాలన్నారు. ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, ఎస్ఎస్టి ల ప్రదేశాలు మార్చుతూ ఉండాలని అన్నారు. జప్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పెద్దమొత్తంలో నగదు జప్తు జరిగినప్పుడు ఐటి శాఖకు సమాచారమిచ్చి, నియమ నిబంధనలను పాటించాలన్నారు. విదేశీ కరెన్సీ పట్టుబడ్డప్పుడు ఇడి కి సమాచార మివ్వాలన్నారు. ర్యాలీ లు, సమావేశాలు నిర్వహించిన పార్టీ ప్రచార ఖర్చులు నిర్ణయించిన రేట్ల ప్రకారం నమోదు చేయాలన్నారు. కరపత్రాలు పోస్టర్లు, ఫ్లెక్సీలు ముద్రించినట్లు, ప్రింటర్, ప్రచురణకర్తలు ఎన్నికల ప్రాతినిధ్యం చట్టం 127 ఏ ప్రకారం నిబంధలను పాటించాలని అన్నారు. ఎంసిఎంసి ద్వారా ఎన్నికలలో ప్రకటనలు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సర్టిఫికేషన్ చేయనున్నట్లు ఎన్నికల సంఘం విడుదల చేసిన రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయ నమోదు చేయాలన్నారు. ఎంసిఎంసి కమిటీ ద్వారా రోజువారీ ఖమ్మం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయన్నారు. 24 ఫ్లయింగ్ స్క్వాడ్, 45 ఎస్ఎస్టీ టీములు ఏర్పాటుచేసి పటిష్ట నిఘా పెట్టినట్లు తెలిపారు. కలెక్టరేట్ లో కంట్రోల్ రూం ఏర్పాటుచేసి సి-విజిల్, 1950 టోల్ ఫ్రీ ఫిర్యాదుల పరిష్కారం, నిఘా బృందాల పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. సువిధ సింగిల్ విండో ద్వారా ఎన్నికల సంబంధ అన్ని అనుమతులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికి 155 దరఖాస్తులు రాగా, 109 పరిష్కరించినట్లు, 22 తిరస్కరణకు గురికాగా, 2 పరిశీలనలో, 14 పెండింగులో, 8 దరఖాస్తులు రద్దు అయినట్లు ఆయన అన్నారు. సాధారణ పౌరులకు ఇబ్బందులు కలగకుండా, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు, అనుమానాస్పద, ఎన్నికల ప్రభావానికి వినియోగిస్తారనే అనుమానితాలపై చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, 12 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు ఏర్పాటుచేసి, తనిఖీలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి వాహనాన్ని తనిఖీలు చేస్తున్నట్లు ఆయన అన్నారు. స్థానిక పోలీసులు తనిఖీలు చేస్తున్నారని, పోలింగ్ కు ముందు డ్రై డే నాడు మిర్రర్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

ఏ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, శిక్షణ నోడల్ అధికారి, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరాం, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ నిఘా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ధ్వజ శిఖర యంత్ర ప్రతిష్ట

ఎర్రుపాలెం, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి:
మండలంలోని పెద్ద గోపవరం రెవెన్యూ పరిధిలోని జమలాపురం ఆర్చి వద్ద ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి సమేత శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి దేవాలయంలో





అంగరంగ వైభవంగా ధ్వజ శిఖర యంత్ర ప్రతిష్ట జరిగినది. ఉదయం ప్రాత:కాల సమయమున మంగళ వాయిద్యాలతో ఆలయంలో మావిడకు తోరణాలు కట్టారు. తదుపరి విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, మండపారాధనలు, దేవస్థాన అర్చకులు కొత్తూరు రాజేశ్వర శాస్త్రి ఆధ్వర్యంలో వేద పండితులు కొత్తూరు వెంకట సీతారామ శర్మ గారితో మహోత్సవం రమణీయంగా ధ్వజ శిఖర యంత్ర ప్రతిష్ట జరిపించారు. విచ్చేసిన భక్తులకు వేసవి తాపం దృశ్య 1000 లీటర్ల మజ్జిగ అందించినారు. వచ్చిన పలు గ్రామాల భక్తులకు విశేషముగా అందరికీ అన్న ప్రసాదము వితరణ చేసినారు. ఈ కార్యక్రమంలో పింగళి శ్రీనివాసరావు, వేముల శ్రీనివాసరావు, లక్కిరెడ్డి వెంకటరామిరెడ్డి, లక్కిరెడ్డి నాగిరెడ్డి, యరమల నారాయణరెడ్డి, వేముల కృష్ణారావు, పెరుగు సాంబశివరావు, వేముల సుబ్బారావు, బోదట్ల సత్యనారాయణ, నీలం వెంకటరామయ్య, శీలం పర్వత రెడ్డి, యరమల సూరారెడ్డి గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థి వినోద్ రావు నామినేషన్ దాఖలు

-శ్రీ స్తంభాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న వినోద రావు
-ఖమ్మంలో ఈ సారి కమలమే: పొంగులేటి సుధాకర్ రెడ్డి

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి.
ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కుటుంబ సమేతంగా మొదట శ్రీ స్తంభాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని నామినేషన్ పత్రాలను స్వామివారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు






నిర్వహించారు అనంతరంఖమ్మం లోక్ సభ బీజేపీ అభ్యర్థిగా తాండ్ర వినోద్ రావు శుక్రవారం ఉదయం 11 గంటలకు నామినేషన్ దాఖలు చేశారు. వినోద్ రావు అభ్యర్థిత్వాన్ని కర్ణాటక- తమిళనాడు బీజేపీ కో ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి బలపర్చారు. బీజేపీ ఖమ్మం అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్షుడు రంగా కిరణ్ వారి వెంట ఉన్నారు. జిల్లా కలెక్టర్ గౌతమ్ నామినేషన్ పాత్రలను స్వీకరించారు. అనంతరం మీడియా పాయింట్ లో విలేకరులతో మాట్లాడుతూ- నామినేషన్ వేసిన వినోద్ రావుకి అభినందనలు తెలియజేస్తూ వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమని సుధాకర్ రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా మోడీ ప్రభంజనం ఉందనీ, ఎన్డీఏ పొందే 400 పై చిలుకు నియోజకవర్గాల్లో ఖమ్మం కూడా ఉంటుందని చెప్పారు. గడిచిన పది సంవత్సరాలలో నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి అమలు పరిచిన సంక్షేమ పథకాలను చూసి దేశ ప్రజలు బీజేపీ కి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. మోడీ నాయకత్వంలో దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో అయిదవ స్థానంలో ఉందని, మూడో సారి బీజేపీ కి ఓటు వేసి వారిని ప్రధానిగా చేస్తే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ లో మన దేశం మూడవ స్థానానికి వెళ్తుందని అన్నారు.
వినోద్ రావు మాట్లాడుతూ అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ దేశాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్న మోడీని మళ్ళీ ప్రధానిగా గెలిపించాలని అన్నారు.
తన విజయం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.రాబోయే ఎన్నికల్లో స్వామి వారి ఆశీస్సులతో ఖమ్మం ప్రజలు ఆశీర్వదించి తనని గెలిపించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి వంశ రాజు, మాజీ మంత్రి సుజన కృష్ణ రంగారావుతో పాటు బీజేపీ కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# అప్రూవర్‌గా మారిన శరత్ చంద్ర రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

కేసులో గతంలో ఈడీ కేసులోనూ శరత్ చంద్ర రెడ్డి అప్రూవర్ గా మారి పలు కీలక విషయాలను వెల్లడించారు. ఇప్పుడు సీబీఐ కేసులోనూ శరత్ చంద్రారెడ్డి అప్రూవల్ గా మారడం కీలకంగా మారింది. ఢిల్లీ లిక్కర్ కేసులో సీబీఐ నమోదు చేసిన కేసులో ఇప్పటికే మాగుంట రాఘవ, దినేష్ అరోరాలు అప్రూవర్లుగా మారారు. తెలంగాణలో భూముల కొనుగోలు లావాదేవీల వ్యవహారాల్లో శరత్ చంద్రారెడ్డిని, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెదిరించారని ఇప్పటికే సీబీఐ ఆమెపై అభియోగాలు మోపింది. దీంతో ఈ కేసులో శరత్ చంద్రారెడ్డి అప్రూవర్ గా మారడంతో కవితకు సంబంధించిన పలు విషయాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.



# ఇరాన్‌పై ప్రతీకార దాడులు

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించారు. ఇరాన్‌లో శుక్రవారం తెల్లవారుజామున పెద్ద ఎత్తున పేలుడు శబ్దాలు వినిపించినట్లు వార్తలు వెలువడిన కాసేపటికే సదరు అధికారి ఈ విధంగా స్పందించారు. తమ దేశంపై పరిమిత స్థాయిలో దాడికి దిగినా.. పరిణామాలు తీవ్రంగానే ఉంటాయని ఇజ్రాయెల్‌ను ఇరాన్ ప్రధాని ఇబ్రహీం రైసీ హెచ్చరించిన రోజు వ్యవధిలో ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి. తాము మరింత భారీ దాడులకు దిగితే ఇజ్రాయెల్ మిగలదని ఆయన తేల్చి చెప్పారు. ఇరాన్‌లో అణు కార్యక్రమాలకు కేంద్రంగా ఉన్న ఇస్ఫహాన్ నగరంలో శుక్రవారం ఉదయం భారీ పేలుడు శబ్దాలు వినిపించినట్లు స్థానికులు తెలిపారు. అవి ఏంటనేది ఇంకా అక్కడి ప్రభుత్వం అధికారికంగా వెల్లడించలేదు. కానీ, ముందు జాగ్రత్తగా దేశవ్యాప్తంగా గగనతలాన్ని మూసివేసింది. వాణిజ్య, పౌర విమానాలకు అనుమతులను రద్దు చేసింది. మరికొన్నింటిని ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించారు. ఆ నగరంలో అతిపెద్ద సైనిక శిబిరంతో పాటు పలు అణు కేంద్రాలు



ఉన్నాయి. మరోవైపు ఇరాన్ తమ గగనతల రక్షణ వ్యవస్థను యాక్టివేట్ చేసినట్లు అక్కడి అధికారిక మీడియా ఐఆర్ఎన్ఏ వెల్లడించింది. అలాగే ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను సైతం సిద్ధం చేసింది. గుర్తు తెలియని మినీ డ్రోన్లను ధ్వంసం చేయడానికి ఈ చర్య తీసుకొన్నట్లు ఓ ప్రభుత్వ అధికారిని ఉటంకిస్తూ ఇరాన్ మీడియా ఐఆర్ఐబీ వెల్లడించింది. సిరియాలోని తమ రాయబార కార్యాలయంపై ఇటీవల జరిగిన గగనతల దాడి ఇజ్రాయెల్ పనేనని ఇరాన్ భావిస్తోంది. ఆ దాడిలో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ దళానికి చెందిన ఏడుగురు సైనికాధికారులు మృతి చెందారు. దానికి ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించిన ఇరాన్.. శనివారం ఏకంగా 170 డ్రోన్లు, 30కి పైగా క్రూజ్, 120కి పైగా బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడింది. 'ఆపరేషన్ ట్రూ ప్రామిస్' పేరుతో విడతల వారీగా డ్రోన్లను ప్రయోగించింది. తర్వాత సైనిక స్థావరాలే లక్ష్యంగా క్రూజ్, బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేసింది. దీంతో అప్రమత్తమైన ఇజ్రాయెల్.. ఇరాక్ గగనతలం మీదుగా వస్తున్న డ్రోన్లను బహుళ అంచెల రక్షణ వ్యవస్థతో కూల్చివేసింది. క్రూజ్ క్షిపణులనూ విజయవంతంగా అడ్డుకుంది. 'ఆపరేషన్ ట్రూ ప్రామిస్'లో ఇరాన్‌తో పాటు.. ఆ దేశానికి మద్దతిస్తున్న లెబనాన్, సిరియా, ఇరాక్‌లోని మిలిటెంట్ సంస్థలూ పాల్గొన్నాయి. ఇజ్రాయెల్‌పై డ్రోన్లు, రాకెట్ల వర్షం కురిపించాయి. వాటన్నిటినీ అమెరికా సహకారంతో టెల్ అవీవ్ సమర్థంగా తిప్పికొట్టింది. అప్పటి నుంచి ఇరాన్‌పై ప్రతీకారం తప్పదని ఇజ్రాయెల్ హెచ్చరిస్తూ వచ్చింది. అమెరికా సహా ప్రపంచ దేశాలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేసినప్పటికీ.. టెల్ అవీవ్ మాత్రం తన ప్రణాళికలను అమలు చేసింది! తాజా పరిణామాలు పశ్చిమాసియా ప్రాంతాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి.

# రుణమాఫీకి కట్టుబడి ఉన్నాం

మొదటిపేజీ తరువాయి..

తప్పు కాదా? అని ప్రశ్నించారు. పరిశ్రమలకు క్వాలిటీ కరెంట్ ఇస్తున్నామన్నారు. ఎవరికైనా సమస్య వస్తే..నా దృష్టికి తెండి ..పరిష్కారం చేస్తా అన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. అలాంటి వారిపై కేసులు పెడతామన్నారు. సమస్యలు పరిష్కారం చేసే ప్రభుత్వమ్ ఉండదని అంటున్నాడు కేసీఆర్.. లకిందులు తప్పస్సు చేసినా ధోకా లేదన్నారు. %=% ట్యాక్స్.. %దీ% ట్యాక్స్ పై భట్టి మాట్లాడుతూ.. తన లాంటి వాళ్ళు తపనతో రాష్ట్రాన్ని నిర్మించే పనిలో ఉన్నామన్నారు. తన లాంటి వాళ్ళను అడ్డుకోవడానికి కొందరు కుట్ర దారులు %=% ట్యాక్స్..




%దీ% ట్యాక్స్ అని ఆరోపిస్తున్నారని తెలిపారు. %జూఎెష% ని పదేళ్ళలో అసలు పట్టించుకోలేదు.. డిండి.. నక్కల గండి లాంటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. 10 లక్షల కోట్లు ఇచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాటలకు బట్టి కౌంటర్ ఇచ్చారు. నిజంగా తెలంగాణ మీద ప్రేమ ఉంటే.. ఖమ్మంలో 2 లక్షల ఎకరాల భూమి ఏపీకి ఇచ్చిందని తెలిపారు. ఆర్డినెన్స్ ఇచ్చి భూములు ఇచ్చేసిందన్నారు. అంబేద్కర్ ప్రాణహిత పూర్తి చేయడానికి 3 వేల ఎకరాలు భూ సేకరణ చేయాల్సి వుండే.. 10 ఏండ్లలో 10 లక్షల కోట్లు కాదు ఇచ్చిందని క్లారిటీ ఇచ్చారు. వాటా గా వచ్చిన డబ్బు 3 లక్షల 70 వేళా 235 కోట్లు అని తెలిపారు. నదిలో నా వాటా ఎంత అనేది తేల్చాలన్నారు. కానీ పదేళ్లు తేల్చలేదని, కేసీఆర్ ఢిల్లీకి వెళ్లినా.. నాజోలికి నువ్వు..నీ జోలికి నేను రాను అని మాట్లాడుకున్నారు తప్పితే.. వాటా కోసం అడగలేదన్నారు. పేదల నుండి తీసుకున్న అసైన్డ్ భూములు వెనక్కి ఇచ్చే ప్లాన్ చేస్తున్నామని భట్టి శుభవార్త చెప్పారు. పాదయాత్రలో హామీల అమలుకు శ్రీకారం చుడతామన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. అలాంటి వారిపై కేసులు పెడతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఫైర్ అయ్యారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలని.. ప్రజలు కూడా సరైన నిర్ణయం తీసుకోవాలి అంటే వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. ప్రజలను ఆందోళన కలిగించే ప్రచారం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రూ.7 వేల కోట్ల బ్యాలెన్స్ ఉంది అంటున్నారు బీఆర్ఎస్ వాళ్ళు.. కాని అప్పటికే ఖజానా %-% 3960కోట్లు ఉందని తెలిపారు. రూ. 7 వేళా కోట్లు ఎవరు తిన్నారు.. ఎటు పోయాయి.. ఎవరి అకౌంట్ లోకి పోయాయి ? అని ప్రశ్నించారు. వాస్తవాలు కప్పిపుచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. నాలుగు నెలల్లో మేము రూ.26 వేళా కోట్ల అప్పులు కట్టినామన్నారు. రూ.3927 కోట్ల పవర్ సబ్సిడీ చెల్లించామన్నారు. డైట్.. మధ్యాహ్నం భోజనం నిధులు.. మహిళా సంఘాలకు నిధులు ఇచ్చామన్నారు. ఆర్థిక పరిస్థితిపై చర్చకు నేను సిద్ధమన్నారు. మార్చి నుండి 15673 మెగావాట్ల డిమాండ్ వచ్చిందని, అయినా.. కట్ లేకుండా పవర్ అందించామని క్లారిటీ ఇచ్చామన్నారు. ఏప్రిల్..మే లో కూడా పవర్ డిమాండ్ ఎంత పెరిగినా.. అందుబాటులో ఉంచాం విద్యుత్ అని తెలిపారు. ఎన్టీపీసీ నుండి విద్యుత్ ఉత్పత్తి చేసి వినియోగదారులకు అందిస్తే.. 8 నుండి 9 రూపాయల యూనిట్ ఖర్చు అవుతుందన్నారు. కానీ సోలార్ పవర్ పెడితే.. 5 రూపాయలకే వచ్చే 25 ఏళ్లకు సప్లై చేస్తాం అంటున్నాయని, అధిక రేటు ఎందుకు పెట్టినట్టు అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ వ్యవహారం పైశాచికతత్వం ఉందన్నారు. రూ. 20 కి యూనిట్ విద్యుత్ కొన్నదని అన్నారు. గ్రీన్ పవర్ ని రాష్ట్రానికి తక్కువ ధరకు అందిస్తామన్నారు. ఏడాది కూడా ఉండదు అంటాడు ఒకాయన.. సమస్యలు పరిష్కారం చేసే ప్రభుత్వమ్ ఉండదని అంటున్నాడు కేసీఆర్.. లకిందులు తప్పస్సు చేసినా ధోకా లేదన్నారు. అంబేద్కర్ ప్రాణహిత పూర్తి చేయడానికి 3 వేల ఎకరాలు భూ సేకరణ చేయాల్సి వుండే.. 10 ఏండ్లలో 10 లక్షల కోట్లు కాదు ఇచ్చిందని క్లారిటీ ఇచ్చారు. వాటా గా వచ్చిన డబ్బు 3 లక్షల 70 వేళా 235 కోట్లు అని తెలిపారు. నదిలో నా వాటా ఎంత అనేది తేల్చాలన్నారు. కానీ పదేళ్లు తేల్చలేదని, కేసీఆర్ ఢిల్లీకి వెళ్లినా.. నాజోలికి నువ్వు..నీ జోలికి నేను రాను అని మాట్లాడుకున్నారు తప్పితే.. వాటా కోసం అడగలేదన్నారు. పేదల నుండి తీసుకున్న అసైన్డ్ భూములు వెనక్కి ఇచ్చే ప్లాన్ చేస్తున్నామని భట్టి శుభవార్త చెప్పారు. పాదయాత్రలో హామీల అమలుకు శ్రీకారం చుడతామన్నారు. రుణమాఫీ వంద రోజుల్లో చేస్తాం అనలేదని.. కానీ రుణమాఫీకి కట్టుబడి ఉన్నాం.. త్వరలోనే రుణమాఫీ చేస్తామన్నారు. ఆర్థిక వెసులుబాటు చూసుకుంటున్నామని తెలిపారు. మేడిగడ్డ కూలింది అంటే.. అది ప్రజల లక్ష కోట్ల సొమ్ము ఉందన్నారు. ప్రజలకు తెలియకూడదా..? దాచి పెట్టడం సరికాదన్నారు. ఫోన్ ట్యాపింగ్ అత్యంత ప్రమాదకరమని, ఆర్థిక ప్రయోజనాల కోసం పౌరుల జీవితల్లోకి చొరబడ్డారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ లో చాలా మంది బ్లాక్ మెయిల్ చేశారని.. ఫోన్ లు విని బ్లాక్ మెయిల్ చేస్తున్నారు అనేది తప్పు కాదా? అని ప్రశ్నించారు. పరిశ్రమలకు క్వాలిటీ కరెంట్ ఇస్తున్నామన్నారు. ఎవరికైనా సమస్య వస్తే..నా దృష్టికి తెండి ..పరిష్కారం చేస్తా అన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. అలాంటి వారిపై కేసులు పెడతామన్నారు.

# బిఆర్ఎస్‌కు మరో షాక్

మొదటిపేజీ తరువాయి..

ప్రకాశ్ గౌడ్ తన అనుచరులతో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు తెలుస్తోంది. జనవరి 28న ప్రకాశ్ గౌడ్ సీఎం రేవంత్ ను కలిశారు. అప్పటి నుంచి ఆయన పార్టీ మారుతారనే ప్రచారం జరుగుతోంది. అయితే తాను పార్టీ మారడం లేదని.. నియోజకవర్గ అభివృద్ధికి నిధుల కోసమే సీఎంను కలిసినట్లు చెప్పారు. తాజాగా మరోసారి సీఎం రేవంత్ ను కలవడంతో ప్రకాశ్ గౌడ్ చేరిక ఖాయమైనట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ నుంచి గెలిచిన 39 మంది ఎమ్మెల్యేల్లో ఇప్పటి వరకు ముగ్గురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ప్రకాశ్ గౌడ్ కూడా పార్టీ మారితే బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేల సంఖ్య నాలుగుకు చేరుతుంది. లోక్ సభ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీని నేతల రాజీనామాలు వెంటాడుతున్నాయి. తాజాగా వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను మాజీ సీఎం కేసీఆర్‌కు పంపించారు. కాగా ఆయన రేపు బీజేపీలో చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల నుంచే అలక.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైరా టికెట్ ను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తనకే ఇస్తారని ఎన్నో ఆశలు పెట్టుకున్న రాములు నాయక్ కు ఎదురుదెబ్బ తగిలింది. తనకు కాకుండా బానోతు మదన్ లాల్ కు కేసీఆర్ టికెట్ కేటాయించారు. కాగా తనకు కాకుండా వేరే అతనికి టికెట్ కేటాయించడంపై అసంతృప్తిగా ఉన్న రాములు నాయక్ ఆరోజు నుంచే పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. వైరాలో బీఆర్ఎస్ పార్టీ ఓటమి చెందడానికి రాములు నాయక్ కూడా ఒక కారణం అని అక్కడ టాక్ కూడా నడిచింది. పార్టీ అసంతృప్తిగా ఉన్న రాములు తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో తాజాగా ఆ పార్టీకి రాజీనామా చేశారు. కాషాయ సైన్యంలో సైనికుడు అయ్యేందుకు బీజేపీలో ఆయన చేరనున్నట్లు తెలుస్తోంది. రాములునాయక్ పోలీస్ శాఖలో సబ్ ఇన్స్పెక్టర్ గా రిటైర్డ్ అయినా తరువాత కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చాడు. ఆయన 2014లో వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించాడు, కానీ ఆ ఎన్నికల్లో మహాకూటమి ఒప్పందంలో భాగంగా వైరా నియోజకవర్గాన్ని సీపీఐ కి కేటాయించడంతో నిరాశ చెందాడు. ఆయన తరువాత నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున అనేక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నాడు. రాములునాయక్ 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించిన మరోసారి పొత్తుల్లో భాగంగా సీపీఐ కే కేటాయించడంతో ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి బానోతు మదన్ లాల్ పై 2,013 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారి



అసెంబ్లీలోకి అడుగు పెట్టాడు. లావుడ్య రాములు నాయక్ 15 డిసెంబర్ 2018లో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేసీఆర్ సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరాడు. తెలంగాణ రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలకు ముందు బీజేపీకి భారీ షాక్ తగిలింది. బీజేపీ మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో రవీంద్రనాయక్ కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా రవీంద్రనాయక్‌కు సీఎం కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండుసార్లు ఎమ్మెల్యేగా, 2004లో వరంగల్ ఎంపీగా పనిచేసిన రవీంద్రనాయక్ బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఆ తర్వాత కాంగ్రెస్‌ను వీడి 2019లో బీజేపీలో చేరి.. గత నెలలో బీజేపీకి రాజీనామా చేసి మళ్లీ కాంగ్రెస్‌లో చేరారు. బంజారా కమిషన్ ఏర్పాటులో బీజేపీ అధిష్టానం నిర్లక్ష్యం వహిస్తోందని, తాను బీజేపీలో సీనియర్ లంబాడీ నేతగా ఉన్నా.. బీజేపీ నేతలు ఏ విషయంలోనూ తనను సంప్రదించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.

# రెండోరోజూ నామినేషన్ల పర్వం

మొదటిపేజీ తరువాయి..

డాక్టర్ సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, గణెశ్ గుప్తా, నిజామాబాద్, జగిత్యాల జడ్పీ చైర్మన్లు పాల్గొన్నారు. ఈ పసందర్భంగా బిఆర్ఎస్ మాత్రమే రాష్టానికి శ్రీరామ రక్ష అని వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. అలాగే పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణ నామినేశన్ వేశారు. ఈ సందర్భగా మాట్లాడుతూ.. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన అనంతరం మాట్లాడిన ఆయన.. ఎంపీగా గెలిపిస్తే పెద్దపల్లి ప్రజలకు సేవ చేస్తానన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమంలో తుపాకీ తూటాలకు ఎదురు నిలిచిన వ్యక్తి కాకా వెంకటస్వామి అన్నారు. నిరుపేదలకు పట్టాలు ఇచ్చి గుడిసెలు వేయించిన ఘనత కాకా వెంకట స్వామి దన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని చూసి కన్నుమూస్తానని కాక చెప్పారు..కానీ వచ్చిన తెలంగాణను కేసీఆర్ సర్వనాశనం చేశారని విమర్శించారు. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వ లేదన్నారు. వచ్చిన తెలంగాణను కేసీఆర్ అప్పుల పాలు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఒక్క సారి అవకాశం ఇస్తే..పెద్దపల్లి ఎంపీగా ప్రజలకు సేవ చేస్తానని చెప్పారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నామినేషన్ వేశారు. మొదటి సెట్ నామినేషన్ పత్రాలను నాగర్‌కర్నూల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి పీ ఉదయ్ కుమార్‌కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్ హాజరయ్యారు. కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. అలాగే హైదరాబాద్ అభ్యర్థిగా అసదుద్దీన్ ఓవైసీ కూడా నామినేషన్ వేశారు.



వీరిద్దరూ తమ అనుచరులు వెంటరాగా నామినేషన్లు దాఖలు చేశారు. కిషన్ రెడ్డి తన అనుచరులతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయానికి వెళ్లిన ఆయన రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. కరీంనగర్ లోక్‌సభ భాజపా అభ్యర్థిగా బండి సంజయ్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన తరపున కుటుంబ సభ్యులు నామపత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. నిజామబాద్‌లో ధర్మపురి అర్వింద్ నామినేషన్ వేశారు. రిటర్నింగ్ అధికారికి పత్రాలు సమర్పించారు. హైదరాబాద్ లోక్‌సభ ఎంఐఎం అభ్యర్థిగా అసదుద్దీన్ ఒవైసీ, నాగర్‌కర్నూల్ భారాస అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, సికింద్రాబాద్ భాజపా అభ్యర్థిగా కిషన్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఖమ్మం భాజపా అభ్యర్థి వినోద్‌రావు, పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీ కృష్ణ, భారాస అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్, నిజామాబాద్ భారాస అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్, భువనగిరి సీపీఎం అభ్యర్థిగా ఎండీ జహంగీర్, భాజపా అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్, మోడీ మరోమారు ప్రధాని కావడం ఖాయమని అన్నారు. ప్రజలు మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. తెలంగాణలో అన్ని పార్టీల కంటే భాజపా ఎక్కువ స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, భాజపా మధ్యే పోటీ అని, భారాసకు డిపాజిట్లు కూడా దక్కవని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతికహక్కు లేదన్నారు. తెలంగాణలో కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు.కిషన్‌రెడ్డి ప్రస్తుతం సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచే లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. లోక్‌సభకు మొత్తం ఏడు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. అందులో భాగంగా తొలి విడత లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఇక రెండో విడత, మూడో విడత లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్‌ల ప్రక్రియ కూడా ఇప్పటికే పూర్తయ్యింది. ప్రస్తుతం నాలుగో విడత లోక్‌సభ



ఎన్నికల నామినేషన్‌ల ప్రక్రియ మొదలైంది. నాలుగో విడతలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని అన్ని లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి కూడా నాలుగో విడత లోక్‌సభ ఎన్నికలతోపాటే మే 13న పోలింగ్ నిర్వహించనున్నారు. నాలుగో విడత లోక్‌సభ, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ఈ నెల 25 వరకు నామినేషన్‌ల ప్రక్రియ కొనసాగనుంది. అందులో భాగంగానే ఇవాళ కిషన్‌రెడ్డి,ఓవైసీలు నామినేషన్ దాఖలు చేశారు. ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ నామినేషన్ వేశారు. శుక్రవారం ఆయన తన అనుచరులతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయానిక వెళ్లారు. అక్కడ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. అసదుద్దీన్ తన తండ్రి సలావుద్దీన్ ఒవైసీ మరణించినప్పటి నుంచి హైదరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తూ వస్తున్నారు. తాజాగా ఇప్పుడు మరోసారి నామినేషన్ వేశారు. అసదుద్దీన్‌పై బీజేపీ తరపున మాధవీలత బరిలో దిగుతున్నారు.

# దేశానికి కాంగ్రెస్ చేసింది శూన్యం

మొదటిపేజీ తరువాయి..

ఉమ్మడి ఖమ్మం జిల్లా లో వివిధ ప్రాంతాలకు చెందిన కార్యకర్తలు భారీ సంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొన్నారు. వివిధ కళా రూపాల ప్రదర్శన నడుమ జై శ్రీరామ్, జై భారత్, జై మోడీ నినాదాలతో ఖమ్మం పట్టణం హోరెత్తింది. సర్దార్ పటేల్ స్టేడియం లో ప్రత్యేక చాపర్ లో సికింద్రాబాద్ నుంచి వచ్చిన రాజ్ నాథ్ కు వినోద్ రావు, పొంగులేటి సుధాకర్ రెడ్డి, ధర్మా రావు, ప్రేమెందర్ రెడ్డి, గల్లా సత్యనారాయణ, రంగా కిరణ్, ప్రభారీ శ్రీకాంత్ తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గిరిజన వేషధారణతో, మహిళా మణుల బోనాలతో, పెద్ద సంఖ్యలో మహిళలు పసుపు వస్త్రాలతో, నీటి బిందెలతో జయ జయ ద్వానాలతో కళాకారుల సందడి మధ్య ఎర్రటి ఎండలో రోడ్ షో అంగరంగ వైభవంగా సాగింది. పూలతో ముస్తాబైన ప్రచార రథం పై నుంచి నాయకులు ప్రజలకు అభివాదం చేస్తూ జిల్లా పరిషత్ సెంటర్ వరకూ ఉత్సాహభరితంగా సాగిన ర్యాలీలో రాజ్ నాథ్ సింగ్ పాల్గొన్నారు. జడ్పీ సెంటర్ లో అశేష జనవహినినుద్దేశించి రక్షణ మంత్రి ప్రసంగించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో బీజేపీ పాత్ర ఎంతో ఉందని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బీ ఆర్ ఎస్ అవినీతిలో కూరుకుపోయిందని, అలాంటి చెడ్డ ప్రభుత్వాన్ని ఇంటికి పంపినందుకు తెలంగాణ



ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు. అవినీతి, కుంభకోణాల విషయంలో బీ అర్ ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకటేనని చెప్పారు. పదేళ్ల మోడీ పాలనలో ఒక్కరూ ప్రభుత్వాన్ని వేలెత్తి చూపలేరని అన్నారు. మోడీ ది చెప్పింది చేసే ప్రభుత్వం అని రాజ్ నాథ్ పేర్కొన్నారు. 370 అధికరణ ను, ట్రిపుల్ తలాక్ లను రద్దుచేస్తామని మాటిచ్చి ఆ పనులు చేశామని, అయోధ్యలో రామాలయాన్ని నిర్మిస్తామని చెప్పి నిర్మించామని ఆయన గుర్తుచేశారు. తాజా మానిఫెస్టో లో పేర్కొన్నట్లు ఉమ్మడి పౌర స్మృతిని తెచ్చితీరతామని ఆయన స్పష్టంచేశారు. అంతర్జాతీయ యవనిక మీద భారత్ గొప్ప పాత్ర పోషిస్తున్నదని అన్నారు. ఖమ్మం బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు పై రాజ్ నాథ్ సింగ్ ప్రశంసలు కురిపించారు. వినోద్ రావు డైనమిక్ అభ్యర్థి అనీ, సేవా రంగంలో ఆయన కమిట్మెంట్ తిరుగులేనిదని అభినందించారు. వినోద్ రావును అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే కృతజ్ఞతలు చెప్పడానికి మళ్ళీ ఖమ్మం వస్తానని ఆయన మాటిచ్చారు. ఈ సందర్భంగా వినోద్ రావు మాట్లాడుతూ - ఖమ్మం అభివృద్ధి చెందాలంటే ఒకసారి తనకు అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. బీజేపీ గోల్డెన్ ప్రభుత్వం కావాలో, కాంగ్రెస్ రోల్డ్ గోల్డ్ కావాలో ప్రజలే తేల్చుకోవాలని అన్నారు.

ఢిల్లీలో తల్లి, కొడుకు, కూతురు కాంగ్రెస్ ను ఏలుతుంటే, ఖమ్మం లో ఒక డిప్యూటీ సీ ఎం తన భార్యకు టికెట్ అడుగుతుంటే, ఇద్దరు మంత్రుల్లో ఒకరు తన కుమారుడికి, మరొకాయన తమ్ముడికి టికెట్ కావాలని కోరుతున్నారని ముగ్గురు మంత్రులు ఉండి కూడా ఇంతవరకు అభ్యర్థిని ప్రకటించే సాహసం చేయలేని కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే వారు ఖమ్మానికి ఏం చేస్తారని ప్రజలు ఆలోచించాలి అన్నారు. ఖమ్మం అభివృద్ధి బీజేపీ ఎంపీ తోనే సాధ్యమని ఆయన చెప్పారు. ర్యాలీనుద్దేశించి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ- అభివృద్ధి పథంలో భారత్ ను పరుగులు పెట్టిస్తున్న ఘనత మోడీ దే అన్నారు. వినోద్ రావును మెజారిటీ తో గెలిపించాలని నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ రోడ్ షో లో పాల్గొన్నారు.

# నేత కార్మికులకు ఊరట

మొదటిపేజీ తరువాయి..

మిగతా బకాయిలను కూడా వీలైనంత తొందరలోనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఏడాది బతుకమ్మ చీరలకు సంబంధించి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు రూ.351 కోట్ల బిల్లులు చెల్లించకుండా బకాయి



పడింది. దీంతో వేలాది కార్మిక కుటుంబాలు ఆందోళనకు గురయ్యాయి.సిరిసిల్లలో కార్మికులు వరుసగా ఆందోళనలు చేయడంతో పాటు బకాయిలను చెల్లించి తమను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పలుమార్లు అక్కడి కార్మికులు, ఆసాములతో చర్చలు జరిపారు. కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బకాయిలు విడుదల చేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే బకాయిలను విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్థిక వెసులుబాటును దృష్టిలో పెట్టుకొని బకాయిలను క్లియర్ చేయాలని చెప్పారు. నేతన్నలు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని, ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించేలా ఏర్పాట్లు చేస్తుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన మూడు నెలల్లో సమగ్ర శిక్షా అభియాన్ యూనిఫాంల తయారీకి సుమారు రూ. 47 కోట్లు అడ్వాన్సుగా చెల్లించింది. నూలు కొనుగోలు, సైజింగ్‌కు రూ. 14 కోట్లు విడుదల చేసింది. వీటితో పాటు గతంలో ఉన్న బకాయిలకు సంబంధించి రూ.50 కోట్లు చెల్లింపునకు సీఎం తీసుకున్న నిర్ణయం నేత పరిశ్రమకు ఊరటనిచ్చినట్లయింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967